Vol. II.
No. 5

27th February, 1980.
(Wednesday)
8 Phalgun, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT
### CONTENTS

| | Pages. |
|---|---|
| Oral Answers to Questions. | .. 401 |
| Short Notice Questions and Answers. | .. 424 |
| Matters Under Rule 329 : | |
| re : Acquisition of Lands in Kanithi Firka of Vizag Taluk for Steel Plant. | .. 426 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re : Disappearence of two Harijans of Choutapalem Village Nellore Taluk. | .. 431 |
| Papers Laid on the Table. | .. 432 |
| Paper Placed on the Table : | |
| Decisions on the B.A.C. | |
| Annual Financial Statement (Budget) for 1980-81. | .. 432 |
| Announcement : | |
| re : Joining of Members in other Parties. | .. 480 |

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Eleventh Day of the Sixth Session of the

Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 27th February, 1980

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Closure of Govt. Hostels at Vakadu

121—

*3360-(A) Q.—Sri Nallapa Reddy Sreenivasul Reddy :—Will the Minister for Housing and Harijan Welfare be pleased to state :

(a) whether the State Government have started Government Hostels at Vakadu in 1974 and subsequently closed them; and

(b) if so, the reasons therefor?

గృహనిర్మాణ, హరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు):— (ఎ) (బి) 4-5-1978 తేదీ గ.ఉ. ఉపాధి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ ఎం. ఎస్. నెం. 15 లో జారీచేసిన ఉత్తరువులలో సబ్సిడి ద్వారా ప్రైవేటు యాజమాన్యం నడిపే హాస్టళ్లకు సహాయం చేసే పథకం రద్దు చేయబడింది. లోగడ సబ్సిడైజుడు హాస్టళ్లలోని బోర్డరలో ఇష్టమున్నవారిని చేర్చుకొనేందుకు ప్రభుత్వం క్రొత్త హాస్టళ్లను ప్రారంభించింది. ప్రభుత్వం వాకాడులోని సంస్థలను 10 క్రొత్త హాస్టళ్లను 1978, జూన్ నెలలో మంజూరు చేసింది. వాకాడులోని హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం యాజమాన్యం క్రింద రెండు ప్రైవేటు హాస్టళ్లలోని బోర్డర్లు చేరడానికి వీలుగా రెండు ప్రభుత్వ బాలుర హాస్టళ్లను 8-7-1978 తేదీ నుండి ప్రారంభించడం జరిగింది. కాని విస్తృత ప్రచారం గావించినప్పటికీ ఆ రెండు క్రొత్త హాస్టళ్లలో ఎవరూ చేరలేదు. అందువలన దరిమిలా ఆ రెండు హాస్టళ్లు మూసి వేయబడ్డాయి.

---

*An asterisk before the name indicates confirmation by the Member

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—చాలా విపరీతమైన విషయం. గవర్నమెంటు సబ్సిడైజ్డు హాస్టల్సు ఉన్నప్పటికి సబ్సిడి విత్‌డ్రాచేసి 10 హాస్టల్సును గవర్నమెంటు వాకాడలో మంజూరు చేసింది. కాని అక్కడ ఉన్నటువంటి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అన్నీ ప్రైవేటు మేనేజిమెంటు క్రింద ఉన్నాయి. ఈ ప్రైవేటు మేనేజిమెంటు ఒక్క విద్యార్థిని కాని, విద్యార్థినిని కాని యీ హాస్టల్సుకి పంపించడానికి నిరాకరించింది. వారి గుత్తాధిపత్యం క్రింద ఉన్న సబ్సిడైజ్డు హాస్టల్సును ఆర్ఫనేజెస్‌గా కన్వర్టు చేసుకొని ఆ ఆర్ఫనేజెస్ పెట్టి విపరీతంగా గ్రాంటు తీసుకుంటూ ఉంది. ప్రభుత్వం మీద ఆ ఇనిస్టిట్యూషన్స్ అధినేతలు కోర్టుకు పోతే సబ్సిడీ విత్‌డ్రా చేసే విషయం ప్రారంభమైంది. మరి మీరు ఎందుకు చర్య తీసుకోలేకపోయారు? ప్రభుత్వములో ఉన్నటువంటి వ్యక్తులు ప్రభుత్వ మేనేజిమెంటులో చేర్చడానికి నిరాకరిస్తూ, ధిక్కరిస్తూ ఉంటే మీరు ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ కె. రంగారావు :— అధ్యక్షా, ప్రైవేటు యాజమాన్యములో ఉన్నటువంటి హాస్టల్సు సక్రమంగా నిర్వహించబడడం లేదని, అవకతవకలు జరుగుతున్నాయని అనేకమైన ఫిర్యాదులు వచ్చినందువల్ల దానికి ప్రత్యేకంగా హౌవుస్ కమిటీని వేసి విచారణ జరిపి ఈ హాస్టల్స్ యాజమాన్యమును రద్దు చేసి, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడపాలనే రిపోర్టును ఆధారము చేసుకొని ప్రభుత్వం 1978 సంవత్సరంలో ఒక నిర్ణయం చేసింది. నిర్ణయము చేసినందుకుగాను కొత్త హాస్టల్సును ప్రభుత్వం నిర్వహించాలి అనేటటువంటి తీర్మానం చేయడం కూడా జరిగింది. అయితే వాకాడులో ఉన్నటువంటి విద్యార్థులకు కూడా ఆ ప్రాంతములో 10 హాస్టల్సును ఏర్పాటు చేయాలనే నిర్ణయం చేయడం జరిగింది. రెండు హాస్టల్సును వెంటనే ఏర్పాటు చేసేదానికి వీలుగా కావలసినటువంటి ఫండ్సు, వసతులు కల్పించడం జరిగింది. అయితే మేము హాస్టల్సును ఏర్పాటు చేసి విద్యార్థులను చేరండని చెప్పే వారమే తప్ప వారిని నిర్బంధిస్తున్నారని ఏ విధమైన కంప్లెయింట్సు లేకుండా, ఫిర్యాదులు లేకుండా చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి లేదు. మేము ఏర్పాటు చేసిన హాస్టల్సులో ఎవరు వచ్చినా చేర్చుకుంటాము. ఈ హాస్టల్సుకు చేరడానికి వస్తూఉంటే నుమ్మల్లను నిరాకరిస్తున్నారు, నిర్బంధిస్తున్నారు కనుక మాకు సహాయము చేయండి అని విద్యార్థుల నుండి ఫిర్యాదులు రానప్పుడు, వారి తల్లిదండ్రుల నుండి ఫిర్యాదులు రానప్పుడు ప్రభుత్వము అనవసరంగా ఆ విషయాలలో కలుగచేసుకోవడానికి ప్రభుత్వానికి ఏ విధమైన అవకాశం ఉండదని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు ప్రైవేటు మేనేజిమెంటు క్రింద ఉన్నటువంటి విద్యా సంస్థలలో విద్యార్థులు, విద్యార్థినులు ఉన్నారు. వాళ్లను కాదని వచ్చి ప్రభుత్వ హాస్టళ్లలో చేరడానికి వారికి ధైర్యం ఎక్కడినుంచి వస్తుంది? నేను కంప్లెయింట్ ఇచ్చాను. తల్లిదండ్రుల వద్దనుండి, విద్యార్థుల వద్ద నుండి రాలేదంటే న్యాయం కాదు. నేను యిచ్చిన కంప్లెయింట్ మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు. సబ్సిడైజ్డు హాస్టల్సును

ఆర్ఫానేజెస్‌గా కన్వర్ట్ చేశారు. ఇప్పుడు 3 ఆర్ఫానేజెస్ చేసారు. మీరు గ్రాంట్స్ ఇస్తున్నారు. గవర్నమెంట్ ఎందుకు తీసుకోకూడదు? కాబట్టి వెంటనే ప్రభుత్వం ఈ 3 ఆర్ఫానేజెస్‌ను తీసుకుంటుందా?

శ్రీ కె. రంగారావు :— అధ్యక్షా, ప్రభుత్వం చాలా విస్తృత ప్రాతిపదికపై ప్రచారం కూడా చేయడం జరిగింది. ప్రత్యేకంగా మేము వాకాడులో నేషనలైజ్ చేసినప్పుడు అన్ని ప్రాంతాలలో విద్యార్థులు చేరినారు. వాకాడులో విద్యార్థులు రానప్పుడు వారు గనుక ఈ హాస్టల్సులో చేరకపోయి నట్లయితే స్కాలర్ షిప్స్‌గాని, గ్రాంట్స్‌గాని వారికి ఇవ్వడానికి అవకాశం ఉండదని కూడా ప్రభుత్వం ద్వారా స్థానిక పత్రికలలో ప్రకటన చేయడం కూడా జరిగింది. అప్పుడు విద్యార్థులు తమకు అక్కడే సరైన వసతులు ఉన్నాయనీ, ఆ సంస్థల నుండి బయటకు రావలసిన అవసరం లేదనీ, కనుక తాము అక్కడే చదువుకొనడానికి వసతి కల్పించాలనీ చెప్పి వారు కోర్టుకు వెళ్ళి ఇంట్రిమ్ స్టే ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకొన్నారు. ఇంట్రిమ్ స్టే ఆర్డరు వచ్చిన తరువాత దానిని కొంత కాలానికి కన్ఫరం కూడా చేసారు కోర్టువారు. అందుచేత మేము ఏమైనా చేయడానికి ఏ విధమైన అవకాశం లేదు. పోతే ఆర్ఫనేజ్ హాస్టల్సును సాధ్యమైనంత మేరకు మేము స్వాధీనం చేసుకున్నాం. ఇదివరకు చాలా హాస్టల్సు ఎడ్యుకేషను డిపార్టుమెంటు క్రింద ఉండేవి. అవి కూడా మాకు యిచ్చినవి తీసుకున్నాం. ప్రైవేటు యాజమాన్యంలో ఉండే ఆర్ఫనేజెస్‌ను, హాస్టల్సును భవిష్యత్తులో తీసుకొనడానికి పరిస్థితులను పరిశీలించి ఏ మాత్రం అవకాశం ఉన్నా ఆలోచన చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— అధ్యక్షా, ప్రభుత్వం హాస్టల్సు ఓపెన్ చేస్తే విద్యార్థులు చేరకుండాపోవడం అనేది చరిత్రలో చాలా విచిత్రమైన విషయం ఇప్పుడు బయటపడింది. ఇది అపూర్వమైన విషయం. ఎందు కంటె కొన్ని హాస్టల్సు పెట్టినప్పుడు రష్ విపరీతంగా ఉంటే, తమరు చూసారు. అయితే ఇప్పుడు మనం హాస్టల్సు పెట్టినప్పుడు హాస్టల్సులో చేరకుండా అర్ఫనేజెస్ లోనే వసతులు బాగున్నాయని అపివేసారు. వాళ్ళను వత్తిడి చేయడానికి ప్రభుత్వానికి వీలులేదు, నేను యాక్సప్టు చేయాలి. అయితే అర్ఫనేజెస్ హాస్టల్సులో ఉన్నటువంటి నియమాలను ఉల్లంఘించి ఆర్ఫన్స్ కానటువంటివారు తల్లిదండ్రులు ఉన్నటువంటివారు, ఇతర వసతులుగల విద్యార్థులు ఈ హాస్టల్సులో చేరిన విషయం మంత్రిగారి సమాధానంద్వారానైనా బయటకు వచ్చింది కదా. I do accept it. There were hostels : there were students and the hostels were taken by the Government. కాబట్టి హాస్టల్సు ఓపెన్ చేస్తే వాళ్ళు చేరలేదు. So all of them might have been turned as orphange hostels or might have discontinued their seats. కాబట్టి ఆర్ఫనేజ్ హాస్టల్సులో చేరినటువంటి విద్యార్థుల విషయంలో ప్రభుత్వం విచారణ జరిపించిందా? లేకపోతే ఈ సభలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చిన దృష్ట్యా ఆర్ఫనేజెస్‌లో ఆర్ఫన్సు కానటువంటి విద్యార్థులు చేరారా లేదా అనే విషయం ప్రభుత్వం వెంటనే పరిశీలించి దానిమీద చర్య తీసుకొంటారా? 8-40 a.m.

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, శ్రీ వెంకయ్యనాయుడు గారు నేను చెప్పినదాన్ని అపార్థం చేసుకున్నారని నేను అనుకొంటున్నాను. క్షమించాలి గౌరవసభ్యులు శ్రీనివాసుల్ రెడ్డి గారు చెప్పినట్టు వాకాడులో ఉన్నటువంటివి అర్ఫనేజ్ హాస్టల్సు కావు రెండు హాస్టల్సు సబ్సిడైజ్డ్ హాస్టల్సు, ఒకటిమాత్రం ఆర్ఫనేజ్ హాస్టలు శ్రీ వాసల్ రెడ్డిగారు ఆర్ఫనేజ్ హాస్టలు గురించి రెండవ ప్రశ్న వేశారు. వారు మాట్లాడిన దానిలోనే అర్ఫనేజ్ హాస్టలులో జరుగుతున్న అవకతవకలు ఉన్నాయి నేను దానిని స్వాగతం చేసుకొంటారా అని అడగడం, దానికి నేను సమాధానం చెప్పాను. వాకాడులో ఉన్న విద్యార్థులందరూ ఆర్ఫను స్టూడెంట్స్ కాదు. కాని గ్రాంట్స్ పొందుతున్నటువంటి సబ్సిడైజ్డ్ హాస్టల్సు రెండు ఉన్నాయి. ఆ రెండు హాస్టల్సు ప్రత్యేకంగా ప్రభుత్వ యాజమాన్యాన పెట్టడం జరిగింది. మూడవది ఆర్ఫనేజ్ హాస్టలు కూడా అక్కడ వుంది. వాళ్ళు ఆర్ఫనేజ్ స్టూడెంట్స్. తల్లిదండ్రులు ఉన్నటువంటి వారు అందులో చేరారని ఏమైనా ఫిర్యాదులు ఉంటే తప్పకుండా చర్య తీసుకొంటామని గౌరవసభ్యులు వెంకయ్యనాయుడుగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ప్రభుత్వం సబ్సిడైజ్డ్ హాస్టల్సుకు సబ్సిడీ విత్‌డ్రా చేసింది ప్రభుత్వ తరపున మంత్రిగారు వాకాడులో రెండు సబ్సిడైజ్డ్ హాస్టల్సు ఉన్నాయి. మేము సబ్సిడి ఇస్తున్నాము అంటున్నారు. మరి పాలసీకి భిన్నంగా ఎందుకు ఇస్తున్నారు.

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, సబ్సిడైజ్డ్ హాస్టల్సు ఉన్నాయని నేను అనడం లేదు. వారు స్కాలర్ షిప్స్ తీసుకొంటున్నారు అందుకని హాస్టల్సుకు మేము గ్రాంట్ మాత్రం ఇవ్వడం లేదు. వారికి రెసిడెన్షియల్ స్కాలర్ షిప్సుగాని, ఎటాచెడ్ హాస్టల్సుగా ఉన్నటువంటి స్కాలర్ షిప్స్ మేము ఇస్తున్నాం తప్ప సబ్సిడీ మాత్రం వారికి ఇవ్వడం లేదని మనవి చేస్తున్నాను. నిజంగా విద్యార్థులు ఇప్పటికీ కూడా హాస్టల్సులో ఉంటున్నారంటే వాళ్ళకు మంచి వసతులు, అన్ని అవకాశాలు ఉన్నాయి కాబట్టే ఉంటున్నారని మేము అభిప్రాయపడుతున్నాము. కాబట్టి వాళ్ళను నిర్బంధంగా తీసుకవచ్చి మా హాస్టళ్ళలో చేర్చుకొనే అవకాశం లేదు. సబ్సిడీ మాత్రం వారికి ఇవ్వడం లేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

## Construction of Buildings for Social Welfare Hostels

122—

*3054 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narasaraopet):- Will the Minister for Housing & Harijan Welfare be pleased to state:

(a) whether there is any proposal before the Government, for construction of buildings in all places where at present the Social Welfare hostels are housed in private buildings; and

(b) if so, when is it likely to materialise?

శ్రీ కె. రంగారావు:— (ఎ) (బి) లేదండీ. అయితే, హాస్టలు భవనాలను నిర్మించే పనిని దశల వారిగా చేపట్టడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ప్రస్తుతం ప్రయివేటు భవనాలలో ఏర్పాటు చేయబడిన సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు ఉన్నచోట, వాటికోసం ప్రభుత్వ భవనాల నిర్మాణం దశలవారీగా చేపట్టామంటున్నారు. ఈ సంవత్సరం, గత సంవత్సరం ఎన్ని భవనాల నిర్మాణం చేపట్టారు, వాటిలో ఇప్పటికి ఎన్ని పూర్తయ్యాయి ?

శ్రీ కె. రంగారావు :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ ద్వారా రాష్ట్రంలో దాదాపు 575 పర్మనెంటు భవనాలు నిర్మాణం చేయడానికి ప్రభుత్వం పథకం తయారుచేసి దశలవారీగా ఈ కార్యక్రమం చేస్తూ వచ్చింది. ఇప్పటికి 264 భవనాలు పూర్తి అవడం జరిగింది. ఏ జిల్లాలలో ఎన్ని భవనాలు నిర్మాణం చేసింది, ఎన్ని అండర్ కన్స్ట్రక్షన్‌లో ఉన్నది తమరు అనుమతించినట్లయితే గౌరవ సభ్యులకు మనవిచేస్తాను. లేకపోతే ఆ సమాచారాన్ని వారికి విడిగా ఇస్తాను. పెద్ద లిస్టు వుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఈ సంవత్సరం ఎన్ని భవనాలు నిర్మించారు ?

శ్రీ కె. రంగారావు :— అధ్యక్షా, 575 నిర్మాణం చేయడానికి ఒక పథకం తీసుకొన్నాము. ఇప్పటివరకు 264 భవనాలు పూర్తిచేసాం. మిగతావి అన్నీ కూడా ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం కంటిన్యూగా అవి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, దశలవారీగా పూర్తిచేయడానికి ఒక పథకం వుందని అన్నారు. దశలు అంటే దశకు ఎంత టైం పడుతుంది. ఒక ప్రోగ్రాం ప్రకారం 10, 100 లేకపోతే 50 లెక్కన పూర్తి చేయాలి.

మిస్టర్ స్పీకర్ :—నెక్స్టు ఇయర్‌లోపల పూర్తి చేస్తామంటున్నారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మొత్తం అన్నీనా.

మిస్టర్ స్పీకర్ :—అవును.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అలా చెప్పలేదండీ.

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, పూర్తిచేస్తాము. ఈ సంవత్సరం ఎన్ని సాధ్యమైతే అన్ని పూర్తిచేస్తాము. ఇది కంటిన్యూవస్ ప్రాసెస్ జరుగుతోంది ఒక నెల, రెండు నెలలలో పూర్తిచేస్తామని కాదు. మిగిలిన 264 హాస్టల్సు తప్పకుండా తొందరలోనే పూర్తిచేస్తాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, పూర్తిచేయడం తప్పదనుకోండి. ఒక్కసారి స్కీం టేకప్‌చేసిన తరువాత ఇప్పుడు కాకపోతే తరువాతనైనా పూర్తి చేస్తారు. కాని నేను అడిగేది ఏమిటంటే హాస్టలు

పూర్తి చేయాలంటే గ్రాంట్స్ ఉండాలికదా ? బడ్జెట్ ఎలాట్మెంట్ వుండాలి కదా ? ఈ సంవత్సరం ఎన్ని హాస్టలు బిల్డింగ్స్ మీరు టేకప్ చేయబోతున్నారు? వారివద్ద ఏమైనా ఇన్ఫర్మేషన్ వుంటే అందించమని కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు — అధ్యక్షా, ఇవన్నీ పూర్తి చేయాలనే మా ఉద్దేశం. సెంట్రల్ గవర్నమెంట్ 50 పర్సెంట్ యిస్తుంది. దాని 50 పర్సెంట్ రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడానికి ఆలోచన చేస్తుంది, ఇదేకాకుండా కమర్షియల్ బ్యాంక్స్, షెడ్యూల్డు కాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా ఇందుకు కావలసిన ఆర్థిక వసరులు సమకూర్చడానికి అంగీకరించడం జరిగింది. అందువల్ల ఆర్థికపరమైన ఇబ్బందులు లేవు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ కలిసి ఈ భవనాలను తొందరలోనే పూర్తి చేయడానికి ప్రయత్నం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్ ఓంకార్ (నరసంపేట) :— ఇప్పటికి కన్‌స్ట్రక్షన్ అయినవి, అండర్ కన్‌స్ట్రక్షన్‌లో వున్నవి, వాటి లిస్టు టేబుల్ మీద పెట్టండి. ఈ సంవత్సరం 80-81 ఆర్థిక సంవత్సరానికి 250 యా లేక రెండు వందలా ఎన్ని హాస్టల్స్ నిర్మించడానికి ప్లాన్ వున్నది. డబ్బు వున్నది? మొత్తం 270 నిర్మిస్తారా ?

8-50 a.m. శ్రీ కె. రంగారావు :— ఈ విషయం అంత స్పష్టంగా నా దగ్గర సమాచారం లేదు. 284 హాస్టల్స్ పూర్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. అందుకు కావలసిన నిధులు ఉన్నాయి. ఈ సంవత్సరం ఎన్ని పూర్తి అవుతాయని స్పష్టంగా అంకెను మనవి చేయాలంటే తరువాత తప్పకుండా తెలియ జేస్తాను. తప్పకుండా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి ప్రభుత్వం నిధులు సేకరించినది. పూర్తి చేస్తుంది.

Tourism Schemes by A. P. Travels and Tourism Corporation

123—

*3637 Q.— Sri Poola Subbaiah (Markapur):— Will the Minister for Tourism, Women and Child Welfare be pleased to state:

(a) whether it is a fact that the A.P. Travels and Tourism Corporation has decided to take up Tourism sohemes in a big way in our state:

(b) if so, the places selected by the Corporation.

(c) whether any scheme has been prepared in this regard; and

(d) if so, whether a copy of the scheme will be placed on the Table of the House ?

[illegible] శాఖామాత్యుల పార్లమెంటరి కార్యదర్శి (శ్రీమతి [illegible]) — (ఎ) [illegible]

(బి) (సి) (డి) ప్రాజెక్టు నివేదిక తయారు చేయించబడుతున్నది. అభివృద్ధి చేయాటానికి కావలసిన ప్రభుత్వం, స్థలాలను గురించి, ఎంపిక చేసిన తరువాత, అవసరమైన చోట్ల సంస్థ వారితో సమన్వయంతో పనిచేస్తుంది. నిధుల లభ్యతనుబట్టి ఇతర ప్రదేశాలలో కూడ సంస్థ పనులు చేపడుతుంది.

శ్రీ పూల సుబ్బయ్య: -(ఎ) అవును అన్నారు. (బి) లో ఏ ఏ ప్రదేశాలను ఎంపిక చేశారో చెప్పమన్నాను. అవి చెప్తారా?

Smt. Roda Mistry:—The project report is on. If the Hon'ble Member wants to know the various places of importance, I will inform him, Sir. They are..Visakhapatnam, Bheemilipatnam, Tirupathi, Vijayawada, Nagarjuna sagar, Warangal and Hyderabad. These are the few selected places. The Project report is in the making and as soon as the project report is completed, we will ask for the assistance required by State Government and we can take up the development of the places.

Sri P. Subbaiah:—What is the probable expenditure envisaged for the Scheme?

Smt. Roda Mistry :—As it is the Department has got very little finances. We have to raise the finances through Corporation, Government of India. The Govt. of India have given a sum of Rs. 95 lakhs in the 6th five year plan for development of tourism and it is in this context that we are making the project report and we have to ask the Government for certain essential things like, water, roads, etc.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి (కనిగిరి):—మన ఆంధ్రప్రదేశ్ లో ఈ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ తరఫున దాదాపు రూ. 20 లక్షలు పెట్టి కొన్ని ప్రదేశాలలో టూరిజం డెవలప్ చేసే దానికోసం చేశారు. మదనపల్లిలో హార్సిలి హిల్స్ టూరిస్ట్ ప్లేస్ గా రికగ్నైజ్ చేయబడింది. అక్కడ రాజభవన్ కట్టినారు. అటువంటి ప్లేస్ నెగ్లెక్ట్ చేసి, కొల్లేరు, విజయవాడ విశాఖపట్టణం మొదలైన ప్లేసెస్ లో చేయడానికి కారణం ఏమిటి? You have spent much on Tourist Festival......

Smt. Roda Mistry:—Sir, it is a separate question. I am not prepared to answer anything about the Tourist Festival and if he asks about the Festival in a separate question, I will be in position to answer.

Transfer of Works to Private Contractors by A. P. Construction Corporation.

124—

*4191 Q.—Sarvasri N. Venkataratnam Naidu (Rapur) C.V. Sesha Reddy (Servepalli) and K. V. Subba Reddy (Nellore) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that the A. P. Construction Corporation is transfering works to private contractors on commission after taking the works from the Government;

(b) the number of works given so far in the said manner;

(c) the particulars of the same; and

(d) the value of the same?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి):—(ఎ) కాదండీ.

(బి) (సి) (డి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూరు) :— అసలు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో, మంత్రిగారు తెలివిస్తారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— వారు ప్రశ్న అడిగిన తరువాత దానికి యిన్ ఫర్మేషన్ కొద్దిగా నేను తెప్పించినాను.

Total value of turn over during the year 1979-80 .. Rs. 6,456 lakhs

Total number of piece-rate worker .... 1,037

Total value of works entrusted to piece rate workers ...... Rs. 2,345.90 lakhs

కాంట్రాక్టర్స్‌లో మొనాపలి సిస్టమ్ వస్తున్నదని, కాంపిటిటివ్ స్పిరిట్ పోయి రింగ్ ఫార్మేషన్ చేసుకొని హైరేట్స్ కోట్ చేస్తున్నారు. ఆ రింగ్‌ను బ్రేక్ చేయాలి. డిఫికల్ట్ వర్క్ వుంటే ఎవరూ రాకుంటే ఆ వర్క్‌ను కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కు యివ్వాలనే ఉద్దేశ్యంతో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది.

శ్రీ జి. సుందరరామయ్య (ఆల్లూరు) :—ఎ. భాగానికి లేదు, బి. భాగానికి ఉత్పన్నం కాదు అన్నారు. వారు యిచ్చిన సమాచారం ప్రకారం 1,037 మరి 2,345 లక్షల వర్క్స్ యింకో పేరుతో యిచ్చారు. బ్రోకరేజ్ తప్ప యింకొకటి లేదు. సమాధానం తప్పా ? ఈ విషయాలు వేరే పేరుతో యిచ్చారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—నాకు రిప్లయి ఆ విధంగా వచ్చి ఉండెను. వచ్చిన తరువాత ప్రశ్న అడిగినది — ట్రాన్స్‌ఫర్ ఈ వర్క్స్ ఎన్ని చేశారు ? ఆ నిలువ ఎంత ? ఎంతమందికి అని అడిగారు. టెక్నికల్‌గా ఆ రిప్లయి వచ్చినది. తరువాత నేను దానిలో జోక్యం కలిగించుకొని వారు అడిగిన ఉద్దేశ్యం సబ్‌లీజ్ ఎన్ని యిచ్చినారు అని ఉండవచ్చు. టెక్నికల్‌గా త్రోసి వుచ్చితే సరైనదా అని ఈ యిన్‌ఫర్మేషన్ తెప్పించి సభ్యులకు యిచ్చినాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ప్రమాదవంగా తయారైంది. వారి యింటరెస్ట్స్ కాపాడుకొనేదానికి వారి అభిమానులుగా ఉండే వారికి కాంట్రాక్టులు యిచ్చుకొనేదానికి మధ్య మార్గంగా

పెట్టుకొని జరుపుతున్నారనే నింద ప్రభుత్వం మీద వున్నది. దీనిని కాపుకొనే దానికి కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దు చేయండి. అటువంటి సాంప్రదాయానికి స్వస్తి చెప్పండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఒక కమిషన్ కూడ ఎప్పాయింట్ చేయడం జరిగింది. ఆ రిపోర్ట్ యివ్వడం కూడ జరిగింది. వారు చెప్పిన విషయాలన్నీ ప్రభుత్వ దృష్టిలో పరిశీలనలో వున్నది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— కృష్ణస్వామి కమిటి గురించి రిఫర్ చేశారు. నిజానికి పీస్ రేట్ కాంట్రాక్టు యిచ్చినప్పటికి ప్రైవేటు కాంట్రాక్టర్స్‌గా వ్యవహరిస్తున్నారు. సబ్ లీజ్ వల్లనే నష్టం వచ్చినదని చెపుతున్నారు దీని విషయం ఎన్ని రోజులు పరిశీలిస్తారు ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— నేను థరోగా ఎక్స్‌పర్టునని చెప్పలేను. నాకు వచ్చిన యిన్‌ఫర్మేషన్ బట్టి సబ్ లీజ్ పద్ధతి వల్ల పెద్ద నష్టం వచ్చినదని అర్థం చేసుకోలేదు. ఎందుకంటే ఈ సబ్ లీజ్ పద్ధతి వేరే స్టేట్‌లో కన్‌స్ట్రక్షన్స్ కార్పొరేషన్ గాని, యిటువంటి కార్పొరేషన్స్ పెట్టుకొన్నటువంటిదే. క్రొత్తది కాదు. ఇందులో పెద్ద నష్టం లేదు. మెయిన్ వర్క్స్ అన్నీ ఈ కార్పొరేషన్ చేయాలంటే ఈ పద్ధతి పెట్టకపోయి ఉంటే యింకా నష్టాలు ఎక్కువ వచ్చేవి అనుకుంటాను నేను. ఇంతమంది లేబరర్స్‌ను మెయిన్‌టెయిన్ చేయడం, లెక్కలు పెట్టడం వగైరా కార్పొరేషన్ చేయాలంటే యిప్పుడు వచ్చే నష్టాల కంటె యింకా ఎక్కువ నష్టాలు వచ్చేవని నేను అనుకుంటాను.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :— మొనాపలి కాంట్రాక్టర్స్ మూలంగా యిది కాన్‌సెప్ట్‌లోకి తీసుకొని ఫారమ్ చేశారు. ఇది ఫారమ్ చేసినందువల్ల క్వాలిటేటివ్ వర్క్ వస్తున్నది, కాంట్రాక్టర్స్ తీసుకొనే పద్ధతి తగ్గుతుందని ఆశ పడ్డారు. క్వాలిటేటివ్ వర్క్ ఎట్లా వున్నదనేది స్టడి చేయలేను. సబ్ లీజ్ యివ్వడం జరుగుతున్నది సబ్ లీజ్‌లో జనరల్‌గా క్వాలిటి తగ్గుతుంది. ప్రాఫిట్ మేకర్స్ యిద్దరు అయ్యేటప్పటికి క్వాలిటి తగ్గుతుంది. దీనిమూలంగా వచ్చే ప్రతిఫలం లేదు. రద్దు చేయాలని అనడం లేదు గాని ఎక్స్‌పర్టును యిన్‌క్లూడ్ చేసి హౌస్ కమిటి వేస్తే నిజానిజాలు బైటపడతాయి. ఎక్స్‌పర్ట్సుతో కలిపి హౌస్ కమిటి వేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, ఈ సమస్యనే చర్చకు వచ్చినప్పుడు నేను 9 00 a. m. యీ విషయం గురించి చెప్పారు. త్వరలోనే కృష్ణస్వామి రిపోర్టు గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్నది. తీసుకునేటప్పుడు, యీ కార్పొరేషన్ వుండాలా తీసివెయ్యాలా ! లేక యీ సబ్ లీజ్ గురించి ఏమి చెయ్యాలి; ఏ విధంగా నష్టం లేకుండా చెయ్యాలి; యీ కాంట్రాక్టుల్లో కాంపిటేషన్ ఎట్లా దూరం చెయ్యాలి; యీ విషయాలన్నీ పరిశీలించడం జరుగుతుంది, ఆ సందర్భంలో వెంకటరావుగారి సూచన కూడా దృష్టిలో వుంచుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. జ్ఞానప్రకాశం (దర్శి) :— అధ్యక్షా, మొదట మనం అనుకున్నది, మన మోటివ్, యీ వర్క్స్ అన్నీ డిపార్టుమెంట్ ద్వారా, డిపార్టుమెంటల్

ఎస్టాబ్లిష్‌మెంటును వుపయోగించుకుని చేయించాలని, కాంట్రాక్టర్స్ యొక్క మోనాపొలీని తద్వారా అరికట్టాలని. కాని, సబ్‌లీజ్‌కు యివ్వడం ద్వారా ఆ ఉద్దేశమే నెరవేరకుండా పోయింది, ఆ మోటివ్ డిస్టర్బ్ అయింది. మొనాపొలీని ఎవాయిడ్ చెయ్యాలనుకున్నది, తిరిగి మొనాపోలీ చేతుల్లోకి యీ వర్క్స్ అన్నీ పోవడం జరుగుతున్నది. దీనికి కారణమేమిటి? స్కిల్డు, అన్‌-స్కిల్డు టెక్నికల్ పీపుల్ వుండగా, డిపార్టుమెంటు వుండగా, లాసెస్ ఎందుకు యింత వస్తున్నవనే విషయం ప్రభుత్వం యీ ఆర్గనైజేషన్‌కు సంబంధించి ఎప్పుడయినా ఆలోచించినదా? అదిగాక, టోటల్‌గా యీ కాంట్రాక్టు సిస్టమ్‌ను బాన్ చేసే ప్రతిపాదన ఏదయినా వుందా?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఐడియొలాజికల్‌గా ప్రకాశంగారు చెప్పింది కరెక్టే. మంచిదే. ప్రాక్టికల్‌గా చూస్తే, యీ కార్పొరేషన్ గాక, డిపార్టుమెంటు చేసినా యీ లాసెస్ తక్కువ వుండేవి కావు, ఇక్కడ, యీ కాంట్రాక్టర్సు, యీ పీస్ రేట్ వర్కర్సు సంఖ్య 1037 వున్నది. వారు యేవరేజిన వర్కు యిచ్చింది – 2.26 లాక్స్ – ఒక్కొక్క పీస్ వర్కర్కు, దీనిని బట్టి చూస్తే పెద్ద కాంట్రాక్టర్సు, కాంట్రాక్టు కాదని తెలుస్తుందని మనవి జేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :— మొనాపొలీ ఆఫ్ కాంట్రాక్టర్సు బ్రేక్ చెయ్యాలి అన్నారు. మొనాపొలీ బ్రేక్ చెయ్యలేదు సరిగదా, క్వాలిటీ ఆఫ్ వర్క్ పోయింది. వారు పెద్ద జాబ్ కాంట్రాక్టర్సుకు యిచ్చినా, చిన్న కాంట్రాక్టర్సుకు యిచ్చినా, వారి పర్సెంటేజ్ మొత్తం కలిపితే, క్వాలిటీ ఆఫ్ వర్క్ పోయింది, ఇక్కడ వున్న పాయింట్ ఏమిటంటే — గవర్నమెంటు డబ్బు ఇచ్చింది; మెషినరి కూడా వారు కోరింది ఇవ్వడం జరిగింది; మొనాపొలి బ్రేక్ చెయ్యాలనుకోవడం జరిగింది. కాని అదేమీ జరగలేదు. పూర్తిగా అనుకున్నదానికి విరుద్ధంగా జరుగుతున్నది. అందువలన, యీ సిస్టమ్‌కు స్వస్తి చెప్పి. డిపార్టుమెంటల్‌గా చేయించుకుని, ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షియాలిటీని వుపయోగించుకుని, ముందు ప్రభుత్వ ఉద్దేశం ఏదయితే ఉన్నదో దాని ప్రకారంగా చెయ్యడానికి, ఆ ప్రయోజనాన్ని సాధించడానికి ప్రభుత్వం యీ విషయమై తిరిగి ఆలోచిస్తుందా?

శ్రీ ఎం. బాగారెడ్డి :— మన డిపార్టుమెంట్ లేబర్, మెషినరీ, యీ రికరింగ్ ఎక్స్‌పెండిచర్ అంతా దృష్టిలో పెట్టుకుని చేస్తే – అది అనుభవంకొరకు చేస్తే చెయ్యాలితప్ప–

శ్రీ పూల సుబ్బయ్య :— శ్రీశైలంలో చేసినప్పుడు, డిపార్ట్‌మెంటల్‌గా చేసినా కార్పొరేషన్‌కు ఎక్కువే వచ్చింది. ఎక్కువ మందిని వినియోగించుకుని చెయ్యడానికి వీలుంది. ఈ విషయం ప్రభుత్వం తిరిగి ఆలోచించడం మంచిది.

శ్రీ ఎం. బాగారెడ్డి :—సుబ్బయ్యగారు చెప్పినదానికి నేను వ్యతిరేకిని కాను. ఏ విధంగా చేసినా, రిజల్ట్సును బట్టి కన్‌క్లూజన్‌కు రావలసి ఉంటుంది. డిపార్టుమెంటు అయినా, కాంట్రాక్టర్సు అయినా ఓవర్ ఆల్ పిక్చర్‌ను దృష్టిలో పెట్టుకుని ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ ప్రశ్న రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారికి వేశారు. కాని పంచాయతీరాజ్ మంత్రిగారు దీనికి సమాధానం చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—దీని గురించి నాకు తెలియజేశారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—దీనికి సంబంధించిన మంత్రి ఎవరు ?

మిస్టర్ స్పీకర్ :—ముఖ్యమంత్రిగారు. మంత్రిమండలికి కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. You should not point it out. The Chief Minister is on other duty. He had been with the Russian Deputy Prime Minister.

Sri M. Venkaiah Naidu :—The Chief Minister is attending to all these functions. He is attending to Party Meeting for one or two hours. But he is not in a position to attend the House.

Mr. Speaker :—I have permitted him to answer on behalf of the Chief Minister.

Sri G. Sundararamaiah :—I do not know why Mr. Venkayya Naidu is diverting the subject ?

Sri M Venkayya Naidu :—I very much strongly object to the way in which the Chief Minister is dealing with the House. I am not diverting the subject, Sir.... ముఖ్యమంత్రిగారు బయటివాటికి ఎటెండ్ అవుతున్నారు. అధ్యక్షా, ఈ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌లో కొన్ని లోటుపాటు జరుగుతున్నాయని మంత్రిగారు ఒప్పుకున్నారు. వారు కాంట్రాక్టు తీసుకుని సబ్-లీజు పేరుతో కొంతమంది బినామీ కాంట్రాక్టర్లకు యిస్తున్నారు. మంత్రిగారు ఆ రిపోర్టుపై త్వరలో ఒక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. రేపు ఏలేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి టెండర్సు పిలవడం అవంతా వుంది అందువలన యీ రిపోర్టుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేటంతవరకు దీనిని ఆపుదల చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి : — టెండర్సు ఎట్లా ఆపుదల చేస్తారు ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: — కార్పొరేషన్ వారు సబ్-లీజుకు యిచ్చే పద్ధతి వుంది కాబట్టి, దానిని నివారించడం కొరకు, దీనిపై ఒక నిర్ణయం తీసుకునే వరకు ఆపుదల చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:—ఈ ఒక్క పాయింటుపైననే నిర్ణయం తీసుకునేది కాదు. నేను ఇంతకుముందు చెప్పాను. సబ్-లీజుకు ఇచ్చిన తరువాత కార్పొరేషన్‌కు నష్టం రాలేదు. అంతేగాక, యిందులో వెయ్యికి పైగా యిచ్చారు...

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అవన్నీ ఫిక్టిషస్ నేమ్స్.

శ్రీ ఎం. బాగారెడ్డి:—వారు చెప్పినట్లుగా వుంటే పరిశీలన చేస్తాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:—అవి ఫిక్టిషస్ నేమ్స్ అని రిపోర్టులోనే ఉన్నది.

శ్రీ ఎం. ఓంకార్ :—ప్రశ్నలో- Whether it is a fact that A P. Construction Corporation is transferring works to private contractors on commission after taking the works from the Government? అని అడిగితే—దానికి 'లేదు' అని సమాధానం చెప్పారు. తరువాత వివరణలో 1011 మంది అన్నారు. ఈ వైరుధ్యం ఎందుకు వచ్చింది?

మిస్టర్ స్పీకర్ :—ఆ వైరుధ్యం గురించి వారు ఎక్స్‌ప్లెయిన్ చేశారు. ఒరిజనల్ అన్సర్‌తో తృప్తిపడక తరవాత చెప్పారు.

శ్రీ యం. ఓంకార్ :—మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు, ఒరిజినల్ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం, చాలా లోపభూయిష్టంగా, హౌస్‌ను తప్పుదారి పట్టించేటట్లుగా ఉన్నది తరువాత కరెక్టు చేసుకున్నారు. ముందు వారు చెప్పిన సమాధానం కరక్టా, లేక తరువాత వారి వ్యాఖ్యానం కరక్టా?

శ్రీ ఎం. బాగారెడ్డి :—టెక్నికల్‌గా, మొదట యిచ్చిన సమాధానం కరెక్టే. ప్రాక్టికల్‌గా తరువాత యిచ్చింది కూడా కరెక్టే.

శ్రీ ఎం. ఓంకార్ :—మిస్టర్‌గారు కావాలని తప్పుదారి పట్టించారు. ప్రైవేటు కాంట్రాక్టర్సుకు ట్రాన్స్‌ఫర్ చెయ్యడం లేదని తప్పుదారి పట్టించేవిధంగా మొదట సమాధానం చెప్పారు. ఎందుకిట్లా తప్పుదారి పట్టించడం?

శ్రీ ఎం. బాగారెడ్డి :- నేను సవివరంగా చెప్పాలనుకుని చెప్పాను. దీని గురించి మిత్రులు ఓంకార్ గారికి సరిగా క్లియర్ చెయ్యలేక పోయినానేమోనను కుంటాను. ప్రశ్న వచ్చినప్పుడు-లేదు అని వ్రాసి పంపించారు; యీ వర్క్సును ట్రాన్స్‌ఫర్ చేశారా? అని అడిగారు-జవాబు యియ్యలేదు అన్నారు. ఇది వచ్చిన తరువాత, బహుశా ప్రశ్న వేసిన సభ్యుని ఉద్దేశ్యం సబ్-లీజుకు యిస్తు న్నారా? అని అయివుండవచ్చునని మా డిపార్టుమెంటు టెక్నికల్‌గా యిచ్చిన జవాబుతో నేను తృప్తిపడకుండా ఫర్‌ధర్ ఇన్‌ఫర్మేషన్ నేను తెప్పించాను. ఇందులో మోసంగాని, తప్పుదారి పట్టించడంగాని వున్నదని అనుకుంటే, అది సరియైన పద్ధతి కాదని మాత్రం మనవిజేస్తున్నాను. నేను పర్సనల్‌గా ఇంటరెస్టు తీసుకుని అన్సర్ తెప్పించి ఇచ్చాను.

9-10 a.m. శ్రీ ఎం. ఓంకార్ :—నేను వారి ఉద్దేశాన్ని శంకించడం కాదు. భవిష్యత్తులో నయినా యిలా జరుగకుండా మీరు మంత్రివర్గానికి ఒక డైరెక్షన్ ఇవ్వవలసి ఉంటుంది. ప్రశ్న ఏనాడైనా డిపార్టుమెంటుకు ముట్టవచ్చు. మాకు అన్సర్ యిచ్చే నాటి పరిస్థితి ఏమిటో చెప్పాలి. వారు డిపార్టుమెంటువారు సప్లయ్ చేసిన కాగితం చదవడం కాదు. దానిపై మీరొక డైరెక్షన్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—టెక్నికల్‌గా నో అని చెప్పినా, ప్రాక్టికల్‌గా జరిగే దానిగురించి తరువాత చెప్పారు.

Sri S. Jaipal Reddy :—If the Members had not chosen to put supplementary questions the real answer relating to the spirit would never have been available in the House.

శ్రీ ఎం. ఓంకార్ :—మంత్రిగారు తరువాత యిచ్చిన ఎక్స్‌ప్లనేషన్ దృష్టిలో పెట్టుకుంటే—వారి సమాధానం మొదటనే యిలా వుండాలి : ఎ-కి

అవును, బి-కి 1011, తరువాత వాటి విలువ యింత అనియన్తే సరిపోయేది. కాని మొదట నో అని నెగటివ్‌గా చెప్పేశారు కనీసం భవిష్యత్తులోనయినా సమాధానాలు యిట్లా రాకుండా మీరు చూడాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—వారు ఎక్స్‌ప్లనేషన్ అడగకముందే నేను ఆ సమాధానాన్ని చెప్పాను. మొదట టెక్నికల్‌గా సమాధానం చెప్పినా, వారు అడగకముందే నేను వివరంగా చెప్పాను,

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సర్, మంత్రిగారు యిది టెక్నికల్‌గా వచ్చిన సమాధానం అని, తరువాత తాము ఊహించుకుని ఫర్‌దర్ ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకున్నామనీ చెప్పారు. కాని, ప్రశ్నలో చాలా స్పష్టంగా ఉన్నది "whether it is a fact that A. P. Construction Corporation is transferring works to private contractors on commission after taking the works from the Government ? గవర్నమెంటు నుంచి వర్క్స్ తీసుకున్న తరువాత ప్రైవేటు కాంట్రాక్టర్సుకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారా అని అడిగారు. దాని అర్థమే సబ్-లీజు అ, సబ్-లీజు అనేమాట వాడలేదు గాని, దాని ఉద్దేశం అదే, టెక్నికల్ అని గవర్నమెంటు ఎస్కేప్ కాకూడదు.

శ్రీ యం. బాగారెడ్డి:—అలాగే.

## Minor Irrigation Schemes in Rayalaseema Districts

125—

*5391 Q.—Sri V. Sivaramakrishna Rao (Badvel):—Will the Minister for Minor Irrigation and Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that about 11 new minor irrigation Schemes are investigated and estimates prepared are ready for execution in the Rayalaseema district; and

(b) if so, when the work on these schemes will be started?

చిన్న తరహా నీటిపారుదలశాఖ మంత్రి (శ్రీ జి. శ్రీరాములునాయుడు):—

(ఎ) అవునండీ. 11 పథకాలు దర్యాప్తు చేయబడ్డాయి. అంచనాల తయారి వివిధ దశల్లో ఉన్నది.

(బి) అంచనాలు మంజూరు అయిన తరువాత, నిధుల లభ్యతనుబట్టి పనులు చేపట్టబడతాయి.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు :—ఇంతకు ముందు కూడా యీ ప్రశ్న అడగడం జరిగింది. ఇప్పుడు పీరి యీ ప్రశ్న వేయడంలోగల ఉద్దేశం ఏమిటంటే అసలు ఆ పథకాలు ఏవి? అవి ఎంత కాలంగా అంచనాలు తయారు చేయబడి, అన్నీ సిద్ధమై ప్రారంభించబడకుండా వున్నాయి? ఎందుకని ప్రారంభించబడకుండా ఉన్నాయి?

శ్రీ జి. శ్రీరాములు నాయుడు :—ఇవి పదకొండు స్కీమ్సు. ఇందులో 5 చిత్తూరు జిల్లాలో ఉన్నాయి.

(1) Restoration of breached Vidivalacheru of Edamvaripally.

(2) Restoration of a new tank across Peddabadra near Tulsikaishnapuram, Satyavedu taluh.

(3) Formation of a reservoir across vagu near Adavaram village.

(4) Formation of a tank across Ballakalva near Kaliambakkam Cuddapah district ;

(5) Formation of a tank across vagu near Amkireddypalli, Kambalapuram taluk.

(6) Formation of a new tank across Uddimadugu vanka near Bakarapet, Siddhout taluk.

(7) Restoration of Mariamma kurta, Kodur, Siddhout taluk.

(8) Formation of a new tank aeross vagu near T. Vellamvaripally, Pulivendla taluk.

(9) Formation of a new tank accross Bandarevu vanka near Nakkanapalli, Rajampet taluk.

(10) Formation of a new tank across vagu near Indukur.

(11) New tank across vagu near Bhogasamudram, Tadipatri.

ఇంతవరకూ ఇన్వెస్టిగేషన్‌లో వున్నాయి. ఇప్పుడు ఇన్వెస్టిగేషన్ పూర్తి అయింది. ఎస్టిమేషన్సు తయారైనచ్చాయి టెక్నికల్ క్లియరెన్సు, రిమార్కున్సు కొరకు పంపించడం జరిగినది యస్.ఇ. వద్ద, సి.ఇ. వద్ద ఆఫీసులోను స్క్రూటిని స్టేజ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం వద్ద పెండింగుగా లేవు సి.ఇ., యస్.ఇ. ఆఫీసులలో టెక్నికల్‌గా ఆగి వున్నాయి

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇంతకు ముందు—We have Ministers without portfolio. Now here is a great Minister without money.

డాక్టర్ వి. శివరామకృష్ణయ్య :—ఎప్పుడు పని ప్రారంభిస్తారు ? డబ్బు లేదు అని అంటే ఎప్పుడు డబ్బు ప్రొవైడ్ చేస్తారు, ఎప్పుడు తీసుకుంటారు ? ఫలానా సంవత్సరం ఫలానా స్కీమ్సు తీసుకుంటామని అయినా వుండాలికదా.

శ్రీ జి. శ్రీరాములునాయుడు:—ఎస్టిమేట్స్ శాంక్షన్ అయిన వెంటనే యీ పదకొండు స్కీమ్సులో సాధ్యమైనన్ని స్కీమ్సు నెక్స్టు ఫైనాన్షియల్ ఇయర్‌లో టేకప్ చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మనవిజేస్తున్నాను.

## Transport Facilities in the Villages in A. P.

126—

*5450 Q.—Sarvasri B. Machendrarao (Secunderabad-Cantonment) K. B. Siddaiah (Puttur) :—Will the Minister for Transport be pleased to state:

(a) out of 33,460 villages in Andhra Pradesh the number of villages that are covered and yet to be covered by the transport facility of the Andhra Pradesh Road Transport Corporation;

(b) if so, the time it will take to cover the villages that are yet to be covered;

(c) the total number of villages covered by Road Transport Corporation in Rangareddy district; and

(d) the number of buses allotted to districts and to the city?

రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి):—(ఎ) తాలూకా స్థాయి కమిటీలు 1978, మే నెలలో నిర్వహించిన పని ప్రకారంగా రాష్ట్రంలో దాదాపు 32,460 గ్రామాలు ఉన్నాయి. అంతే కాని 33,460 గ్రామాలు కావు. వీటిలో 16,358 గ్రామాలు ఆంధ్రప్రదేశ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు సౌకర్యం లేదా ప్రయివేటు బస్సు సౌకర్యం—కలిగి ఉన్నాయి. 16,102 గ్రామాలకు ఆర్. టి. సి. బస్సు సౌకర్యం గాని ప్రయివేటు బస్సు సౌకర్యం గాని ఏదీ లేదు.

(బి) ఈ మిగిలిన 16,102 గ్రామాలకు దశలవారీ పద్ధతిలో (అనగా 1979-80, 1980-81, 1981-82 సంవత్సరాలలో) రవాణా సౌకర్యాలు కలిగించటం జరుగుతుంది.

(సి) రంగారెడ్డి జిల్లాలోని 1,110 గ్రామాలలో 847 గ్రామాలకు ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారిచేత రవాణా సదుపాయాలు కల్పించబడ్డాయి.

(డి) 31-1-80 తేదీనాటికి వరంగల్లు; కొత్తగూడెం, విశాఖపట్నం, విజయవాడ పట్టణ సర్వీసులతో కలుపుకొని జిల్లాలకు 5 620 బస్సులను కేటాయించారు. నగరానికి 629 బస్సులను కేటాయించారు.

శ్రీ బి. మఛ్చేందర్రావు:—రంగారెడ్డి జిల్లాలో అన్ని గ్రామాలకు బస్సులు వేస్తామన్నారు. ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— 1982 మార్చి లోపల పూర్తి చేస్తాం.

శ్రీ బి. మఛ్చేంద్రరావు.— ఆ గ్రామాల లిస్టు టేబులుపైన పెడతారా? 9-20 a.m.

Sri M. Venkaiah Naidu :—Give the names of the villages which have been connected by bus service under the scheme.

Sri B. Machinder Rao: —They are only saying names but they have not covered the villages. We want the list of villages covered by bus service.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రేకల్):—20 వేల గ్రామాలకు యిచ్చామన్నారు. కొన్నిటికి యిస్తామన్నారు. ఆంధ్ర దేశములో 27 వేల గ్రామాలు మాత్రమే వున్నాయి. ఉన్న గ్రామాలకంటె మంత్రిగారు ఎక్కువ లెక్క చెబు

తున్నారు. చిన చిన్న పల్లెలు కూడ గ్రామాల క్రింద లెక్క వేస్తున్నారా ? ఒక సారి ప్రారంభించిన తరువాత తిరిగి ఆపకూడదు. వేసినట్లే వేసి ఆపకుండా వుండే దానికి ఆదేశాలిస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—తప్పక చేస్తాము.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఆంధ్ర దేశములో 27 వేలు రెవెన్యూ గ్రామాలు వున్నాయి. మంత్రిగారు 33,460 గ్రామాలని చెప్పారు. వారి కాన్సెప్టు ఆఫ్ విలేజి ఏమిటి ? గవర్నరుగారి ప్రసంగములో 20 వేల గ్రామాలకు బస్ సౌకర్యము అదనముగా కల్పించామన్నారు ఇంతకు ముందు కల్పించిన దానితోపాటు 20 వేలు అంటున్నారా ? గ్రామానికి బస్ సౌకర్యం కల్పించడమంటే అర్థము ఏమిటి ? బస్ 2 మైళ్ళ దూరములో వెడితే కూడ ఆ గ్రామము కవర్ అయినట్లా ? వారి కాన్సెప్టు ఆఫ్ విలేజి ఏమిటి ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—32,460 గ్రామాలు వున్నాయి. రెవెన్యూ విలేజస్ తక్కువ వుండవచ్చు. పంచాయితీ బోర్డులు ఎక్కువ వుండవచ్చు

Sri S. Jaipal Reddy: —I know the figures and I am saying with certain degree of certainity. There are 27,000 revenue villages. There are about 15,000 gram panchayats. There has been some increase in the number of gram panchayats, since the number of gram panchayats is less than the number of revenue villages obtaining in our State......33,000 అంటే వీరి కాన్సెప్టు ఆఫ్ విలేజి ఏమిటి ? రెవెన్యూ విలేజి ఇన్క్లూడింగ్ హామ్లెటా ? హామ్లెట్స్ కలిపి అంటే 40 వేలు వుంటాయి. First of all I would like the Minister to clarify the House as to what exactly is the concept of the village ? What are the number of villages additionally covered by this facility ? what is the concept of coverage of buses to the village ?

Sri A. Vengala Reddy :— I differ from Jaipal Reddy. రెవెన్యూ విలేజస్ కన్న పంచాయితీ బోర్డులు ఎక్కువ వున్నాయని చెబుతున్నాను. Naturally it must be more than the revenue village number.

Sri S. Jaipal Reddy :—I am saying with reference to the statistics made available to the Government. Mr. Vengal Reddy is speaking from his imagination.

Sri A. Vengala Reddy :—I don't know what criteria they have adopted.

Sri S. Jaipal Reddy ;—The question must be postponed. The Minister is not able to enunciate the concept of village of the R.T.C. and yet the Minister tells the House that 20,000 are covered by bus facility.

Sri A. Vengala Reddy :—Sir, hamlets have been converted into Panchayats.

Sri S Jaipal Reddy :—He is not able to answer.

Sri A. Vengala Reddy:—He is not able to understand me.

Sri S. Jaipal Reddy:— I can't understand the answer of the Minister, when he does not understand my question.

Mr. Speaker :—Both of you are not understanding each other.

Sri A. Vengala Reddy :—He is rather refusing to understood me,

Sri M. Venkaiah Naidu :—I will act as a mediator if you allow me.

Mr. Speaker :—Your mediation is not necessary.

Sri S. Jaipal Reddy :—The Minister should be able to tell the House as to what exactly is the concept of village.

The concept agreed upon by the Planning Commission of India by all State Government of India is the revenue village. The number given him is not same as the revenue village

Mr. Speaker:— I will make you understand each other. I will pass on to the next question. You put a separate question and I will get it admitted.

Sri S. Jaipal Reddy:— O.K. I am quoting the figures.

Mr. Speaker:— Diary is not the criteria.

(interruptions)

Sri S. Jaipal Reddy:— I am quoting the figures from the Statistics of 1978-79. The numbers of Gram Panchayats are 16.000 and villages and towns covered by panchayats is 29,000.

Mr. Speaker:— I have suggested to you a better course. You do it.

### Handing over of the Andhra Paper Mill, Rajahmundry for Private Management

127—

*3253Q.—Sri G. Latchanna (Sompeta):—Will the Chief Minister be pleased to state :

(a) the date of handing-over of the Andhra Pradesh Paper Mill, Rajamundry for Private management and its condition;

(b) the structure and the names of the other parties with whom Govt. of Andhra Pradesh entered into collaboration

(c) the total amount taken as investment made by th . vern-ment of Andhra Pradesh and the amounts invested by eaca of the other parties;

(d) the profits made so far b, each of the collaborators;

(e) the present financial condition; and

(f) the name of the party now managing the Mills

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ యం. బాగా రెడ్డి, ముఖ్యమంత్రి తరపున):—(ఎ) ఆ పేపరు మిల్లు 2-7-1964 తేదీన శ్రీ జి.డి. సోమానికి అప్ప గించబడింది. ఒప్పందపు షరతుల వివరణ సభా సమక్షంలో ఉంచబడింది

(బి) ఈ మిల్లు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ జి.డి. సోమానితో మాత్రమే ఒప్పందాన్ని కుదుర్చుకున్నది

(సి) రాష్ట్ర ప్రభుత్వం. ఇతర పార్టీలు ఈ మిల్లులో ఈ క్రింది విధంగా పెట్టుబడి పెట్టాయి.

| | | | |
|---|---|---|---|
| రాష్ట్ర ప్రభుత్వం | .. | రూ. 120 | లక్షలు |
| వెస్ట్ కోస్టు పేపరు మిల్సు (ఐ.డి.బి.ఐ. ఎల్.ఐ.సి) | .. | రూ. 120 | లక్షలు |
| ఆర్థిక సహాయ సంస్థలు ఇతరులు | .. | రూ 75 90 | లక్షలు |

(డి), (ఇ) సమాచారం సభాసమక్షంలో ఉంచబడింది.

(ఎఫ్) వెస్టుకోస్టు పేపరు మిల్సు కంపెనీ ఒకటి దీనికి యాజమాన్యం వహిస్తున్నది.

| | | |
|---|---|---|
| శ్రీ గోకుల్ చందు | .. | చెయిర్మను |
| శ్రీ ఆర్. వి. మహేశ్వరి | .. | చీఫ్ ఎగ్జిక్యూటివ్, కార్యదర్శి |

Statement as reply to L.A.Q. No. *5253.

(a) The Andhra Pradesh Paper Mills was handed over to Sri G D. Somani, Power of Attorny Holder on behalf of a d Sri Bhangur for management of the Mills pending the finalisation of formation of a joint-venture company, on the following conditions:

1. The mill will be given for a consideration of rupees 33,33,000 to Sri S.D. Somani for running the mill.

2. The Machinery for which orders were placed by the Government at a cost of Rs. 3.49 crores on I: d an and Foreign firms, would be handed over to M/s. Somani.

3. The Company to be set up as a Joint Ventur with Sri Somani, is to be incorporated under the India Companies Act, 1956, indicating the authorised capital proposed to be raised.

4. Government will sell, Company, transfer and assign to the Company when formed, its concern with all the land tenements free from any liabilities.

5. The Second party shall subscribe himself or through his nominees Rs. 66 lakhs towards investment.

(d) The profits earned before depreciation and taxation and after taxation were as follows;

Before depreciation and Tax (Rs. in lakhs)

| 1976-77 | 1977-78 | 1978-79 |
|---|---|---|
| 319.54 | 590.08 | 763.73 |

Profit after Taxation : (Rs. in lakhs)

| 1976-77 | 1977-78 | 1978-79 |
|---|---|---|
| 152.56 | 282.86 | 216.77 |

The Dividend derived by the Government and others during the last 3 years are as below :—

| | 1975-76 | 1976-77 (Rs. in lakhs) | 1977-78 |
|---|---|---|---|
| Government. | 15.53 | 22.72 | 26 31 |
| West Coast Paper Mills. | 10.80 | 18.00 | 21.60 |
| Other Shareholders. | 23.67 | 36.26 | 42.59 |

(e) The present Financial condition of the Company is as follows :

| | 1977-78 | 1978-79 | |
|---|---|---|---|
| Production...... | 73.984 | 75.543 | M. Tonnes. |
| Sales .... | 73.130 | 74.967 | M. Tonnes. |
| Turn over | 2605.27 | 3056.94 | (Rs. in lakhs) |
| Profit before depreciation & Tax.. | 590.08 | 763.73 | (Rs. in lakhs) |

శ్రీ యం. ఓంకార్ :—1964 లో జరిగింది. టేబుల్ ముందు పెట్టిన సమాధానములో.. The Andhra Pradesh Paper Mills was handed over to Sri G. D. Somani, Power of Attorny Holder on behalf of and Sri Bhingur for management of the Mills pending the finalisation of formation of a Joint-venture company,.. అన్నారు. ఫైనలైజ్ అయినదా? ఇంకా పెండింగ్‌లోనే వుందా? ఫైనలైజ్ అయితే ఎప్పుడు అయినది? ఫైనలైజేషన్ ఏ షరతులమీద అయినది?

శ్రీ యం. బాగారెడ్డి :—ఫైనలైజ్ అయింది. డిటెయిల్డ్ రిపోర్టు వుంది. తమరు అనుమతిస్తే చదువుతాను.

శ్రీ యం. ఓంకార్ :—టేబుల్ మీద పెట్టమనండి.

శ్రీ యం. బాగారెడ్డి : —సరే.

Mr. Speaker:—There are nearly 5 to 6 questions. Therefore no supplementaries and only answers will be given. Otherwise, I will say question hour is over and pass on to the next business.

### Manufacture of Paper by utilising the sugarcane residue

128—

*4176 Q.—Sri Ch. Vittal Reddy (Narasapur) :—Will the Chief Minister be pleased to state :

(a) whether the Government propose to establish a paper mill to manufacture paper by utilising the sugarcane residue (pippi) which is available in Nizam Sugar Factory at Bodhan, Nizamabad District, and is being waste in view of the acute scarcity of paper in the State ;

(b) if so, the steps to be taken in the matter ;

(c) whether the Government will take steps to prepare estimates evincing special interest in the matter and to obtain the required funds for its establishment from the Central Government after consulting with the Centre ; and

(d) when the same will be taken up ?

పంచాయితీ రాజ్ శాఖామాత్యులు (శ్రీ యం. బాగారెడ్డి) :—(ఎ), (బి) లేదండీ, అయితే. ఈ ప్రాంతంలో చెరకు పిప్పితో తయారుచేసే కాగితం మిల్లు నెలకొల్పడానికై ఒక ఔత్సాహిక పారిశ్రామికుడు దరఖాస్తు పెట్టుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దానిని బలపరుస్తున్నది.

(సి) అప్రోప్రియేటు డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారా పరిశ్రమలను పెంపొందింపజేయాలన్నది— రాష్ట్ర ప్రభుత్వ విధానం. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఉమ్మడిగా నిర్వహించడం గాని వాటి ఈక్విటీ మొత్తములో భాగస్వామిగా చేరడంగాని జరుగుతుంది.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

### Construction of Paper Mills by the Govt. in State

129—

*5166 Q.-Sri G. Mallikharjuna Rao (Gurazala):— Will the Chief Minister be pleased to state:

(a) the number of paper mills proposed to be constructed newly by the Government in the State:

(b) the places where they will be constructed?

(c) whether they would be started under public sector or joint sector.

(d) the capacity of the said mills ; and

(e) the total capacity investment of the same?

శ్రీ ఎం. బాగారెడ్డి:-(ఎ) (బి) (సి) (డి) (ఇ): రాష్ట్రంలో ఉమ్మడి రంగం క్రింద ఏడు కాగితపు మిల్లులను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ యాజమాన్యం క్రిందగల ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ తలపెట్టింది. వివరాలు సభాసమక్షంలో ఉంచబడ్డాయి.

List of Mini-Paper Plants in Andhra Pradesh being promoted by A, P. Industrial Development Corporation Ltd.

| Sl. No. | Name of the unit | Location | Anual Production (Licensing) TPA | Project Cost (Rs. in lakhs) | Employment potential |
|---|---|---|---|---|---|
| 1; | M/s. Nagarjnna paper Limitted. | Patancheru, Medak Dist, | 4,125 | 121.67 | 250 |
| 2. | M/s. Telangana Paper Mills Limited. | Naikangudem, Khammam Dist, | 9.900 | 491.00 | 552 |
| 3. | M/s. Circar Paper Mills Ltd. | Near Nellore Town. | 9,000 | 465.00 | 550 |
| 4. | M/s. Sree Rajarajeshwari Paper Mills Limitted. | Bapulapadu, Krishna Dist. | 3,000 | 98.24 | 200 |
| 5. | M/s Pennar Papers Ltd. | Cuddapah. | 49,50 | 194.00 | 213 |
| 6. | M/s. Charminar Papers Ltd. | Muthangi, Medak Dist. | 25,00 | 86.34 | 200 |
| 7. | M/s. Kurnool Paper Mills Ltd, | Near Nandyal, Kurnool Dist. | 13,500 | 340.00 | 456 |
| | | | 46,975 | 1796.25 | 2,418 |

### Creation of a cell in the Secretariat to watch over the problems of villages

130—

*4525 Q.—Sri B. Ramasubba Reddy:— Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Chief Minister has suggested the District Collectors to tour the villages at least once in a week and

to solve the problems of the villages on the spot and also to maintain the complaints books in the villages; and

(b) if so, whether any cell has been created in the Secretariat to watch over this?

శ్రీ ఎమ్. బాగా రెడ్డి: - (ఎ) అవునండి.

(బి) సచివాలయంలో ప్రస్తుత నున్న ఫిర్యాదుల విభాగం దీనిని పర్యవేక్షిస్తున్నది.

Strict Implementation of Eradication of Prostitution Act

131—

*5498 Q.—Sarvasri B. Niranjan Rao (Malleswaram), H. Satyanarayana (Adoni), C. Ramachandra Reddy (Adilabad) and V. Sivaramakrishna Rao :—Will the Minister for Home and Forests be pleased to state :

(a) whether it is a fact that deep concern was expressed in the conference of States Social Welfare Ministers, held at Delhi on 23-9-1979, over the increase of prostitution in the country ;

(b) if so, whether the Central Government have requested the State Governments to examine the appointing of special force for strict implementation of the Eradication of Prostitution Act ; and

(c) if so, the steps taken by our State Government in this matter ?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వై వెంకటరావు) :—(ఎ) అవునండి.

(బి) అవునండి. 1956, మ ం లో, బాలికలబలోను పడుపు వృత్తిని నిర్మూలించే చట్టాన్ని కట్టుదిట్టం అమలు పరచవలసిందిగా ఆ సమావేశం సిఫారసు చేసింది.

(సి) ఈ విషయం పరిశీలనలో వుంది.

Survey for Mineral Exploration in Parkal and Mulug Taluks

132—

*4878 (Z) Q.—Sri B. Sammaiah (Parkal) :—Will the Minister for Prisons and Mines be pleased to state ;

(a) whether the Government or any other agency conducted survey for Mineral exploration in Parkal and Mulug Taluks of Warangal District ;

(b) whether it is a fact that it was found that coal can be mined at Bhoopalapalli and its surrounding villages in Parkal Taluk and Parsa, Eturnagaram area of Mulug Taluk ;

(c) if so, whether the Government have taken any steps to commence mining operation in the area : and

(d) if not, the reasons therefor ?

గనులు, చక్కెర ఉము ాలు సా.తి (శ్రీ నిజాం వలి) —(ఎ) అవునండి.

(బి), (సి) భాగం భూ ర, గ్రేట్ శాఖవారు మార్గపింగు, డ్రిల్లింగు పనులను నిర్వహించి అక్కడ ఉ... నానిగకంగా ఉన్నట్లు కనుగొన్నారు. ఈ పనిని చేపట్టితే లాభస ... మనించారు.

(డి) ఈ ప్రశ్న కు తావు లేదు.

Sri M Venkaiah N... :—... House would like to know as to what happened to ... Minister, Home Minister and the Chief Minister.

Mr. Speaker:—I have permitted him to answer on behalf of the Revenue Minister.

Sri M. Venkaiah Naidu: Sir, that is different but what has happened to other Ministers '

Sri P. Goverdhan Reddy (Mungole) :—Sir, it is not his look-out.

Sri M. Venkaiah Naidu ; - Why not Sir, it is the look-out of the Houses

Mr. Speaker — it is my look-out.

Sri M. Venkaiah Naidu : -Sir, it is not only the look-out of the Chairman but the lookout of the House also.

Sri P. Governdhan Reddy : –Sir, the Hon'ble Speaker has got the right to control the House.

Sri M Venkaiah Naidu - ;Sir, he need not define the Powers of Hon'ble the Speaker and I know the powers.

Mr. Speaker:- The Chief Minister is not healthy, so he has not come.

Sri S. Jaipal Reddy: Sir, he was healthy enough to receive the Prime Minister in the Airport. He was healthy enough to visit Visakhapatnam along with the Deputy Prime Minister of Soviet Russia. But he is not healthy enough to attend the State Assembly.

Sri M. Venkaiah Naidu :—Sir, is he afraid of. facing the House ?

Mr. Speaker ;—Why do you take up all those questions. Don't pass those remarks.

Sri M. Venkaiah Naidu ·—Why Sir ?

Mr. Speaker :—Because it is not proper.

శ్రీ కె. వెంకటరామయ్య ( ... ) : గొంతు చించుకొని మాట్లాడితే లాభం లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మ... మాట్లాడడానికి వచ్చాము కాని చప్పట్లు కొట్టటానికి గాదు.

(Interruptions)

Mr. Speaker :—Please, order, order....

Sri M. Venkaiah Naidu :—Sir, we came here to speak on behalf of the people and not shout whenever the ruling party says.

Mr. Speaker: —I request all the members to resume their seats. I will explain the position. రెవిన్యూ మంత్రిగారు నిన్నటి వరకూ హౌస్‌కు వచ్చారు వేరే కారణాలవల్ల రాలేమని నన్ను రిక్వెస్టు చేశారు. నేను పర్మిషను ఇచ్చాను. ముఖ్యమంత్రిగారి ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ ఇంటరెస్టు కోసం రష్యా ప్రధాని వస్తున్నారని విశాఖపట్టణం వెళ్ళారు. నా పర్మిషను తీసుకునే వెళ్ళారు కనుక మీరు అలా మాట్లాడడం సబబు కాదు.

## Short Notice Questions and Answers.

### Change in the set up of Village Officers

132-A:

S. N. Q. No. 5765-L–Sri Dronamraju Satyanarayana, (Pendurthi) Sri V. Siva Ramakrishna Rao, Sri Ramachandra Raju (Undi)–;Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that there is a proposal with the Government to bring about change in the set up of village officers ; and

(b) if so, the nature of the future set up of the village officers ;

Sri P. Ganga Reddi (On be half of the Revenue Minister );—

(a) No Sir,

(b) Does not arise.

Sri V. Sivaramakrishna Rao:-Sir, there is a practical answer laso because number of times, the hon. Minister have given the statement in the Press that the present set up was being changed. దానిపై ద్రోణంరాజు సత్యనారాయణగారు ప్రభుత్వం ముందు ఏ ప్రతిపాదన వుందో ఆ వివరాలు ఏమిటి, ఎప్పటినుండి ప్రవేశ పెడతారు అని అడిగినప్పుడు లేదంటే ఎట్లా ? ఆ వివరాలు సభ ముందు పెడతారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—ప్రస్తుతం అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు.

(S. N. Q. 182—బి. పోస్టుపోన్డు)

## MATTER UNDER RULE 329

re: Acquisition of land in Kanithi firka of Vizag, for Steel Plant.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి (పోరవాడ) :—అధ్యక్షా, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరి రావడం అందరకూ అవసరమే. కాని అక్కడ కొన్ని ఇండ్లు పోతున్నాయి కొన్ని గ్రామాలు పోతున్నాయి కొన్నివేల మంది నిర్వాసులు అవుతున్నారు. ఉక్కు ఫ్యాక్టరి కావాలనుకొన్నప్పుడు వారు పోవలసినదే. కాని ఎక్కడకు పోవాలి ? ఇండ్లు కట్టిస్తారా లేదా ? స్థలాలు ఇస్తారా లేదా ? మీరు ఎప్పుడు [illegible]. ఎప్పుడు స్థలాలు ఇస్తారు ? ఏమీ చెప్పకుండా ముందుగా పొమ్మంటే

ఎక్కడకు పోతారు ? ముందు ఇళ్లు చూపండి, తరువాత పొమ్మనండి. ఇండ్లకు కావలసిన సౌకర్యాలు ముందు కలగచేయండి. తరువాత వెళ్ళమనండి. వెడతారు కణితి అనే గ్రామం వుంది ఆ గ్రామం ఉక్కు ఫ్యాక్టరి వల్ల ఎఫెక్ట్ కాదు. అటువంటప్పుడు ఆ గ్రామం నుండి ఎందుకు వెళ్లాలి ? అది మళ్ళీ తిరిగి పరిశీలన చేయండి. అది డిస్ ప్లేస్ చేయవలసిన అవసరం ఏ మేరకు వుంది ? అది పరిశీలన చేయండి. లేనప్పుడు ఎందుకు ఖాళీ చేయాలో అది ఆలోచించండి. ఇదే నేను మనవి చేయదలచుకున్నది.

Sri M. Baga Reddy :—Sir, the Project authorities of the Visakhapatnam Steel Plant finalised the assignment in 1972 and actually the acquisition has started in the year 1974. The main villages that are situated in the Plan site are Nellimukku, Nadupuru, Siddeswaram, Kurada and 24 hamlets. The extent of the village sites acquired at the Plan site so far is 36 acres; and 49 acres of villages sites are yet to be aquaired. Acquisition of the villages sites is in advanced stage. The Government have actively considered the rehabilitation scheme and sanctioned an amount of Rs. 1.00 crore. The Town and Country Planning Organisation, New Delhi has drawn up a plan. Near Pedig-Antedu village to the extent or 400 acres, and it has been decided to rehabilitate 4,600 families from the Plan site and each family is proposed to be given 107 sq. yards of developed plot. Its extent is designed to acquire HUDA assistance for construction of houses by the displaced families at a later date. It is significant to note that these families which are now located in an extent of 185 acres of village sites, are proposed to be rehabilitated in the extent of 400 acres, with modernised facilities such as, Protected Water Supply, Electricity, Roads, Schools buildings and Hospitals which are far better than those now being pre sently enjoyed. In addition Government also provide a cash assistance of Rs. 800 per family for transport of the equipment and for immediate maintenance.

All the infrastructure facilities like water supply, electricity, school buildings etc., are nearing completion in Pedigantedu Rehabilitation Centre. Families in the plan site are being informally advised that they would have to move to the Rehabilitation Centre after the facilities are completed, as the Project Authorities want the area free from encumberences. So far, no family has been forcibly moved from any of the village sites in the Plan area. Besides, the State Government also contemplate to render assistance to the displaced families when once they moved to the Rehabilitation Centre by securing financial assistance from HUDA. In respect of the Visakhapatnam Steel Plant, these displaced families are given development plots near plan sites where the land is valuable and they would have gainful employment. In the case

of location of the land to such a gigantic steel plant, the people of the area have to make a little sacrifice. However, the State Government are taking all possible steps to mitigate hardship caused to the displaced families by providing special facilities.

9-40 a. m. శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, రిహాబిలిటేషను సెంటర్సు పెట్టామన్నారు. అలాంటిదేమీ లేదు అక్కడ. ఏమి పాకలు వేశారు ? ఎన్ని పాకలు వేశారు ? ఏమి సౌకర్యాలు కలగజేశారో చెబుతారా ? నాకు తెలిసినంతవరకు ఏది ఫంక్షను చేయడం లేదు. ముందు పొమ్మంటున్నారు. ఇండ్లు కట్టిన తరువాత పొమ్మంటే బాగుంటుంది. ఇంటికి ఏ మాత్రం యిస్తారు ? ఎప్పుడు కడతారు? ఎప్పటి నుండియో అనుకున్నప్పుడు యివాళ వచ్చి హఠాత్తుగా పొమ్మంటె ఎట్లా ? ఫోర్స్ చేయడం లేదు బీ వర్ ఎడ్వయిజ్ అన్నారు. మీరు ఎడ్వయిజ్ అన్నప్పటికి ఫోర్స్ చేస్తున్నారు. మీరు యిండ్లు కట్టిన తరువాత పొమ్మంటే ఒప్పుకుంటాము. ప్రతి యింటికి ఎంత ఖర్చు పెడుతున్నారు ? రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా యిండ్లు కట్టిన తరువాత వారిని వెళ్ళమనేదానికి అంగీకరిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—నేను చదివిన స్టేటుమెంటులో వుంది. ఒక్కొక్కరికి 107 స్క్వేర్ యార్డ్సు యిస్తున్నాము. ఇప్పుడున్న సౌకర్యాలకంటే ఎక్కువున్నది. అక్కడ స్కూల్ బిల్డింగు వేరే సౌకర్యాలు ప్రొవైడ్ చేస్తున్నాము. కంప్లీటు అయిన తరువాత వెకేట్ చేయిస్తాము.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—కంప్లీటు **అయిన** తరువాత వెకేట్ చేయిస్తామన్నారు, సంతోషం. కణితి అనే గ్రామం ఉక్కు ఫ్యాక్టరీ వల్ల డిస్ప్లేస్ కావలసిన అవసరం లేదు. అటువంటి తరుణములో ఆ గ్రామస్తులను పొమ్మన్నారు. అది తిరిగి పునపరిశీలన చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :— ఆ విషయం ఆలోచన చేస్తాము.

Calling Attention to Matter of Urgent Public Importance

re: Disappreance of Two Harijans of Chavatapalem Nellore.

పంచాయతీరాజ్ శాఖామాత్యులు (శ్రీ యం. బాగారెడ్డి) :—నెల్లూరు జిల్లాలో, నెల్లూరు రూరల్ సర్కిలుకు చెందిన వెంకటాచల సత్రం పోలీసు స్టేషను పరిధిలో చౌటపాలెం వుంది. ఆ ఊరిలో కమ్మవారు అధికంగా ఉన్నారు. వీరందరూ ఒకరికొకరు చుట్టాలు. ఆ ఊరిలో వీరిదే పెత్తనం. ఈ గ్రామంలో 1964 నుంచి పార్టీలు ఉన్నాయి. ఒక పార్టీకి శ్రీ మేడకొండ వెంకమనాయుడుగారి భార్య రంగనాయకమ్మగారు నాయకత్వం వహించగా మరో పార్టీకి గ్రామ మునసబు శ్రీ కుడితపూడి భక్తవత్సలం నాయకులుగా ఉన్నారు. ఈ ఇరు వర్గాలకూ పోట్లాటలు జరిగాయి. ఉభయులపైద సెక్యూరిటీ కేసులు, ఇంకా ఇతర కేసులు దాఖలు అయ్యాయి. రంగనాయకమ్మ వర్గానికి చెందిన కర్రి ఆవుల మోహను, అతని తమ్ముడు శ్రీనివాసులు ఒకరోజు, అనగా, 7-9-1979వ తేదీనాటి ప్రొద్దున సుమారు 9 గంటలప్పుడు చవుటపాలెం గ్రామానికి ఒక కిలోమీటరు దూరంలో మామిడిమాను మిట్టవద్ద ఉన్న తమ పొలం దున్నుతుండగా, మునసబుగారి పార్టీకి

చెందిన నెల్లూరు సీతారామయ్య ఇంకా 13 మంది కలసి బల్లాలు, గొడ్డళ్లతో వారి మీద దాడి జరిపి, కొట్టి వారిద్దరినీ చంపారు. ఈ జంట హత్యల కేసును వెంకటాచల సత్రం పోలీసు స్టేషనలో ఐ.పి.సి 147, 148, 302 సెక్షనులతోపాటు 149 సెక్షనుల క్రింద 97-79వ నేరముగా రిజిష్టరు చేశారు. ఆరుమెళ్ల సుబ్బయ్య, తాళ్ళూరి సీనయ్య అనే ఇద్దరు హరిజన బాలురు ఇంకా మరికొందరు, ఈ కేసులో సాక్షులుగా ఉన్నారు. ఈ కేసుకు చెందిన నిందితులను అరెస్టుచేయడం జరిగింది. ఈ కేసు ప్రస్తుతం విచారణలో ఉన్నది. నెల్లూరు సెషన్సు కోర్టులో ఈ కేసు విచారణ 3-3-80 నుంచి 15-3-80 దాకా జరుగుతుంది.

తన తమ్ముడు సుబ్బయ్యను, మరోసాక్షి తాళ్ళూరి సీనయ్యను, చెంచు క్రిష్ణయ్య పార్టీవాళ్ళు అపహరించి శ్రీ కె.వి. రమణయ్య అనే లాయరు ఇంట్లో ఉంచారని ఆరోపిస్తూ సదరు సుబ్బయ్య అన్న ఇటీవల నెల్లూరు పోలీసు సూపరింటెండెంటుకు ఒక పిటీషను సమర్పించారు. ఈ విషయంలో నెల్లూరు రూరల్ సర్కిలు ఇనస్పెక్టరు ఇందుపై దర్యాప్తు జరిపారు. సదరు హరిజన బాలురు చౌటపాలెం యథేచ్ఛగా తిరుగుతున్నారని, పిటిషనులోని ఆరోపణలుబట్టి బూటకమని ఆయన తెలుసుకొన్నారు. వారి స్టేటుమెంట్లను, వారి తల్లిదండ్రుల స్టేటుమెంట్లను ఆయన రికార్డు చేశారు. ఎలాంటి అపహరణ గాని, నిర్బంధంగాని జరగలేదని వారు తమ స్టేటుమెంట్లలో చెప్పారు. పై కేసులో సెషన్సు కోర్టునుంచి, ఆ బాలురకు సమన్లు వచ్చాయి. వాటిని వారికి 19-2-80 తేదీన ఇవ్వడం జరిగింది. నెల్లూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆ కుర్రవాళ్లని స్వయంగా చూశారు. వారిని అపహరించారనడం లేదా నిర్బంధంలో ఉంచారనడం నిజం కాదు. వారి తలిదండ్రులు కూడ వారి పిల్లల ప్రాణాలకు సంబంధించి ఎలాంటి భయ సందేహాలు వెలిబుచ్చలేదు. నెల్లూరు రూరల్ సర్కిలు ఇన్‌స్పెక్టరు, నెల్లూరు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు ఆ వూరిని తరచు సందర్శిస్తున్నారు. హరిజనులలో ఎలాంటి ఆందోళన కూడా కనిపించలేదు.

* శ్రీ యం. వెంకయ్య నాయుడు:— అధ్యక్షా, యిప్పుడు మంత్రిగారు యిచ్చినటువంటి సమాధానము ఏదయితే వుందో అది మొదటినుండి it is going on wrong lines. చౌటపాలెంలో 64 మంది కక్షలు వున్నవి, ఒక పార్టీకి శ్రీ మేడికొండ రంగనాయకమ్మగారు మరో పార్టీకి శ్రీ కుడితపూడి భక్తవత్సలం నాయకులుగా వున్నారన్నారు. ఇప్పుడు భక్తవత్సలం వయస్సు 32 సంవత్సరాలు, 64 లో ఎంత వయస్సు వుంటుంది. అసలు కటారి చెంచు క్రిష్ణయ్య, సర్పంచుకు మేడికొండ రంగనాయకమ్మకు వైరుధ్యం వుంది. అది వాస్తవము. కటారి చెంచు క్రిష్ణయ్యను యిందులోనుండి తొలగించి భక్తవత్సలం నాయకుడని తప్పుడు రిపోర్టు పెట్టారు. మంత్రిగారు చెప్పిన సమాధానములో సాక్షులు యథేచ్ఛగా స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. వారిద్దరే గాకుండా క్షేమము నోటీసు యిచ్చిన తరువాత గొంగుల వెంకట సుబ్బయ్యను - యాదవ కులానికి

సంబంధించిన సాక్షిని తీసుకువెళ్లారు. వారు గ్రామములో లేరు. వారి అమ్మ గారు నా వద్దకు వచ్చి చెప్పారు. ఎస్.పి. గారి దృష్టికి తీసుకువెళ్ళాము.

9-50 a. m. నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. 12వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఈ సాక్షులు ఆ గ్రామంలో వున్నారని ఎవరయినా రుజువు చేయగలిగితే నేను ఈ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడమే కాకుండా శాశ్వతంగా రాజకీయాల నుంచి విరమించడానికికూడా సిద్ధంగా వున్నాను. మంత్రిగారు ఈ సవాలును స్వీకరిస్తారా? అలాంటి తప్పుడు సమాధానము పంపించి సభను తప్పుడు త్రోవను పట్టించడానికి, కేసులో స్వప్రయోజనము సాధించడానికి క్రింద వున్న అధికారులు ప్రయత్నము చేస్తున్నారు. ఆ సర్కిల్ ఇనస్పెక్టరుగారు పూర్తిగా ఎక్యూజ్డుతో కుమ్మక్కయి కేసును మొత్తం పగా చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఇద్దరు యువకులు చనిపోయిన సందర్భంలో ఈ సర్కిల్ ఇనస్పెక్టరు మొదటినుంచి యిప్పటివరకు మొత్తము కేసును అంతా ఏ విధముగా నాశనము చేయాలనే పంథాలో వ్యవహరిస్తున్నాడు తప్ప అతను సక్రమమయిన ఆలోచన చేయడములేదు. నేను సూపరింటెండెంటుగారితో మాట్లాడితే It was accepted that they were kidnapped and taken away. The District Collector also knows that they were taken away. బై హూక్ అనే విషయములో నేను చెప్పదలచుకోలేదు. కేసు పెండింగులో వుంది కనుక నేను చెప్పదలచుకోలేదు. శాసనసభను ఈ విధముగా తప్పుడు దారి పట్టించడము కోసము అధికారులు తప్పుడు సమాచారము పంపిస్తూవుంటే The Minister should have verified the statement from the District Collector atleast-కలెక్టరుగారితో అయినా వారు వ్యక్తిగతంగా మాట్లాడి వారు ఎక్కడున్నారనే విషయం వెరిఫై చేసుకోకుండా శాసనసభలో ఇటువంటి సమాధానము చెప్పడము చాలా బాధాకరమైన విషయమని మనవి చేస్తున్నాను. They are not free, they are not in the village. By that time I saw them they were in the police station guarded by the accused-ఎక్యూజ్డు పోలీసు స్టేషనుముందు మంచాలు వేసుకొని వారిని కాపలా కాస్తున్నారు మొన్న సాయంత్రం నేను అక్కడకు వెళ్లినప్పుడు వారు మంచాలు వేసుకొని పడుకొని ఉంటే ఎవరు ఉన్నారని కానిస్టేబులును అడిగితే ముగ్గురు సాక్షులను తీసుకొని వచ్చి పెట్టామని అన్నారు పట్టపగలే అక్కడ దారుణమైన హత్య చేసారని మంత్రిగారు ఒప్పుకున్నారు. అటువంటి పరిస్థితులలో ఈ పిల్లలను తీసుకొని వెళ్లి దాచిపెట్టిన విషయంలో సాక్షులకు ఇబ్బంది కలుగకుండా ఉండడానికి ప్రభుత్వం అదనపు చర్యలు ఏమి తీసుకుంటుందో చెప్పాలి. కేవలం ఆ రిపోర్టు మీద ఆధారపడితే మాత్రం దానిని మేము విశ్వసించడానికి సిద్ధంగా లేము. ఇంతకన్నా మోసం, దగా ఇంకొకటి ఉండదని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—You verify the statement from the Collector.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఈ విషయంలో శ్రీ వెంకయ్యనాయుడుగారు ఛాలెంజి చేయవలసిన అవసరం లేదు; వారు రిజైన్ చేయవలసిన అవసరం లేదు. వారు ఎప్పుడూ ఇక్కడ మెంబరుగా ఉండాలని కోరుతున్నాను. వారికి బాధ

ఉంది, నాకు భయం ఉంది. కేసు నడుస్తున్నది. ఈ ఇద్దరి సాక్షులచేత 164 క్రింద స్టేట్ మెంటు ఇప్పించారు. పోలీసుల నిర్బంధంలో ఉన్నారంటే డిఫెన్సులో ఈ విషయాలు తీసుకొని కేసును వీక్ చేసే అవకాశం దొరుకుతుందని నేను వివరాలు చెప్పడం లేదు.

మిస్టరు స్పీకరు :— 164 క్రింద రికార్డు చేసారా ?

శ్రీ ఎమ్. బాగా రెడ్డి :— చేసారు. ఇప్పుడు కేసు నడుస్తున్నది. కాబట్టి నేను తక్కువ మాట్లాడాలనే ఉద్దేశంతో ఎక్కువ డిటెయిల్సులోకి పోవడం లేదు, మీరు చెప్పినట్లు కలెక్టరునుంచి రిపోర్టు తెప్పిస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— నేను కేసు మెరిట్సులోకి పోవడం లేదు. 164 క్రింద స్టేట్ మెంటు ఇచ్చిన తరువాత లోకల్ గా ఉన్న ఎస్.ఐ., సి.ఐ., లు ఇద్దరూ హంతకులతో కుమ్మక్కయి ఈ సాక్షులను వారికి అనుకూలంగా మారుస్తున్నారు అనేది ఒకటి ఉంది.

Mr. Speaker :—They will be liable for prosecution.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇంకెవరు చేసేది ? క్రింది నుంచి పైవరకు పోలీసులు, నేరస్తులు కలసి చేస్తూ ఉంటే ఇంకెవరు చేసేది ? మేము నిత్యం అనుభవిస్తున్నాము.

Mr. Speaker :—The hand of justice is strong enough.

శ్రీ ఎమ్. ఓంకార్ :—మీకున్న విశ్వాసం ప్రకారంగా అమలు జరిగితే అందరికన్నా సంతోషించేవారిలో నేను మొట్టమొదటివాడిని. దురదృష్టవశాత్తు అందుకు భిన్నంగా జరుగుతున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను.

Mr. Speaker :—The Judge can order prosecution.

శ్రీ ఎమ్. ఓంకార్ :—జడ్జీ ముఖం మీద తిడితే అడిగే దిక్కు లేకపోతే ఇంకేమి జడ్జీలు. అది వదలిపెట్టండి. నాలాంటివాడు జడ్జీ అయితే ప్రాసిక్యూట్ చేస్తాడు. కాని పాలకపక్షానికి సంబంధించినటువంటివారిని ఎవరూ పట్టుకోరు. ఈ రోజుకు అక్యూజ్డు కబంధ హస్తాలలో ఈ సాక్షులు ఉన్నారు. వారు హరిజన మైనర్సు. వారు నేరస్థుల కబంధ హస్తాలలో ఉన్నారని బాధ్యతగల శాసన సభ్యుడు చెప్పారు. వీటి విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ? ఎస్.ఐ.ని, సి.ఐ.ని తొలగించి ఇంకెవరినైనా ఆఫీసర్సును అక్కడికి పంపించి ఆ సాక్షులను పోలీసు కస్టడీలో ఉంచకోండి. ఆ సాక్షులను తీసుకొని వచ్చి హైదరాబాదులో పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదు. కాని ఎక్యూజ్డుకు తోడ్పడే పద్ధతి చేయవద్దని మనవిచేస్తున్నాను. దానిని గురించి ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—సాక్షులు విపరీతమైన ఒత్తిడిలో ఉన్నారని నిర్బంధంలో ఉన్నారని స్పష్టంగా అర్థం అవుతున్నది. ఆ సాక్షులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఎక్యూజ్డు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారు. వారిని హత్య చేసినా దిక్కులేని పరిస్థితి ఉందనిపిస్తున్నది అక్కడున్నటువంటి వాతావరణంలో. అందువల్ల ఆ సాక్షులకు ఎటువంటి రక్షణ కల్పించి త్వరగా ఆ కేసును పూర్తి చేస్తారు?

శ్రీ పూల సుబ్బయ్య:—ఈ కేసు 8 వ తేదీనుంచి నడుస్తున్నది, వారి నిర్బంధంలో సాక్షులు ఉన్నారు. అది చాలా ప్రధానమైన అంశం. అసలు వారు ఎక్కడున్నారు. ముద్దాయిల చేతులలో ఉన్నారని శాసనసభ్యుడు చెబుతున్నారు. అటువంటప్పుడు వారికి రక్షణ కల్పించడం ప్రభుత్వం బాధ్యత కాదా? ముద్దాయిలుగా ఉన్న వారిని శిక్షించడానికి ప్రభుత్వం అన్ని విధాల చేయూత ఇవ్వాలి కదా ? కాబట్టి ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—మనం ఈ విధంగా చర్చ చేస్తే కేసుకు నష్టం చేసిన వారం అవుతామని నా ఉద్దేశం

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:-ఎక్యూజ్డు వెళ్ళి సాక్షులను బెదరించకుండా ఉండడానికి ప్రభుత్వం అదనపు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

Mr, Speaker:—Every protection will be given to see that they are free.

Sri S. Jaipal Reddy:—In regard to some other instance of the village, the Minister promised that he would verify as to whether a report of the S. P., Intelligence had been filled, if so he would acquint the House with the contents of the report. Is the Minister ready to supply information.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:-అధ్యక్షా, నేను తమకు సబ్‌మిట్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:-ఇక మీదట హౌసులో చాలంజెస్, కౌంటర్ చాలంజెస్ చేయవద్దు. I am making this request to hon. Members before we proceed further with the Business of the House If any Member throw challenges I am going to see that such challenges are put out of record. I request the Members not to use challenges in the House.

శ్రీ గౌతు లచ్చన్న:—ఏదైనా ఒక స్టేట్‌మెంటు ఒక సభ్యుడు ప్రతిపక్షం నుండిగాని ఏ పక్షం నుండిగాని చేసినప్పుడు అది అబద్ధము అని చెప్పి

హక్కు మంత్రిగారికి ఉంటుంది. మంత్రిగారు చెప్పింది అబద్ధమని రుజువు చేస్తామని చెప్పే హక్కు సభ్యుడికి ఉంటుంది. సవాలు అన్నమాటే అన్ పార్లమెంటరీ అంటే అన్యాయం.

Mr. Speaker:—There are many ways of expressing disapproval of the statement given by the Minister. They can say it is far beyond truth or it is beyond truth. There are so many ways of doing so.

Sri S. Jaipal Reddy:—The Chair is at liberty to tender advice and the House must naturally take serious note of the advice delivered from the Chair. But the point is that the word challenge is perfectly parliamentary. Let no ruling be given on that.

Mr. Speaker:—That is why I request the Member to avoid such words.

## PAPERS LAID ON THE TABLE

### Amendment to the A.P. Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules. 1974.

Sri M. Baga Reddy :—On behalf of the Chief Minister, I lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules, 1974, issued in G.O.Ms. No. 1281, Revenue dated 30—10—1979 and published in the Rules Supplement to Part–II Extraordinary of Andhra Pradesh Gazette No. 23 dated 2—11—79 as required under section 27 (2) of the A. P. Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973.

### Amendment to Rule 24 of the A.P. Housing Board Rules. 1959.

Sri K. Ranga Rao :—I lay on the Table a copy of the Amendment to rule 24 of the Andhra Pradesh Housing Board Rules, 1979. issued in G.O.Ms. No. 63 HMA and UD (Housing) dated 15-11-79 as required under sub-section (3) of section 70 of the Andhra Pradesh Housing Board Act, 1956.

### G. O. Ms. No. 1231, Revenue, dated 10—11—1979 amending A.P. General Sales Tax Rules.

Sri K. Rosaiah :—I lay on the Table a copy of the Notification issued in G. O. Ms. No. 1231, Revenue, dated 10—11—79 amending the Andhra Pradesh General Sales Tax Rules, published at pages 475—476 of the Rules Supplement to Part—I of the Andhra Pradesh Gazette, dated 22—11—79, as required under section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

Mr. Speaker :—Papers laid on the Table.

## PAPER PLACED ON THE TABLE

Sri M. Bagareddy :—On behalf of the Leader of the House I place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 26-2-1908.

Mr. Speaker :—Paper placed on the Table.

## Annual Financial Statement (Budget) for 1980-81

### (General Discussion)

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఈ బడ్జెట్ ఉపన్యాసము ఒక రాజకీయ ప్రచారము లాంటిది అని చెప్పడానికి గాను నిదర్శనాలు ఉన్నాయి. ఎకనామిక్స్ ట్రెండ్స్ అనే ఈ పుస్తకంలో 33వ పేజీలో చూస్తే సోషల్ అండ్ కమ్యూనిటీ సర్వీసెస్‌కి సంబంధించిన ఎలాట్‌మెంట్స్ మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పినటువంటి మాటలు—ఒక వంక ఆర్థికవ్యవస్థను పటుతరం చేస్తూనే మరొకవంక బలహీన వర్గాలవారికి సహాయపడే సంక్షేమ కార్యక్రమాలను మేము ఎప్పుడూ అమలు పరుస్తూనే వచ్చాము. ఈ కృషి ప్రజల విశ్వాసానికి పాత్రం అయింది. ఇప్పుడు నేను అమలుపరుస్తున్న బడ్జెట్ ఇకముందు కూడా 20 సూత్రాల కార్యక్రమానికి అనుగుణంగా బలహీనవర్గాల సంక్షేమానికి తోడ్పడే విధానాలను కార్యక్రమాలను ప్రతిపాదిస్తుంది అని వారి ఉపన్యాసంలోనే శలవు ఇచ్చారు. కాని వారు ఇచ్చిన ఎలాట్‌మెంట్ తమరు పరిశీలిస్తే దానికి పరస్పర వైరుధ్యం ఉంది. వారు చెప్పింది ఒక రాజకీయ ప్రచారమే తప్ప అది క్రియలో మాత్రం వాస్తవం కాదని రుజువు అవుతున్నది. ఎకనామిక్స్ ట్రెండ్స్ అనే పుస్తకంలో 33వ పేజీ 7వ ఐటమ్ తమరు పరిశీలిస్తే సోషల్ అండ్ కమ్యూనిటీ సర్వీసెస్ క్రింద మొదటి సం. వత్సరం ప్లానులో వారుఇచ్చిన ఎలాట్‌మెంటు చూస్తే 70-80లో వారు ప్రొవైడ్ చేసినటువంటి రివైజుడు బడ్జెట్‌లో 65 కోట్ల 47 లక్షల 40 వేలు రూపాయలు ఉంది. అలాగనే 80-81లో చూస్తే 65 కోట్లది 62 కోట్లకి దిగింది. 62 కోట్ల 85 లక్షల 38 వేలకే వారి బడ్జెట్ ఎలాట్‌మెంటు ఉంది. అందువల్ల బడ్జెట్‌లో ఏవైనా అవకాశాలు తగ్గించి ఉపన్యాసాలలోనేమో అవకాశాలు ఎక్కువ ఉన్నవని ఒక రాజకీయ ప్రచారము చేసుకోవడము అంటే ఇంతకంటే అపసవ్యము అవినీతికరము అయినపద్ధతి మరొకటి ఉండదని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా మీరు అగ్రికల్చర్ సైడు చూడండి. అగ్రికల్చర్ సైడు 79-80లో 19 కోట్ల 23 లక్షల రూపాయిలు వారి రివైజుడు బడ్జెటులో ఖర్చు అయినట్లుగా చెబితే 80-81 ది మాత్రం అది 17 కోట్ల 48 లక్షలకు దిగజారిపోయింది. వ్యవసాయ రంగంలో కూడా వారు దిగజారుడు పద్ధతే అవలంభిస్తున్నారు. ఎందుకంటే మైనర్ ఇరిగేషన్ చూస్తే వారికి ఎంత తేలికభావము ఉదాసీనభావము ఉందో చెప్పడానికి వీలుంటుంది. 1970-80లో 9 కోట్ల 28 లక్షల 88 వేల రూపాయలు ఖర్చు పెట్టాము అని చెప్పిన గవర్నమెంటు 80-81లో 9 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది. అగర్ మేజర్ అండ్ మైనర్ ఇరిగేషన్ వాటిని

గురించి కూడా చూసినా 79-80 లో 44 కోట్ల 71 లక్షలు వారు ఖర్చు పెట్టి ఉన్నారు 80-81 కి అది 43 కోట్ల 15 లక్షలకు దిగజారిపోయింది. ఈవిధంగా ఏ విషయంలో చూసినా ఆఖరికి ఇండస్ట్రీసు మినరల్సు చూసినా వీరు దిగజారుడు పద్ధతే అవలంబించి ఉన్నారు తప్ప బడ్జెట్ యొక్క లెక్కల బట్టి చూస్తే వారు మాత్రం అభివృద్ధికర పద్ధతిలో జరపడంలేదు అన్నది స్పష్టం అవుతున్నది. అందువల్ల ఇది ఒక రాజకీయ ప్రచారానికి సంబంధించినటువంటి బడ్జెటు ఉపన్యాసము తప్ప వాస్తవానికి ఇది అభివృద్ధి నిరోధకమైనది అని రుజువు అవుతున్నది అని మనవి చేస్తున్నాను.

గిరిజన డెవలప్‌మెంటు కార్పొరేషను గురించి మనవి చేయాలి అంటే ఈనాడు ఆ డిపార్టుమెంటు క్రింద అవుతున్న ఖర్చులకు వాస్తవానికి మనం గిరిజనుడికి సహాయం అందజేస్తున్నటువంటి ఖర్చుల యొక్క మొత్తాలు చూస్తే అందులో చాల అన్యాయం మనకు స్పష్టంగా కనబడుతోంది. గిరిజనులకు సంబంధించినంత వరకు వారు అడవినుండి ఉత్పత్తిచేసి సేకరించి తెచ్చినటువంటి పదార్థాలు వారు సంతలకు తెచ్చి అమ్ముకునే సందర్భంలో వారికి కలిగేటటువంటి అదనమైన లాభం గిరిజన కార్పొరేషను వారికి అందచేయడంవల్ల వారు నష్టపోతున్నారే తప్ప వారికి ఎలాంటి ఆర్థికమైన అభివృద్ధి కలగడంలేదు. అది కొన్నటువంటి సరకుల ధరలలో అమ్మేటటువంటి ధరలలో ఉండే తేడాలు డిపార్టుమెంటువారి యొక్క పరిపాలనా ఖర్చులకు వినియోగం అవుతున్నది తప్ప మరేమీలేదు. కొనుగోలులో ఉన్న ఈ వ్యత్యాసాన్ని తగ్గించవలసి ఉన్నది. వారినుండి కొనే ధరలు ఎక్కువ చేయాలని మనవిచేస్తున్నాను. అలాగనే మన సహకార సంస్థల వ్యవహారం చూస్తే అవి ప్రభుత్వం యొక్క ప్రయివేటు లిమిటెడు సంస్థలుగా మారిపోయాయి. ఎప్పుడో 10 ఏళ్లు అయింది. వాటికి ఎన్నికలు లేవు. ప్రతిదానికి కూడా ఒక ఇన్‌చార్జి ఆఫీసరుని పెట్టడం ఒక ఇన్‌చార్జి ఎడ్మినిస్ట్రేటరుని పెట్టడం ఈవిధంగా సహకార సంస్థలు అనేవి నామమాత్రమైనటువంటి సంస్థల క్రింద మారిపోయాయి. అవి ఊరికే అధికారుల చేతనో లేక అధికార పార్టీవారి యొక్క అభిమానుల చేతనో స్వప్రయోజనాలకు వినియోగించే పరిస్థితి ఉన్నట్లు జరుగుతూ ఉంది. వెంటనే వీటికి ఎన్నికలు జరిపించాలి. మరి ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసిన మొట్టమొదటి రోజుననే తాము ఉన్న ప్రజాసంస్థలకు, స్థానిక సంస్థలకు, సహకార సంస్థలకు 6 నెలలో జరిపించుతాము అని వాగ్దానం చేశారు, మరి ఆ ఆరు నెలలు అంటే ఏ సంవత్సరలోనో తెలియదు. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయినా దీనికి అతి గతి లేనటువంటి ఒక నిరంకుశమైన విధానమే కొనసాగుతున్నది. ఇప్పుడు జరుపుతాము అంటున్న పంచాయతీ ఎన్నికలు కూడా జరుగుతాయా లేదా అనే సందేహాలు ప్రజలలో వస్తున్నాయి అది ఇప్పుడు మంత్రిగారు స్పష్టపరచవలసిన అవసరం ఉన్నది, పంచాయతీ సమితుల బ్లాకుల విభజన విషయంలో చాల వ్యక్తిగతమైన అభిమానాలకు, వ్యక్తిగతమైనపద్ధతులకు అవకాశతత్వాలకు అవకాశం ఇచ్చి ఒక చోట రెండులక్షల జనాభా వరకు ఒక బ్లాకు ఉంటే మరొకచోట 50 వేలు 60 వేలకే బ్లాకు ఏర్పాటు చేయడం కొన్ని జిల్లాలలో

బ్లాకులు సంఖ్యలు పొడిగించడం కొన్ని జిల్లాలలో బ్లాకుల సంఖ్యలు పొడిగించకుండా వాటిని తిరస్కరించడం ఈ తత్వం మీద జరుగుతున్న ఈ వ్యక్తిగత పరిపాలనా విధానాన్ని మాత్రం కాస్త సరిచేసుకోవలసిన అవసరం ఉన్నది. ఇది తీవ్రమైన విషయమని మాత్రం పంచాయితీరాజ్ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను వారు ఈ బ్లాకులు ఏవిధంగా చేయదలచుకున్నారో, వాటిని ప్రకటించక ముందు, ఆ బ్లాకులు జాబితాను శాసనసభకు అందించవలసిన ప్రజాస్వామిక ధర్మం వారికి ఉన్నదని మనవిచేస్తున్నాను. కొత్తగా ఏర్పాటు చేయదలచుకున్న బ్లాకుల జాబితాను శాసనసభలో పెట్టి, వాటిపై సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. శాసన సభ్యులను సంప్రదించి నిర్ణయాలు తీసుకున్నాము అని చెపుతున్నారు. సంప్రదింపులు జరిగినప్పుడు, సభ్యులు చెప్పిన విషయాలపై ఆలోచిస్తాము అని అన్నారే గాని సభ్యులు చెప్పిన వాటి మీద ఏమి నిర్ణయాలు తీసుకున్నారో తెలియదు శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలలో జరిగిన నిర్ణయాలు ఏమిటో మాకు తెలియదు. కాబట్టి వాగు వాటిని ప్రకటించక ముందే సభ్యులకు తెలపాలని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

10-10 a.m. బడ్జెటులోని రు. 54 కోట్ల లోటును భర్తీ చేయడానికి అదనపు వనరులు సేకరించే అవసరం ఉందన్నారు. ఆ వనరులను ఎలా సేకరిస్తారో బడ్జెటులో చెప్పి వుంటే సబబుగా ఉండేది. బడ్జెటులో పన్నుల విధానాన్ని, అదనంగా వేయబోయే పన్నులను తెలుపకపోతే, తరువాత ప్రభుత్వం వేయదలచుకున్న పన్నులను గురించి, పెంచదలచుకున్న పన్నుల గురించి దానికి సంబంధించిన వర్తకులు, వాటి వివరాలు సేకరించి, బ్లాకుమార్కెటు విధానాన్ని పెంచడం జరుగుతుంది. కనుక ఈ బడ్జెటులోనే ఆ ప్రతిపాదనలు చేసి, శాసనరీత్యా చేసినట్లయితే, అది మంచి సాంప్రదాయం అవుతుందని మనవిచేస్తున్నాను.

బలహీన వర్గాలకు సహాయం చేసే కార్యక్రమాల గురించి అనేక ఉపన్యాసాలు, ప్రచారాలు జరుగుతున్నాయి ఈ ప్రచారాలు చేస్తున్నవారు మాత్రమే బలుస్తున్నారు తప్ప బలహీన వర్గాలు మాత్రం మరింత బలహీనమవుతున్నారు. బేక్వర్డు క్లాసులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్ రెస్టోరు కావడం లేదు. ఆ వివరాలతో మంత్రిగారికి లేఖ వ్రాసాను. పరిశీలిస్తున్నాము అంటూ దానికి ఎక్నాలెడ్జిమెంట్ వచ్చిందే తప్ప దాని మీద ఏమి చర్య తీసుకున్నారు అనేది, రెండేళ్లు అవుతున్నా, ఇంతవరకు స్పష్టమైన సమాధానం మంత్రిగారి నుంచి రాలేదు, డిపార్టుమెంటు నుంచి రాలేదు.

రెండు వేల చౌక డిపోలు పెట్టి నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నామని చెప్పారు కానీ అన్ని చౌక డిపోలలోను అన్ని వస్తువులు సరఫరా అవుతున్నాయి అనడం వాస్తవం కాదు. చౌక డిపోలకు లైసన్సు సంపాదించుకోడానికి అనేక బాధలు పడవలసివస్తున్నది. డబ్బు ఖర్చు పెట్టుకొని లైసెన్సులు తెచ్చుకుంటున్నారు. లైసెన్సు తెచ్చుకున్న వారు కోటాలకోసం తాలూకా ఆఫీసు చుట్టూ తిరగవలసి వస్తున్నది. అదనపు ఖర్చు పెట్టుకోవలసి వస్తున్నది.

అటువంటప్పుడు వారు సరైన ధరలకు అమ్ముతారనుకుంటే పట్టి మాట. ఈ డిపోలకు సరఫరా అవుతున్నది బస్తీలలోనే జరుగుతున్నది గాని గ్రామాలకు వెళ్లడం లేదు. ఏ డిపోకు ఇవ్వవలసిన కోటా ఆ డిపోకు, ప్రతి నెలా 1వ తారీకునో, 2వ తారీకునో ఆ డిపోవద్దనే సరఫరా చేసినట్లయితే, లంచగొండితనం తగ్గి, బ్లాక మార్కెటు తగ్గి, ఇప్పటిలా ఆ సరకులన్నీ పట్టణాలలోనే అమ్ముకునే దౌర్భాగ్యస్థితి తగ్గుతుంది.

విద్యుచ్ఛక్తి సరఫరాలో కొత్త పద్ధతి అమలు జరుగుతున్నది. మనకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి లోటు లేదని, ఎటువంటి సరఫరాకు లోటు ఉండదని శాసన సభలో చెప్పి, అటు బెంగాలుకు, ఒరిస్సాకు, మద్రాసుకు కూడా అదనపు ఉత్పత్తి ఉన్నదన్న ఆలోచనతో మన విద్యుచ్ఛక్తిని వారికి తక్కువ ధరకు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు రెండు థర్మల్ స్టేషన్స్ నడవడం లేదని అందువల్ల 30 శాతం విద్యుచ్ఛక్తి సరఫరా కట్ చేస్తున్నామని చెబుతున్నారు. అది ఎంత శాతం కట్ చేస్తున్నారు, ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ పద్ధతిలో జరుగుతున్నది అన్నది వేరే విషయం. కానీ గ్రామాలలో రోజుకు కనీసం ఆరు సార్లన్నా విద్యుచ్ఛక్తి సరఫరా లేకుండా పోతున్నది. దీనివల్ల వ్యవసాయదారులకు ఘోరమైన అన్యాయం జరుగుతున్నది. వ్యవసాయానికి, పంపుసెట్లకు అవసరమైన విద్యుచ్ఛక్తి వ్యవసాయం పనులు జరిగే కాలంలో సరఫరా జరగడం లేదు. వాస్తవంగా గ్రామాలలో ఇప్పుడున్న పరిస్థితిని పరిశీలింపచేస్తే, విచారణ జరిపిస్తే ఈ విషయం తెలుస్తుంది. విద్యుచ్ఛక్తి కొరత ఏ విధంగా ఎంత వస్తుందని అంచనా వేయలేక పోవడం విద్యుచ్ఛక్తి ఇంజనీర్ల నైపుణ్యాన్ని, చాకచక్యాన్ని కించపరచినట్లు అవుతుంది. రాజకీయ ఆలోచనలు దృష్టిలో పెట్టుని మంత్రివర్గంవారు ఇతర రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేప్పుడు చూపించిన లెక్కలు- రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా జరగవలసిన సందర్భంలో- ఆ లెక్కలు తప్పుడు లెక్కలని ఆ డిపార్టుమెంటు అంగీకరించవలసిన పరిస్థితి వస్తుంది. వ్యవసాయదారులకు ఇస్తున్న విద్యుచ్ఛక్తికి రేటు తగ్గిస్తే గాని వారికి ఉన్న ఆర్థిక ఇబ్బందులు కొంత వరకైనా తీరవు. సన్నకారు రైతులకు సహాయం చేయడానికి అనేక పనులు చేస్తున్నామని ప్రకటించుకుంటున్నాము. కానీ వారికి విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలోమాత్రం ప్రభుత్వం చాలా కఠినంగా, నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నది. ఈ రేట్లు పెంచడం మంచిది కాదు. అవి తగ్గించాలని కోరుతున్నాను.

పరిశ్రమల విషయంలో మన రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి అయిందని మంత్రి బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. ఎక్కడెక్కడ అభివృద్ధి జరిగిందనిచూస్తే ఎక్కడైతే అధికారంలో ఉన్నవారికి అండదండలు ఉన్నాయో, అక్కడ కొంత అభివృద్ధి జరిగినమాట వాస్తవం. వెనుకబడిన జిల్లాలలో మీరు పెట్టిన పరిశ్రమలు గానీ చేసిన అభివృద్ధి గానీ ఏమీ లేదు, శుష్క వాగ్దానాలు తప్ప. విజయనగరం జిల్లా ఏర్పడిన తరువాత శ్రీకాకుళం జిల్లాను పారిశ్రామికంగా కూడా ఇంకా అనేక విధాలుగా కూడా మొట్టమొదటి వెనుకబడిన జిల్లాగా ప్రకటించవలసిన

పరిస్థితి ఉంది. ఆముదాలవలసలో ఉన్న సహకార చెక్కెర ఫ్యాక్టరీ తప్ప మరొక పరిశ్రమ లేదు. వెనుకబడిన జిల్లాలకు, ప్రాంతాలకు పారిశ్రామికాభివృద్ధికోసం ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించవలసియుంటుంది. ప్రకటించిన విధానాన్ని చిత్తశుద్ధితో తు. చ. తప్పకుండా అనుసరించవలసి ఉంటుంది ఇన్ని పారిశ్రామిక కేంద్రాలు పెట్టాము. అన్ని పెట్టాము అని చెపుతారే గానీ తీసుకున్న ప్రోగ్రాము ఏమిటో బయటపెట్టడం లేదు. వారు తయారు చేసిన నివేదికలు శాసనసభకు అందజేయడం లేదు. అటువంటప్పుడు పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చేస్తున్న కృషి మాకు ఎలా తెలుస్తుంది? కనుక వారు తయారు చేసిన నివేదికలు శాసనసభకు అందజేయడం ధర్మం. వెనుకబడిన జిల్లాలలో
10-20 a.m. ప్రతి తాలూకాకు ఒక కుటీర పరిశ్రమ గానీ, ఒక చిన్న పరిశ్రమ గానీ పెట్టినప్పుడు నిరుద్యోగ సమస్య గానీ ఆర్థిక దుస్థితి గానీ తగ్గుతుంది అందుకు ప్రజలనుంచి సహకారం లేదని చెప్పడం తేలిక. ప్రజల ప్రోత్సాహము ఉన్నప్పుడు ప్రభుత్వ సాయము, అవసరం లేకుండానే పెట్టుబడిదారులు తమయొక్క నైపుణ్యముతో, ధన బలముతో వారు తమ వ్యాపారం చేసుకోగలరు. లైసెన్సులు సంపాదించడమే కాదు, ప్రభుత్వములో జరగవలసిన పనులు; నెలలు సంవత్సరాలలో జరిగే పనులు కూడా వారు రోజులలో చేసుకోడానికి వారికి శక్తి, చాతుర్యము, ధన బలమూ ఎల్లప్పుడూ ఉంటాయి. కాని ధనము లేని చోట అక్కడి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వమే ఒక డ్రైవ్ తమ డిపార్టుమెంటు ద్వారా, డిపార్టుమెంటులోని ఉద్యోగస్తులతోటి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించి, ప్రోత్సహించి, పెంపు చేసే దానికి కావాలంటే ఉద్యోగులకు కొంత ప్రోత్సాహకరమైన అవకాశములు- జీతభత్యాలలో కాని, ప్రమోషన్సలో కాని కలిగించినా మాకు ఎలాంటి అభ్యంతరము లేదు. కాని ప్రభుత్వం ప్రజల సహకారము రాలేదు మేము ఏమి చేయగలము అనే రీతిగా సమాధానము చెప్పడము అనేది ప్రభుత్వం యొక్క పరిపాలనా పటుత్వానికి వైఫల్యము అని అంగీకరించడమే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. అందువల్ల ప్రత్యేకంగా ఏ ఏ జిల్లాలలో ఏ ఏ ముడిపదార్థాలు ఉన్నాయి, అక్కడ పరిశ్రమలు పెడితే స్వయంపోషకంగా కాకుండా లాభదాయకంగా నడపడానికి అవకాశం ఉంటుందో అన్నది ప్రభుత్వం యొక్క డిపార్టుమెంటు వారు ఒక స్కీమును తయారు చేసి వాటిని అమలుజరపడానికి ప్రజలలో ఉత్సాహము కల్గించి ఇటు ప్రభుత్వం ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారాను, అటు ప్రైవేటు సెక్టరు పెట్టుబడిదారులను ఆకర్షించి వాటిని నడిపించే దానికి తగినటువంటి కృషి చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో ఇప్పుడు 11 ఇండస్ట్రియల్ సెంటర్సు తయారైనవి. వీటి ప్రోగ్రాము ఏమిటో శాసన సభ్యులకు అందజేయాలి. రేప్రొద్దుట వచ్చే మూడు జిల్లాలలో సెంటర్ల యొక్క కార్యక్రమాలు కూడా ఏమిటో శాసన సభ్యులకు తెలియజేయాలని మనవి చేస్తున్నాను.

విద్యాభివృద్ధి గురించి నేను ఒక విషయం చెప్పాలి. ప్రభుత్వం ఎప్పుడు మాట్లాడినా బలహీనవర్గాలు, వెనుకబడిన ప్రాంతాలు అని ఈ రెండు మాటలు లేకుండా వారి ఉపన్యాసం యేదీ ఉండదు. కాని వెనుకబడిన ప్రాంతాలలో విద్యాభివృద్ధి అనేది ఏ విధంగా జరుగుతున్నదంటే - ఒక అప్పర్ ప్రైమరీ స్కూలు హైస్కూలుగా కావాలంటే దానికి కండిషన్సు పెట్టింది ఈ ప్రభుత్వం. 5 ఎకరాల పొలం ఇవ్వాలి, 5 ఎకరాల జాగా జిల్లా పరిషత్తు వారి ఆధ్వర్యములో పెట్టాలి. రు. 50 వేల రొక్కం చెల్లించాలి. వెనుకబడిన ప్రాంతము అంటే తిండికి లేని ప్రాంతము అని మీరు ఒక ప్రక్క మీ జాబితాలో ప్రకటించి ఆ వెనుకబడిన ప్రాంతములో హైస్కూలు పెట్టడానికి మీరు డబ్బు ఇస్తే కాని హైస్కూలు ఇవ్వం అనే వాదం అభివృద్ధి నిరోధమే కాకుండా పరస్పర విరుద్ధము అవుతుందా కాదా అని నేను అడుగుతున్నాను. దీని గురించి ఎన్నాళ్ల నుంచో చెపుతూ ఉంటే ఆలోచిస్తాము, ఆలోచిస్తున్నాము అంటున్నారు. ఇంతవరకు ఒక నిర్ణయం లేదు. వాగ్దానాలతో ఎప్పుడు అభివృద్ధి సాధించలేమనే సంగతి నేను చెప్పవలసిన అవసరము లేదు. మంత్రాలకు చింతకాయలు రాలవనే సంగతి లోకానికి తెలుసు. అందువల్ల గవర్నమెంటుకు చిత్తశుద్ధి ఉంటే, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి జరగాలనే ఉద్దేశము ఉన్నట్లయితే, వారికి త్రికరణ భావము ఉన్నట్లయితే వారు తప్పకుండా ఈ వెనుకబడిన ప్రాంతాలుగా పేర్కొనబడినటువంటి ప్రాంతాలలో హైస్కూల్సు పెట్టడానికి కాని జూనియర్ కళాశాలలను అభివృద్ధి చేయడానికి గాని డబ్బు చెల్లించాలి అనే షరతు అనులుపర్చడం మాత్రం తప్పనిసరిగా ఉండాలనే పద్ధతిని విరమించుకొని ఆ ప్రాంతాలలో ఉన్న వారికి ప్రత్యేక సౌకర్యం కల్గించాలని మనవిచేస్తున్నాను. మీరు వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించిన ప్రాంతాలలో విద్యాభివృద్ధికి ఈ షరతులు తప్పనిసరిగా రద్దు చేయాలని మాత్రం వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. అవి రద్దు చేయనిదే మీరు చెప్పేటటువంటి మాటలు మాత్రము అమలుచేసేటటువంటివి కాదని ఋజువు చేసుకోవడమే అవుతుంది.

రవాణా సౌకర్యాల గురించి బడ్జెటు ఎలాట్‌మెంటు చూస్తే ఉపన్యాసాలు వాగ్దానాలు చూస్తే పరస్పర వైరుధ్యాలు ఉన్నాయి. బడ్జెటు ఎలాటుమెంటు ఇందాక మీకు చదివి వినిపించాను. ప్రతి గ్రామానికి ఒక బస్సు అన్నారు. అక్కడ మట్టి రోడ్డు కూడా లేదు. మట్టి రోడ్లు అయినా వేయడానికి ఎలాట్‌మెంట్స్ చూద్దాము అంటే ఎక్కడా కనపడవు. మరి ఈ బస్సులు గాలిలో నడిచే బస్సులో లేక దేవతా వస్త్రాలులా కంటికి కనపడకుండా దేవతా పురుషులు విహారించగల బస్సులో మాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు 20 వేల గ్రామాలకు బస్సులు వేశాము అన్నారు. ఎన్ని గ్రామాలకు వేశారన్నది అందరికీ తెలిసిన నగ్న సత్యమే. మీకు తెలుసు, మనకు ఇచ్చిన రూట్ ప్రకారంగా బస్సులు నడవడం లేదు. ఏమయ్యా, మా ఊరికి రూట్ ఇచ్చారు, బస్ రాలేదు అంటే మీ ఊరికి రోడ్డు లేకపోతే మేము ఏమి చేస్తాము అంటున్నారు. రోడ్లు లేకుండా రూట్లు సాంక్షను చేసిన గవర్నమెంటు, ప్రోగ్రసివ్ గవర్నమెంటు నెంబర్ వన్ ఏదయినా ఉందా అంటే అది భారత దేశం మొత్తములో ఆంధ్రప్రదేశ్ కే షష్టు

మార్కు వస్తుంది ఏమో నాకు తెలియదు. రోడ్లు లేకుండా రూట్లు ఇవ్వడం వంటి ప్రోగ్రెసివ్ చర్యలు ఇకముందు కూడా జరిగితే రాష్ట్రం యొక్క భవిష్యత్తు ఎట్లా ఉంటుందో ఆలోచన చేయండి. అందువల్ల దయచేసి ఊరికే ప్రచారాలు, పెద్ద పెద్ద మాటలు చెప్పే బదులు ఒక పని చేసి చేశామని చెప్పండి, మిమ్ములను ప్రజలు హర్షిస్తారు, మీరు శాశ్వతంగా చిరకాలం అధికారములో ఉంటూ ప్రజల మన్ననలను పొందగలుగుతారు. అంతేకాని అవి చేస్తాము, ఇవి చేస్తాము అంటూ ఇంటింటికో బల్బు అంటారు. పంచాయతీ బోర్డులో ఒక వార్డులో కరెంటు ఉంటే రెండవవార్డులో కరెంటు లేని గ్రామాలు ఎన్ని లేవు? అవి మంత్రిగారికి తెలియవా? ఎందుకు లేనిపోని శుష్క ప్రచారాలు చేసుకోవడం? ఇప్పుడు కొత్తగా కట్టిన ఇళ్ళలో, కాలనీలలో ఇంటికో బల్బు పెట్టిస్తాము అంటున్నారు. అసలు గాలి దేవుడు, వరుణ దేవుడు కాస్త మన మీద దయ చూపించి ఈ పేదవారికి ఇళ్ళు కట్టారు అవి ఎందుకు పాడు చేయాలని ఊరుకున్నారు ఏమో కాని, నిజంగా మాత్రం ఈ సంవత్సరంలో పెద్ద వర్షాలు ఉంటే ఈ కట్టిన ఇళ్లు కంటికి కూడా కనపడకుండా పోయేవనేది ఎవరూ కాదనడానికి వీలు లేని నగ్న సత్యం. ఈ ఇళ్ళు కట్టించడములో కూడా బలహీనవర్గాల వారికి సంబంధించినంతవరకు పల్లెటూళ్ళలో ఉన్న వారికి రు. 200 గవర్నమెంటు ఇచ్చి, ఫుడ్ ఫర్ వర్కు స్కీము క్రింద రు. 200 ఆహార ధాన్యాలు ఇస్తే వారు స్వయంకృషితో వీటిని కట్టుకుంటున్నారు. ఎక్కడో దొంకల్లో ఉన్న చెట్లు, పనికిరాని రాళ్ళు ఏవో వారికి సరఫరా చేయడంవల్ల వారు కట్టుకుంటున్నారు. కాని ఇందులో కూడా గ్రామాలలో ఉన్నవారికి పట్టణాలలో ఉన్నవారికి కట్టిన ఇళ్ళలో తేడా వున్నది. బస్తీలలో ఉన్న బలహీనవర్గాల వారి కోసం ఇక్కడ హడ్కో స్కీము అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వారు పక్కా ఇళ్ళు ఎక్కువ పెట్టి కడుతున్నారు. కాని పల్లెటూళ్ళలో ఉన్న బలహీన వర్గాల వారు ఏమి మహా పాపం చేసుకొన్నారో గాని ఆ ఇళ్ళు కూడా అలాగే ఉన్నాయి. ఆ ఇళ్ళు కూడా కాస్త పొడుగు చేతుల వారికే ఎలాట్ చేయడం జరుగుతోంది. పల్లెటూళ్ళలో గ్రామాధికార్లు, తహసీల్దార్లు కలిసి ఒకటి రెండు ఇళ్లు ఉన్నవారికే ఈ బలహీనవర్గాల వారి పేరున కట్టిన ఇళ్లు ఎలాట్ చేయడం జరుగుతూ ఉంది. ఇటువంటి సంఘటనలు మేము కొన్ని కలెక్టర్లకు పంపించడం జరిగింది. ఇంతవరకు వాటి మీద ఏక్షను కాని తుది నిర్ణయాలు తీసుకోవడం గాని జరగలేదు అందువల్ల ఈ బలహీనవర్గాల పేర్లతో జరుగుతున్న దోపిడీ, మోసము ఎంతమాత్రము సహించరానిది, క్షమించడానికి వీలు లేని మహా పాపమని మాత్రం మనవి చేస్తున్నాను. మీరు బస్తీలలో ఏ విధంగా బలహీన వర్గాల పేరుతో పక్కా ఇళ్ళు కట్టి, 50, 100 ఇళ్ళు ఉండేలా నిర్మాణము చేస్తున్నారో అలాగే పల్లెటూళ్ళలో ఈ కార్యక్రమం ఎందుకు చేపట్టరు? హడ్కో గృహ నిర్మాణ సంస్థ కార్యక్రమాలు పల్లెటూళ్ళకు ఎందుకు విస్తరింప చేయరని అడుగుతున్నాను? అందువల్ల మీరు చేసిన పని శాశ్వతంగా, స్థిరంగా ఉండి ఫలానా కాలములో ఈ కార్యక్రమం జరిగింది. ఫలానా వారు

చేశారని చెప్పుకోనేటట్లుగా వ్యవహారం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గృహ నిర్మాణానికి సంబంధించినంతవరకు, రవాణా, మత్స్య పారిశ్రామికులకుగాని, చేనేత పారిశ్రామికులకు గాని సంబంధించినంతవరకు ఈనాడు ఉన్నటువంటి పరిస్థితి మీకు తెలియనిది కాదు. కొత్తగా నైలాన్ వలలు అనేవి డీప్ సీ ఫిషింగ్ పద్ధతులకు అనుగుణంగా విశాఖపట్టణంలోను ఇంకా పెట్టిన ఇతర కేంద్రాలలోనూ ఉన్న పెట్టుబడిదారులకే మర పడవలు, యంత్రాలతో వున్న పెద్ద పడవలు కోరుకుతున్నాయి వారేమో సుమారు అటు 100 మైళ్ళు, ఇటు 100 మైళ్ళు సముద్రంలోకి వెళ్ళి కోస్తాలో వున్న చేపలను పట్టడమువల్ల, చిన్న చిన్న పడవలు తెప్పల మీద ఆధారపడి చేపలు పట్టుకొని బ్రతుకుతున్న మత్స్య పారిశ్రామికులకు దైనందిన జీవితానికి ప్రమాదము కలిగే పరిస్థితి వస్తున్నది, గత రెండు సంవత్సరాల నుంచి ఎన్నోమార్లు ప్రభుత్వానికి హెచ్చరించినా ఇంతవరకు దీనికి తగినటువంటి రక్షణ కార్యక్రమము తీసుకోవడము జరగలేదు. ఎగుమతుల గురించి డీప్ సీ ఫిషింగ్ జరిపిస్తున్నటువంటి వ్యక్తులు ఈ చిన్న చిన్న 10.30a.m చేపలన్నింటినీ కూడా సముద్రంలోనే పారవేస్తున్నారు. ఎవరికీ కూడా ఉపయోగం లేకుండా పోతున్నాయి. వారిని సముద్రతీరాన ఒక 5 కిలోమీటర్లలోపల రాకూడదని నిషేధం ఖచ్చితంగా నూటికి నూరుపాళ్ళు అమలుజరిపితేతప్ప సముద్ర కోస్తాలోని మత్స్యపారిశ్రామికులకు రక్షణలేదని మీకు మనవిచేస్తున్నాను. దీనిని గురించి ప్రభుత్వం ప్రత్యేక చర్యతీసుకోవాలి. సముద్ర తీర ప్రాంతంలో మైనర్ పోర్టుల విషయంలో కూడా ప్రభుత్వం అశ్రద్ధ చూపి ది బడ్జెట్ లెక్కలు మీకు ప్రత్యక్షంగా ఉన్నాయి ఇప్పటికి సుమారు 5 సంవత్సరాలైంది ఇచ్ఛాపురం నుంచి తడ వరకు రోడ్డువేస్తాయి, కేంద్రప్రభుత్వ సహాయంతో వేస్తున్నామని మన ప్రభుత్వం ప్రకటనలు చేస్తూనే ఉంది. ఇప్పుడు ఉన్న చెన్నారెడ్డిగారి మంత్రివర్గమే కాకుండా అంతకముందున్న వెంగళరావుగారు గాని, పి. వి. నరసింహారావుగారు గాని ఈ సముద్రకోస్తాకు సంబంధించినంతవరకు ఇచ్ఛాపురంనుండి తడ వరకు నేషనల్ హైవే వేస్తామన్నారు. దానికి రూపకల్పన జరగలేదు. ప్రచారం మాత్రమే మిగిలిపోయింది. అసలు ప్రతిపాదన ఏ స్థాయిలో ఉందో, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఏ స్థితిలో ఉందో, రాష్ట్రప్రభుత్వ స్థాయిలో ఏస్థితిలో ఉందో మాకు తెలియడంలేదు. అందువల్ల కోస్తా ప్రాంతంలో ఉండే ప్రజలయొక్క సాంఘిక, ఆర్థికాభివృద్ధినే ప్రభుత్వం కోరినట్లయితే ఈనాడు మొట్టమొదట జరగవలసిన చర్య ఈ నేషనల్ హైవే వేయడం. మైనర్ పోర్టులన్నీ రెస్టోర్ కావాలి. మైనర్ పోర్టు, రహదారి సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా కోస్తాలోవుండే ప్రజలందరికి జీవనోపాధి పెరుగుతుంది అక్కడ పండే పంటలకు తగినటువంటి విలువ వస్తుంది. ఇకపోతే ఈ నేషనల్ హైవే మీద ప్రతిరోజూ కొన్ని వందల ఏక్సిడెంట్ జరుగుతున్నాయి. ఎందుకంటే ఇప్పుడు ఒకటే నేషనల్ హైవే ఉంది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. ఈ రోడ్డుయొక్క స్ట్రెంత్‌ను మించినటువంటి హెవీ వెహికిల్స

ఈనాడు దేశంలో విపరీతంగా పెరిగాయి. అందువల్ల రోడ్లు కూడా దెబ్బతింటున్నాయి. కాబట్టి ఈ దృష్టితో చూసినా, నేషనల్ హైవేలో జరుగుతున్నటువంటి ఏక్సిడెంట్స్ తగ్గించాలన్నా మరొక సముద్రకోస్తా నేషనల్ హైవే తప్పనిసరిగా అవసరం ఉంది. అంతేకాకుండా నావిగేషన్ అనేది సరకుల రవాణాకి అవసరం ఒక నావిగేషన్ స్కీము ఇటు హౌరానుండి అటుపశ్చిమ అరేబియా సముద్రంలో యొక్క ఉత్తర దిశగా వున్నటువంటి గుజరాతులో ఉన్న కాండ్లా రేవువరకు కూడా రెండు జతల ఓడలు, కార్గోలు రవాణాచేసే ఓడలు కేటాయించడానికిగాను మన రాష్ట్ర ప్రభుత్వం, ఇదివరకు కర్నూలులో ఉన్నప్పుడు, ఒక ప్రతిపాదనను కేంద్రప్రభుత్వానికి చేయడంజరిగింది కాబట్టి ఆ ప్రతిపాదనను పునరాలోచనచేసి ఈ సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే దేశంలో సరకుల రవాణా త్వరగా జరగడమే కాకుండా, ట్రాఫిక్ ప్రమాదాలు కూడా తగ్గడానికి, కోస్తా ప్రాంతంలోని ప్రజల ఆర్థికాభివృద్ధికి ఎన్నో విధాలుగా అది ఉపయోగపడుతుంది. కాబట్టి దాని గురించి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను.

ఇకపోతే ప్రాథమిక విద్య విషయంలో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఆదర్శ పాఠశాలల్లో వారు అవలంభిస్తున్న విద్యా విధానం ఏదో దానిని స్పష్టంగా తెలియజేయడంలేదు. ఆదర్శ పాఠశాల పెట్టారు. అవి ఆదర్శంగా అక్కడే ఉన్నాయా? అక్కడ చదువుకొంటున్న పిల్లలు ఆదర్శంగా అక్షరాలు రాని స్థితిలో ఉన్నారు. ఆదర్శమైన అక్షరాలు నేర్చుకుంటున్నారా? ఏ విషయంకూడా పరిశీలించకుండా స్కీములు పెట్టామని చెప్పడమే కాకుండా అవి ఎలా అమలు జరుగుతున్నాయనే విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక, ఈ గ్రామీణ నీటి సరఫరా విషయమై నేను ఒక మాట మనవిచేస్తాను. ఈ బోరింగు పైపుల పద్ధతి కనీసం గ్రామాలలోనైనా పూర్తిగా రద్దుచేసి దుర్వినియోగమవుతున్న కోట్ల కొలది ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలనిమాత్రం నేను మనవిచేస్తున్నాను. మున్సిపాలిటీలలోనూ, బస్తీలలోనూ మీరు వేసిన బోరింగు పైపులు కొద్దోగొప్పో పనిచేస్తున్నాయే తప్ప గ్రామాలలో వేసిన బోరింగు పైపులు నూటికి నూరు కూడా విఫలమైనాయి. వాటివల్ల ఏమి ఉపయోగం లేదు. కోట్లకొలది రూపాయల ధనం దండగైంది. కాని ప్రజలకు మాత్రం నీటి సరఫరా లేదు, కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో నీటిసౌకర్యం కల్పించడానికి మినీ-ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీం తీసుకొంటేనే శాశ్వతమైన రక్షణ కలుగుతుంది తప్ప మిగతా ఏ పద్ధతి అవలంభించినా ప్రయోజనం లేదు. కొన్ని చోట్ల డీప్ వెల్స్ త్రవ్విస్తున్నారు 2, 3 ఏళ్లు నీరు వస్తుంది. మూడో ఏటికి వాటర్-లెవల్ పడిపోయి ఆ నూతులన్నీ ఎండిపోతున్నాయి ఆ డబ్బు కూడా వృధా అయిపోయింది. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి సౌకర్యం కల్పించడం కోసం బావులు త్రవ్వించినా, బోరింగులు వేయించినా దానివల్ల ప్రజలకు సౌకర్యం కలగడంలేదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రూరల్ ఏరియాస్‌కు

సంబంధించినంత వరకు అది ఏజెన్సీ ప్రాంతమైనా, సముద్రతీర కోస్తాలోని మెట్ట ప్రాంతం గానివ్వండి మిని-ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్స్ 15 కు తక్కువ గాకుండా 20,30 గ్రామాలకు సంబంధించి మంచి జల కలిగిన చోట్ల పెద్దబావులు ఏర్పాటుచేస్తే ఈ సమస్య శాశ్వతపరిష్కారానికి అవకాశంవుంటుందని నేను మనవి చేస్తున్నాను అందువలన మొట్టమొదట గ్రామాలలోగల ఈ బోరింగ్ పైపుల సిస్టంను రద్దుచేసిని ర్ణయం వెంటనే తీసుకొని వృధాఅవుతున్న కోట్లకొలది వ్యయాన్ని తగ్గించాలని మన చేస్తున్నారు ఇక ఈ రక్షిత నీటిసరఫరా స్కీం విషయంలో సాంక్షన్ అయిన తేదీలు, అమలుపరుస్తున్న తేదీలు చూసినట్లయితే ఏదో అభిమానంఉన్న వాటికి ఇంప్లిమెంటేషన్ ఆర్డర్స్ త్వరగా ఇస్తున్నారు, ఎప్పుడో చిరకాలంగా ఉంటున్న వాటికి ఇవ్వడంలేదు ఉదాహరణకు సోంపేట, బారువా, పలాస, నరసన్నపేట, చీపురుపల్లి మొదలైన ప్రాంతాలలో స్కీమ్స్ తయారయినా ప్రైయారిటీ వాటిని ప్రకారం ఇంప్లిమెంటేషన్ చేయకుండా ఇందులో కూడా పక్షపాత దృష్టి అవలంబించడం మంచిదికాదు ఇకపోతే షెడ్యూల్ క్యాస్ట్సు కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, బ్యాక్‌వర్డ్ క్లాస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ పనిపాటలు ఏమాత్రం సంతృప్తికరంగా లేవని చెబితే తప్పుగా భావించరని నానమ్మకం. ఇది బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించినంతవరకు నామినల్‌గా పెడుతున్నారు, ఒక్కడ 20 పర్సెంటులోను క్రింద ఇస్తున్నారు ఎస్ సి.కార్పొరేషన్‌వారు 20 పర్సెంటు ఫ్రీగా ఇస్తున్నారు. కాని ఎంతోవరకు ఇస్తున్నారు? ఏ ఏ జిల్లాలలో ఇస్తున్నారు? వీటిలో సమాన భావం ఎక్కడైనా ఉందా మీకు? మీకు సన్నిహితులు నిత్యం వచ్చి మీకు కనబడేవారు, మిమ్ముల్ని అభినందించేవారికి అవకాశాలు కల్పించి లేనిచోట్ల అటలేమీ లేకుండా ఈ పద్ధతి చాలా శోచనీయమైంది. ఈబ్యాక్‌వర్డు క్లాస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు తగినటువంటి ఫండ్స్ ఇవ్వడంలేదు. కాని ఎన్ని స్కీమ్స్ ఈ నాడు పెండింగులో ఉన్నాయంటే కార్పొరేషన్ వద్ద ఉన్నటువంటి ఆమోదించిన స్కీమ్స్‌కు కూడా నూటికి పన్నెండింటికి ఈనాడు ఆర్థిక సహాయం జరగడం లేదు మిగతా 83 స్కీములు డబ్బు లేకుండా పడిఉన్నాయి. దయచేసి మంత్రిగారు ఆ రిపోర్టుగనుక టేబుల్‌మీద పెడితే దీనిసంగతి అర్థమవుతుందని మనవిచేస్తున్నాను. పరిపాలనా సౌష్టవము గురించి చెప్పాలంటే తమకు తెలియనిది కాదు. మీ అనుభవాలు మీకు వుంటాయి, ఈ రోజున మంత్రులు చేసిన వాగ్దానాలు పాటించిన అధికారులు ఎంతమంది ఉన్నారనేది ఆలోచించుకోవాలి. మంత్రులు శాసనసభలో పెద్ద పెద్ద వాగ్దానాలు చెపుతారు. అక్కడ అమలు కావడములేదు. బురాక్రాటిక్ డెంపర్‌మెంట్ పెరుగుతున్నది గాని తరగడములేదు. రెడ్ టేపిజం పెరుగుతున్నది గాని తగగడములేదు, ఒక ప్రతిపాదన శాసనసభ్యుడు చేస్తే దానికి ఎక్నాలెడ్జిమెంటు రావడం అలవాటు అయింది మంత్రుల స్థాయిలో. ఉద్యోగస్థుల స్థాయిలో అలవాటు కాలేదు. ఎక్నాలెడ్జిమెంట్ కూడ లేదని చెపుతున్నారు. దానికి ఏదైనా పద్ధతి వేరే వున్నదో లేదో గాని ఒక విషయము ఏదైనా శాసనసభ్యుడు శాసనసభలోనే గాదు-ప్రజల నుంచి కంప్లయింట్ యిస్తే

కంప్లయింట్ సెల్ ఏర్పాటు చేశారు. జిల్లా లెవెల్ లో, తాలూకా లెవెల్ లో పెట్టారు. కంప్లయింట్ సెల్ మీద కంప్లయింట్ పెట్టాలి. కంప్లయింట్ సెల్ మీద కంప్లయింట్ పెట్టించుకొనే స్థితికి దారితీస్తున్నది. ఏ ఉద్దేశ్యంతో దీనిని స్టార్టు చేశారో ఆ ఉద్దేశ్యము ఎంతవరకు నెరవేరుతోంది. దీనికి సంబంధించి నంతవరకు టైమ్ లిమిట్ పెట్టాలి. ఎవరయినా మహజరు పెట్టుకుంటే దానికి టైమ్ లిమిట్ పెట్టాలి. తాలూకా లెవెల్ అయితే, నెల రోజులు, జిల్లా లెవెల్ లో 15 రోజులు రాష్ట్ర లెవెల్ లో అయితే వారం రోజులు అని ఈయొక్క టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ప్రజల యొక్క మహజరులకుగాని, సభ్యులు చెప్పిన విషయాలకు అవును అనిగాని కాదు అని కాని చెపుతూ జవాబు కావాలి ఎక్నాలెడ్జిమెంట్ వల్ల ఫలితము లేదు. ఇది పరిపాలనను మరింత బలహీనపర చేందుకు ఉపయోగపడుతుంది తప్ప పరిపాలనా సౌష్టవానికి పనికిరాదు అని మనవి చేస్తున్నాను.

10-40 a.m. లంచగొండితనము గురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరము వున్నది. అధికార కాంగ్రెస్ సభ్యులు శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పారు. లోకానికంతకు తెలిసిన సంగతి. ఈ రోజున బ్రహ్మాండముగా విజయము సాధించాము అనుకుంటే లాభంలేదు. జనతా పార్టీవారు 1977 లో అనుకున్నారు. 80 లో కాంగ్రెస్ విజయం సాధించింది. భూమి గుండ్రంగా తిరుగుతున్నది. బండ్లు ఓడలు అవుతాయి. ఓడలు బండ్లు అవుతాయి ఉబ్బితబ్బిబై అయిపోయి బ్రహ్మాండమయిన గెలుపు ఓట్ల బట్టి చెప్పుకోడానికి వీలు లేదు. ఎన్ని వోట్లు 77 లో వచ్చాయో అన్ని ఓట్లతో యిప్పుడు గెలిచారు. ఈనాడు ఇందిరా కాంగ్రెస్ కు ప్రతికూలమైన ఓట్లు చీలిపోయినాయి చీలిపోయిన ఓట్లతో వచ్చాము అని జాగ్రత్తగా ఉండి ఎక్కువ సంపాదించుకుంటాము అనే బుద్ధి ఉండాలి.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—నిన్న వచ్చిన నాలుగు లోక్ సభ ఫలితాల గురించి లచ్చన్నగారు గుర్తుంచుకోవాలి.

శ్రీ గౌతు లచ్చన్న:—1977 లో పార్లమెంటులో జనతా గెలిస్తే 9 రాష్ట్రాలలో ఎన్నికలు పెడితే వచ్చిన ఫలితాలు జ్ఞాపకం ఉంటాయి. జ్ఞాపకం ఉంచుకొని 77-78 లో చేస్తే 80-83 లో అటువంటి పరిస్థితి వస్తుందని అనుకో వద్దని మనవి చేస్తున్నాను. 1985 లో అమ్మకు ఓటు అని అడుక్కునే హక్కు శాశ్వతం కాదు. వంశపారంపర్యం గాదు. పోయిన అవకాశం వచ్చింది మళ్లీ పోగొట్టుకొనే పద్ధతిలో వెళ్లకండి అని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిన నిలబడి సక్రమంగా అధికారంలో ఉండండి. మొన్న వచ్చినది మీకు ఎదురు లేదు అనుకోకండి. లంచగొండితనం విషయం జాగ్రత్త పడాలి. చేపల బజారులో చెప్పుకొనే పరిస్థితి వచ్చినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీద అపఖ్యాతి వస్తే అది అధికార పక్షానికే కాదు, ఆంధ్రప్రదేశ్ లో పుట్టిన ప్రతి పౌరుడియొక్క ఆత్మ గౌరవానికి సంబంధించిన సమస్య ప్రతిష్టను కాపాడుకోడానికి, పరిపాలనా సౌష్టవాన్ని కాపాడుకోడానికి లంచగొండితనం అరికట్టి ప్రజల మన్ననలకు పది కాలాలపాటు పొందండి అని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.సుందరరామయ్య:—అధ్యక్షా, మన ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ప్రతిపాదనలను సమర్థిస్తూ నేను ఒక సంగతి చెప్పదలచుకొన్నాను. వారు చెప్పిన పాలసీ, దానివల్ల బెనిఫిట్ ఈ వీకర్ సెక్షన్స్‌కు అనే దానికి స్వపక్షీయులలో గాని, ప్రతిపక్షీయులలో గాని ఎవరికి ఏ విధమైన అభ్యంతరం తెలిపే పరిస్థితి లేదు. అయితే ప్రోగ్రామ్స్‌కు వచ్చేవరకు ఒక విధమైన డిస్కషన్ డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉండడం సహజం. ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ప్రోగ్రామ్ ఈ చెప్పిన పాలసీకి ఏవిధంగా అనుగుణంగా ఉన్నదని చూచినప్పుడు చెప్పిన పాలసీకి ప్రోగ్రామ్ ప్రకారం చూస్తే పూర్తిగా ప్రోగ్రామ్ యింప్లిమెంట్ చేయడానికి ఆస్కారం లేదని అధికార పక్ష సభ్యుడుగా నేను సంకోచించక చెప్పదలచుకొని చెపుతున్నాను. బలహీనవర్గాలను పైకి తీసుకు రావాలంటే ఆర్థికంగా బలపరచాలంటే దీనిలో చేసిన ప్రొవిజన్స్ ఏ మాత్రం దీనికి ఆస్కారం కలిగిస్తున్నాయని చూసినప్పుడు నేను కొంత సమాచారాన్ని అందజేయదలచుకొన్నాను. Regarding the receipts from the revenues it is interesting to know that there is an amount of Rs. 140 croes that is being received by State Excise which is only second to Sales-tax. ఈ స్టేట్ ఎక్సైజ్‌లో రు. 140 కోట్లు ఏవిధంగా వస్తున్నాయంటే - country spirits, country fermented liquor and malted liquor ఈ మూడింటి మీద రు, 130 కోట్లు వస్తున్నాయి. ఎక్సైజ్ వచ్చేది ఏ వర్గాల ద్వారా అని చూసినప్పుడు ఈ కంట్రీ స్పిరిట్స్, ఫర్మెంటెడ్ లిక్కర్ యిదంతా తాగేది, రెవెన్యూ రావడానికి ఆస్కారం కలిగించేది.

That sector is only the weaker sector and no rich man will take the country spirit. To provide Rs. 130 crores of revenue on State Excise, atleast they would have spent Rs. 1, 000 crores in consuming these liquors. These thousand crores of rupees are going from the weaker sections which you are showing Rs. 130 crores as State Revenue. out of the Rs. 130 crores how much are you spending on the weaker sections. When I see the details of the direct pumping that is being done, it is only about Rs. 15 crores. Out of their misfortune the weaker sections might have cultivated the habit of taking liquors and that is the society which is responsible for the misfortune because they cannot get any costlier entertainment; they cannot drown their sorrows in a much better situation. So, they are rather cursed with such a situation of taking liquors and spending these one thousand crores of rupees of their hard-earned money. Can you spend directly on these weaker sections ? Why should you feed someone else ?

Mr. Speaker Sir, the general services required are the roads, hospitals, education and power. All these things will be enjoyed more

by the richer people, by the affluent people because they have got the purchasing capacity, they have got the capacity nearer to the sources of availability because of their place in the society. This is how the means of services is being unequally distributed between the affluent and the weaker sections.

10-50 a.m. Only solution can be and will be to have a direct attack, a massive attack on poverty and that is by making a proper production to the institutional delivery system to reach the poorest of the Society. How this delivery system is being done ? When the institutional finances are there, only the rich and affluent, who are having credit-worthyness in the sector would get the benefit and the poorer sections would be at a loss. This will deprieve the weaker' sections and the institutional finances would be used for their betterment. There should be an opportunity of credit between the various income groups in the society.

Another general point is how our general public services like. education, etc. are being used for educating a poor man's child. A poor man cannot afford to lose his services for educating his child. He educates his child, in these days, he cannot sustain his family. So, some sustenance allowance should be given. It is not a poorer feeding, It is only an institutional credit system by which this credit is extended to the poor man, who will re-pay back. The credit system should be established and protected. These sytems of delivery on investable infrastructure and other public services, they should be projectable to the sectoral needs to utilise for betterment of their liveli-hood.

Regarding the agricultural production, Sir, "record quantity of 4,029 tonnes of groudnut seeds were supplied to the farmers". These seeds, were distributed in a shocking way, I can say, without fear of contradiction, that out of these 4,029 tonnes of groundnut seeds not less than 3,000 tonnes are consumable groundnut which were marketed as seeds. Is it the services that the Agriculture Department is rendering. Is this the way that the Seed Development Corporation is being promoting and protecting the seeds. I will read another para at page 7.

"It is proposed to step up production of oil seeds and pulses, through production and distribution of quality seeds, Demonstrations and extension of cultivation to new irrigated areas and also to rice fallows." About new irrigated areas, there is stress but it is not yet extended to old irrigated areas.

In regard to Animal Husbandry, it is said in page 8 as follows: "1,500 unemployed educated persons have been trained to take up dairying and 442 persons for taking up poultry farming". To promote poultry farming, we not only need training but also the infrastructure facilities. Because of non-availability of infrastructure and other facilities in the rural areas, these trained people are thrown in a corner only to fight themselves attracting sympathy.

In regard to power, I will read a sentence.- "Although electricity generated in the State increased during 1979 by 9.5 percent, it fell short of the original programme due to the low water levels in the reservoirs, due to the failure of the monsoon and due to the unsatisfactory performance of two of the thermal units". It is a very pitiable situation. Last year, we were told that much more power could be produced. We call ourselves to be self-sufficient in power sector. We were told once and repeatedly that we are surplus in power position. But one drought year has created such a havoc and low levels in reservoirs has created short-fall, I remember that the Board has told that the 2 thermal sets are indigenous and they are performing in a very unsatisfactory level. I do not know whether these 2 sets are indigenous or imported. I think, technically one thing may be correct and practically another thing may be correct. Why proper forecast has not been done? What is that the Electricity Board is doing? It is the power sector that major chunk of the allotments in the Budget here in this year also. Is it because of mismanagement we are paying for the senery cost of development project? I want to know what for we are approving this budget? I also want to know whether the development in power sector is commensurate with the amounts we are spending. The uncertainity of the power is the sole reason for misery and the torture for the agriculturists, industrialists and every-one in the walks of life. I do hope this would be tcorrected and this will not be an expenditure of mis-management and his will be the expenditure for the development in the power sector.

Thank you, Sir.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (కోవ్వూరు):—అధ్యక్షా, ఆర్థిక శాఖా 11-00 a.m
మాత్యులు ప్రవేశ పెట్టిన బడ్జెటును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను ఇందులో విద్యుచ్ఛక్తికి ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ నెల్లూరు జిల్లాకు ప్రాణప్రదమైన సోమశిల ప్రాజెక్టుకు ఎక్కువగా కేటాయించ కుండుట శోచనీయం. ఆ ప్రాజెక్టు మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతాంగం ప్రాజెక్టు ఆలస్యమయ్యేకొలది ఫలితాన్ని పొందకుండా పోయే భయం ఉంది ప్రభుత్వానికి ఖర్చు పెరిగే అవకాశం వుంది. ఏ ప్రాజెక్టుకైనా ప్లాను తయారాయె.

చేసేటప్పుడు ఇన్ని సంవత్సరాలలో ఇది తప్పనిసరిగా పూర్తి కావాలని కండిషను పెడితే ఆ టైంలోపల ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే ప్రభుత్వం అనుకున్న విధంగా ఖర్చు ఉంటుంది. ప్రాజెక్టుపై ఆశలు పెట్టుకున్న ప్రజలు ఆ ప్రాజెక్టు ఫలితాన్ని అనుభవించడానికి వీలుంటుంది. నెల్లూరు జిల్లాలో మొలకొలుకులు ఎక్కువగా పండించే రైతాంగం ఉన్నారు. వారికి తీరని నష్టం, అన్యాయం జరుగుతున్న విషయం తమ దృష్టికి తెస్తున్నాను. నెల్లూరు జిల్లాలోని మొలుకొలకులు ధాన్యం 6-7 మాసాలలో పండే పంట. దానిని సూపర్ ఫైన్ క్వాలిటీలో చేర్చాలని కమిటీ వారు తీర్మానం చేసినప్పటికి ఇంతవరకు ప్రభుత్వం చేర్చలేదు. సెకండ్ క్వాలిటీగా చేర్చడం వల్ల రైతాంగానికి అన్యాయం అవుతోందని తమ దృష్టికి తెస్తున్నాను. ఇప్పటికయిన మొలుకొలకుల ధాన్యం సూపర్ ఫైన్ క్రింద చేర్చి ఎక్కువ ధర ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇందిరాగాంధీ గారి నాయకత్వంలో 20 సూత్రాల పథకం క్రింద పేద ప్రజానీకానికి సహాయం చేసే కార్యక్రమాల్లో ఇండ్ల స్థలాలు ఇప్పించుట, ఇండ్లు కట్టించుట ప్రధానమైన అంశాలుగా గుర్తించాము. కాని నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతోంది. ఒక కారణం ఏమిటంటే అక్కడ ఉండే రైతాంగం కేటాయించిన భూమిని వెంటనే స్వాధీన పరచక కోర్టులకు పోవడం, ఆర్డినెన్సు ద్వారా పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించిన సందర్భంలో కోర్టులకు పోకుండా ఉండే మార్గం చేయాలని కోరుతున్నాను. అక్కడ వున్న పేద ప్రజానీకానికి హాస్టల్సు విషయంలో చాలా జాప్యం జరుగుతోంది. హైస్కూల్సు ఉన్న చోట కూడా హాస్టల్సు పెట్టకుండా ఎక్కడనో ఒక చోట పెట్టడం సరైన విధానం కాదు. హాస్టల్సు ఎక్కడ పెట్టాలో నిర్ణయించే అధికారం జిల్లా కలెక్టరుకు ఇస్తే ఆ ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులు గమనించి హాస్టల్సు పెట్టడానికి అవకాశం ఉంటుంది. హైదరాబాదులో కూర్చొని ఎవరో ఒకరు చెప్పినంత మాత్రంచేత హాస్టల్సు పెడితే న్యాయంగా జరగవలసిన చోట్ల జరగకుండా ఉంటుందని మనవిచేస్తున్నాను. బస్సు రూట్లు జాతీయం చేశారు. ప్రతి ఊరికి బస్సు అన్నారు. నెల్లూరు జిల్లాలో మాత్రం చాలా బస్సులు జాతీయం చేయలేదని మనవిచేస్తున్నాను. నెల్లూరు నుంచి రామతీర్థం. నెల్లూరునుంచి పూటుకూరు పోయే బస్సులను జాతీయం చేయకుండా ప్రవేటు యాజమాన్యంక్రింద బస్సులే నడుస్తున్నందున ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికి ఆ రూట్లతో జాతీయం చేయక పోవడం శోచనీయమైన విషయం. వాటిని జాతీయం చేసి ప్రజానీకానికి సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను. ఏ గ్రామంలో నైనా రోడ్లు సక్రమంగా ఉన్నట్లయితే ఆ గ్రామం పురోగతి చెందిందని అనుకుంటాము. తెలియని వారు కూడా ఆ విధంగా తెలుసుకుంటారు. నాలుగు సంవత్సరాలై తలమందలి నుంచి రామతీర్థం రోడ్డు హైవేస్ వారు కలుపుకున్నప్పటికి ఒక మైలుకూడా అందులో ఇంతవరకు వారు రోడ్డు చేయలేదంటే అక్కడ అభివృద్ధి ఏ విధంగా ఉందో యోచించవచ్చును, ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నప్పటికి జరగవలసిన చోట్ల జరగడం

లేదు. తొమ్మిది మైళ్ళ రోడ్డులో ఒక్క మైలుకూడా తారు రోడ్డు వేయలేదని మనవిచేస్తున్నాను. నెల్లూరులో ఎంతోమంది దాతలు ఎన్నోసార్లు వాగ్దానం చేశారు. అక్కడ ఒక మెడికల్ కాలేజి అవసరం. బ్రహ్మాండమైన హాస్పటలు ఉంది. మెడికల్ కాలేజి పెడితే అందుకు అనుకూలమైన హాస్పటలు ఉంది. రమ్యమైన పద్ధతిలో కట్టారు. మెడికల్ కాలేజి విషయమై ఎన్నో పర్యాయాలు అనేక ఆర్జీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు దానిని గుర్తించలేదు. ఇప్పటి కయినా నెల్లూరు జిల్లాలో మెడికల్ కాలేజి స్థాపించవలసిందని కోరుతున్నారు. కోవూరు తాలూకా హెడ్ క్వార్టర్సు. ఐనప్పటికి అక్కడ 10 పడకల హాస్పట కూడా లేదు. 10-15 సంవత్సరాలుగా చెబుతున్నాం. ఈ సంవత్సరం తప్పని సరిగా చేస్తామని అనడమేకాని జరగడంలేదు. మిగిలినచోట్ల 10 పడకల హాస్పటలు ఉండగా కోవూరులో మాత్రం ఉండకపోవడం బాధాకరమైన విషయం. నెల్లూరుజిల్లాలో చాలా చోట్ల మూడు పంటలు పండించే రైతాంగానికి ఫిల్టర్ పాయింట్లు ఉన్నాయి. విద్యుచ్ఛక్తి సరఫరా సరిగా లేనందున రైతాంగము పెట్టిన ఖర్చు గిట్టక చాలా నష్టపడుతున్నారు. రైతాంగానికి 8 గంటలైనా కంటిన్యుయస్‌గా విద్యుచ్ఛక్తి సదుపాయం కలిగించాలని కోరుతున్నాను. నెల్లూరులో థర్మల్ స్టేషనుఉన్నప్పటికి అక్కడ ప్రతి గ్రామానికి కరెంటు వచ్చే అవకాశము లేదు. వచ్చిన చోట్లకూడా హరిజన,గిరిజన వాడలకు కరెంటులేదు. కోవూరులో హరిజన, గిరిజన వాడలకు కరెంటు వెంటనే సప్లయి చేయాలని కోరు తున్నాను. కోవూరులో చక్కెర ఫ్యాక్టరీ ఏడుకోట్ల రూపాయలు ఖర్చుచేసి నప్పటికి రైతాంగం చాలా నష్టపడింది. రైతాంగంచేత అప్పట్లో బలవంతంగా షేర్లు కొనిపించడంజరిగింది. ఈ రోజున వారిని కోర్టు చుట్టూ త్రిప్పి వారి ఆస్తులను వేలం వేసే పరిస్థితి తెస్తున్నారు. ఒకటి రెండు ఎకరాల రైతులు తీసు కున్న షేర్లను ప్రభుత్వమే తీసుకుని ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలి. భూసంస్కర ణలు తెచ్చి పేదలకు భూములు పంచుతామని అన్నారు. ఆ విధమైన ప్రయ త్నాలు కొనసాగుతుండగా కోవూరులో భూముల ఆక్రమణకు తయారై ప్రజలు వెళ్ళి వారేసర్వే చేసుకుని వారే లాటరీ వేసుకుని పంచుకునే పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వము లేదా? ఏమైనా భూములు వున్నాయని ప్రభుత్వ దృష్టికి తెస్తే కలెక్టరుకు గాని, డిప్యూటీ కలెక్టరుకుగాని, తహశీల్దారుగాని వెళ్ళి ఆ భూములను స్వాధీనము చేసుకొని పేదవారికి ఇవ్వవలసి వుంటుంది. అట్లా కాకుండా కలెక్టరుతో సంబంధము లేకుండా రైతులను భయపెడుతూ పట్టా భూములను ఆక్రమించుకొనడము యేమి న్యాయమని మనవి చేస్తున్నాను. 11-10 a.m.

శ్రీ డి వెంకటరెడ్డి (తాడిపత్రి).-అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలుచుకొన్నాను. రాయలసీమ చాల వెనుకబడ్డ ప్రాంతము. ప్రతి సంవత్సరము కరువు కాటకాలకు గురి అవుతూ వుంటుంది. ఇట్లా కరువు కాటకాలు వరుసగా వస్తూవుంటే కొన్ని సంవత్సరాలకు రాయలసీమ ఎడారి అయిపోతుంది అని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. రాయలసీమ ఎడారి అయిపోతే అక్కడి ప్రజల గతి ఏమిటి? అక్కడి ప్రజలు

కృష్ణా, గోదావరి డెల్టాలకు పోయి తలదాచుకొనవలసినదేనా? కృష్ణా జలాలను రాయలసీమకు మళ్ళించి తడిపైరుకు నీరు పారేదానికి ప్రణాళికలను తయారు చేయాలని, ఎక్కడెక్కడ నీటి వనరులున్నాయో అక్కడ ఆనకట్టలు కట్టి నీరు నిలిచే ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో 50 వేల ఎకరాలకు నీరు ఇవ్వడానికి 15 చెరువులు నీరు సప్లయి చేయాలని ఉల్లికల్లు దగ్గర డామ్ కట్టి మిడ్ పెన్నారు నీరు ఇవ్వడానికి వెంగళరావుగారి ప్రభుత్వము హయములో శాంక్షన్ చేశారు. 4 సర్వే డివిజన్స్ వచ్చి ఒక నెల రోజులు కూడ కాకముందే వీటిని సైక్లోన్ ఏరియాస్‌కి ఎలాట్ చేశారు. అవి మరల అనంతపురం జిల్లాకు రాలేదు. వెంటనే ఆ సర్వే డివిజన్స్ అనంతపురం జిల్లాకు తరలించి సర్వే పూర్తి చేయించి, ఎస్టిమేట్స్ వేయించి ఉల్లికల్లు డామ్ కట్టడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను విద్యావిధానము, బ్రహ్మానందరెడ్డిగారి పాస్ విధానం తీసివేసిగాని రాష్ట్రములో విద్యావిధానము బాగుపడే అవకాశము వుండదని చాలామంది చెబుతున్నారు. పరీక్షలు పెట్టి మార్కులను బట్టి పిల్లలను పాస్ చేయాలనే ఉద్దేశ్యము ప్రతిచోట వినిపిస్తున్నది. ఈ పద్ధతిని ప్రభుత్వము చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :— అధ్యక్షా, ఆర్థిక మంత్రి రాజారాం గారు సభలో లేకపోయినా, వారు ప్రవేశపెట్టిన బడ్జెటు గురించి మేము చెప్పే విషయాలను ఎవ్వరూ వ్రాసుకోకపోయినా మేము ప్రజాప్రతినిధులుగా ఇక్కడకు వచ్చి మా కర్తవ్యాన్ని నిర్వహించి దానిలో వున్న లోపాలను, రాష్ట్ర ప్రభుత్వము చేసే పనుల అవకతవకలను ఎత్తిచూపించవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వము సాగిస్తున్న పొరపాట్లను.........

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట):— ఏమంత్రిగారు వ్రాసుకొంటున్నట్లు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఫైనాన్సు మినిష్టరుగారు యిక్కడ వున్నారు కదా.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— రాజారాంగారి చేతిలో అంతకుముందు పవరు వుండేది. దానివల్ల బడ్జెటు పవర్ ఫుల్‌గా వుంటుందనుకొనేవారము. ఆ పవరు యిపుడు పోయింది. ఫైనాన్సు ఎపుడు పోతుందో తెలియదు. Power being relieved from his hands the power on the budget also has gone.

శ్రీ జి. రాజారాం :— నాకు లేని బాధ వారికి ఎందుకో.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— వెనుకబడిన తరగతులకు సంబంధించిన వ్యక్తి రాష్ట్ర ప్రజల బాధను అర్థము చేసుకొంటున్నారని అంటున్నాను. రాజకీయముగా ఈ రాష్ట్రప్రభుత్వ తీరు తెన్నులకు వచ్చే ముందు పేద ప్రజల బలహీన వర్గాల సాంఘిక సంక్షేమం కోసము ఎన్నికల ప్రణాళికలో చేసిన

వాగ్దానాలు, మంత్రులు చేసిన ఉపన్యాసాలు, ఈ శాసన సభలో ఏ హామీలను అయితే యిస్తున్నారో దాని కనుగుణ్యంగా ఈబడ్జెటు వుందా లేదా అనేది చూస్తే వారు చెప్పేదానికి, చేసే కార్యక్రమాలకు ఏ మాత్రము పొంతనలేదని తెలుస్తుంది. They are all plans and promises. They are all tall, but the allocations are so small. చెప్పే మాటలు ఎక్కువ. చేసే చేతలు తక్కువ. మాటలు కోటలు దాటుతున్నవి. ఇచ్చే డబ్బు నామమాత్రంగా వుంది. బలహీనవర్గాల సంక్షేమంకొరకు తక్కువ కేటాయించి వెస్టెడ్ ఇంటరెస్ట్స్‌కి కేటాయింపులు ఎక్కువ చేశారని స్పష్టముగా కన్పిస్తున్నది. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం అధికారములోకి వచ్చేనాటికి 100 కోట్లు రిజర్వు నిధులు వున్నాయి ఈ నాటి పరిస్థితి ఏమిటి ? 2 సంవత్సరాల పరిపాలనానంతరం ఈ ప్రభుత్వ అవకతవకల కారణముగా 58 కోట్ల లోటుతో బడ్జెటును ప్రవేశపెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. అంటే మనము ఏ మార్గములో పయనిస్తున్నామో అర్థమవుతుంది. 1977–78లో 18.5 శాతము ఆదాయం పెరిగింది. చెన్నారెడ్డి గారు వచ్చిన తరువాత 5.8 శాతము ఆదాయం పడిపోయింది. ప్రగతి పథములో పయనమవుతున్నదని అనుకోవాలో లేక ఏమి అనుకోవాలి అని అడుగుతున్నాను. మన రాష్ట్రములో తలసరి ఆదాయము 77–78లో 10.8 శాతము వుంటే చెన్నారెడ్డి గారి చేతికి అధికారం వచ్చిన తరువాత అది 2.8 శాతానికి తగ్గిపోయింది దీని భావమేమి తిరుమలేశ ? ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? ఏ విధంగా పయనిస్తున్నదీ అర్థము చేసుకొనవచ్చును. ముఖ్యమంత్రిగారు గవర్నరు ప్రసంగానికి సమాధానము చెబుతూ ఒక మాట చెప్పారు. ముఖ్యమంత్రిగారు 1978 మార్చిలో చెప్పిన ఈ మాటలను ఆర్థికమంత్రిగారు వినాలని కోరుతున్నాను. "మనము ఎడ్యుకేటెడ్ తీసుకున్నాం. 25.885 యస్‌, సి.లు, 1490 యస్.టి.లు, 91153 బి.సి లు వున్నారు ఎకనామికల్లి బ్యాక్‌వర్డువారిని కలుపుకొని. 5 కోట్లు ఖర్చు అయినా లెక్కపెట్టవద్దని వివరంగా దానికొరకు స్కీము తయారుచేసే పనిని ఎంప్లాయిమెంటు వారికి అప్ప చెప్పాము. ఇప్పుడుగాని, తరువాతగాని మీరు సలహాలు యిస్తే అందులో ఇమడ్చడానికి ప్రయత్నము చేస్తాము, అయితే డబ్బు యిచ్చి యిట్లో కూర్చో బెట్టడం కాదు కేరళలో సంవత్సరానికి రు. 400 లు నాలుగున్నర లక్షల మందికి ఇస్తున్నారు. రెండు మాసాలేమో సోషల్ వర్క్ చేయాలట. మేము అట్లా పెట్టదలచుకొనలేదు. వారికి పని అప్పచెప్పడం, కనీసం 75 రూపాయలు ఒక్కొక్కరికి యివ్వాలనే ఆలోచన వుంది. ఆ డబ్బు యిచ్చి యీ పీరియడ్‌లో ఒక మంచి స్పెషల్ ట్రెయినింగ్ యిచ్చి ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ వుండి సమాజములో డిమాండు వున్న స్కీమును తీసుకొని సెల్ఫ్ సపోర్టింగ్ స్కీముగా వుండడానికి చేస్తున్నాము. తరువాత 6 మాసాలు కావచ్చు, సంవత్సరం కావచ్చు, ఆ తరువాత అతడు పనిచేసుకొనడానికి వీలు ఉంటుంది" అని అన్నారు. 78లో గవర్నరు ప్రసంగానికి థ్యాంక్స్ చెప్పే తీర్మానానికి సమాధానం చెబుతున్న సమాధానములోని మాటలు యివి. ఈ పథకము ఏమైనది ? ప్రజలను మోసము చేయడానికి చెబుతున్న మోసము మాటలు తప్ప వేరే ఏమీ కాదు.

ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీకి ఏ గతి పట్టినదో ఆలోచించండి. అదే సమాధానములో వారు ఇంకొక మాట కూడ చెప్పారు. "ఆంధ్రప్రదేశ్‌లో యిప్పటి వరకు ప్రతిపక్ష నాయకుడిది ఒక స్థాయి ఇచ్చి గౌరవించలేదు. కాని కొన్ని రాష్ట్రాలలో జరిగింది. ఇక తేకాకుండా ఒక అడుగు ముందుకు పోవాలి అనుకున్నాం. డిప్యూటీ స్పీకర్ వారికి ఇవ్వడానికి మేము యింకా నిర్ణయం చేయలేదు. నిజానికి దాన్ని గురించి ఆలోచిస్తూ ఉన్నాము. డెప్యూటీ స్పీకర్ షిప్ తప్పకుండా ప్రతిపక్షాని ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాము అని చెప్పారు. ప్రభుత్వము చెప్పిన ఒక పాలసీనే ఇప్పుడు లెట్ డౌన్ చేశారు. ఈ ప్రిన్సిపుల్‌ని మాటిమాటికి మారుస్తున్నారు. ఇది ఏమైనా దాగుడుమూతలా ? వేళాకోళమా ? ఈ ప్రభుత్వానికి ప్రిన్సిపుల్ లేదా ? వారి యిష్టాయిష్టాల మీద ప్రభుత్వం నడుస్తూ వుంటుందన్నమాట. ఈ రెండు ఉదాహరణలను ఆర్థిక మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

11-20 a.m. అదే విధంగా అగ్రికల్చరల్ ఇంపుట్స్ ధరలు 6.1 శాతం పెరిగాయి. కిరోసిన్, డీజల్, ఉప్పు, పప్పు ఉప్పు, సబ్బుల ధరలు ఎలా పెరిగాయో చెప్పవలసిన పని లేదు. దేశం అంతా పెరుగుతున్నాయని మంత్రిగారు చెప్పారు. దేశం సంగతి దేముడెరుగు వాటి గురించి పట్టించుకొనే వ్యక్తులు ఈ రాష్ట్రములో పంపిణీ వ్యవస్థను కట్టుదిట్టం చేయడం కోసం బలహీన వర్గాలవారికి సక్రమ పద్ధతిలో ధరలు అందుబాటులో ఉంచటంకోసం మీ నాయకురాలు ఏమి చేస్తున్నది? కిరసనాయిలు, డీజిలు, పెట్రోలు, పంచదార తెల్లబజారులో దొరకటం లేదు. నల్లబజారులోనే కనిపిస్తున్నాయి. కిరసనాయిలు లేకుండా గ్రామాలలోని ప్రజలు ఎట్లా బ్రతకగలరు? మీరు ఎవరి ఓట్లు వేశారో వారు ఎట్లా నివశించగలరు. హైదరాబాదులో బీరు మాత్రము బ్రహ్మాండంగా దొరుకుతున్నది, నిత్యావసర వస్తువులు మాత్రం దొరకడంలేదు. ఎయిర్ కండిషనర్స్, రిఫ్రిజిరేటర్స్ బ్రహ్మాండంగా దొరుకుతున్నాయి. అమెరికా వారు రాకెట్లు పంపిస్తుంటే, రష్యావారు స్పుత్నిక్‌లు పంపిస్తుంటే, అమెరికావారు స్కైలాబ్ పంపిస్తుంటే మనం ధరలను ఆకాశంలోనికి పంపిస్తున్నాము స్కైలాబ్ ఎప్పుడు క్రింద పడుతుందో కనుక్కొన్నారు కాని ఇందిరాగాంధి ప్రభుత్వం మనదేశంలో ధరలు ఎప్పుడు క్రిందకు తీసుకువస్తుందో చెప్పటం చేతకావటంలేదని మనవి చేస్తున్నాను. 1977లో జనతాపార్టీ అధికారంలో వున్నప్పటి ధరలపట్టికను, ఇప్పటి ధరలపట్టికను పరిశీలించండి. ఇప్పటి ధరలను పూర్వ స్థాయికి తెచ్చే వరకు ప్రజాస్వామ్యము గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని మనవి చేస్తున్నాను. 1978లో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో వచ్చిన కాల్స్ సంఖ్య 66,879 అయితే 1979 63,480. అంటే వచ్చే ఉద్యోగాలు పోయాయి. ఇక్కడ 7 మంది మంత్రులకు ఉద్యోగాలు పోయాయి. ఒక మంత్రికి కటింగ్ వచ్చి సగం పోయింది. అది ముఖ్యమంత్రిగారి విషయం నేను దాని గురించి చెప్పదలచుకోలేదు. కాంగ్రెస్ (ఐ) లో మూడు రకాల వ్యక్తులు వున్నారు, ఒకరు రెసిడెంట్స్. ముఖ్యమంత్రి ఇంటిదగ్గర వుండేవారు, రెండో రకం వారు డిసిడెంట్స్. మూడవ

రకం వారు ప్రెసిడెంట్స్-కార్పొరేషన్ ప్రెసిడెంట్స్ అయినవారు. వారిలో కూడా తారుమారు అవుతున్న వారు వున్నారు. నిరుద్యోగులవుతున్న వారు వున్నారు. బలహీన వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాష్ట్రంలో పెద్ద ఉద్యమం వస్తుందని సభలో ఇందిరా కాంగ్రెసు వారే హెచ్చరించారు. 1977 లో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లో రిజిష్టరు అయినవారికి సంఖ్య 8 లక్షల 9 వేలు అయితే 79 లో 12 లక్షల 61 వేలు అయింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచిస్తున్నదా అని అడుగుతున్నాను. 79-80 లో ప్రణాళిక పెట్టుబడి 450 కోట్ల 2 లక్షలు అయితే 80-81 లో 450 కోట్ల 83 లక్షలు. అంటే ప్రణాళిక పెట్టుబడిలో పెరుగుదల 81 లక్షలు. 79 లో తుఫాను వచ్చినప్పుడు 61 కోట్ల 22 లక్షలు వుంటే దానికి కోటి 89 లక్షలు కలిపి 63 కోట్ల 11 లక్షలు ఇస్తామని చెప్పారు ప్రకాశం నెల్లూరు జిల్లాలలో తుఫాను వచ్చినప్పుడు సహాయ కార్యక్రమాలు చేపట్టే సమయంలో ముఖ్యమంత్రిగారు అక్కడ పర్యటించినప్పుడు మేము హైదరాబాదు వెళ్ళి ఆర్డరు ఇవ్వదలచుకోలేదు. We want to go to the spot and console అని తెలిపాను.

నెల్లూరు ప్రకాశం జిల్లాలలో రోడ్లు స్కూలు భవనాలు దెబ్బతింటే ఫస్ట్ ఫేజ్, సెకండు ఫేజ్, థర్డు ఫేజ్ అని పెట్టడం తప్పు అన్నీ ఒకే విధంగా చూడండి అని చెప్పినా కూడ కేటాయింపులు తక్కువగా వున్నాయి. ముఖ్యమంత్రిగారు అవసరమైతే రాష్ట్ర సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టి అయినా డబ్బు ఇస్తాను, మీరు పథకాలు చేపట్టండి అని చెప్పారు. మా నెల్లూరు జిల్లాలో, నా నియోజక వర్గంలో సెకండ్, థర్డు ఫేజ్‌లోని ప్రోగ్రాములు అట్లాగే పడివున్నాయి, వాటికి అతీగతీ లేదు. వాటికి డబ్బు లేదని అంటున్నారు. రాష్ట్ర సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టుకొనేవారు ఎవరూ దొరక లేదేమో! రోడ్లు, స్కూలు భవనాలు తీసికోకుండా యింకా తీసికొనే సంక్షేమ కార్యక్రమా లేమిటని అడుగుతున్నాను. తుఫాను సందర్భంగా జరిగిన అవినీతి గురించి ఎన్. శ్రీనివాసులురెడ్డి శ్రీ కె. కేశవరావు, కె. రాజమల్లుగార్లు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఒకటి చెప్పారు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన వార్త చదివి వినిపిస్తాను.

Sri N. Srinivasul Reddy, Mr. K. Kesava Rao (Legislators) and Sri K. Rajamullu former Minister, said at a news conference that the method and manner followed in the allotment of works to contractors was faulty. They said that their demand was supported by Mr. A. Sanjeeva Reddy, Congress (I) M.L.C. also. Many of these works were given only to a particular political group represented by the Revenue Minister Mr. N. Janardhana Reddy. If the truth should come out and the guilty be brought to book, only a central probe, preferably by the C. B. I. would be necessary.
10 పర్సెంటు కమీషన్ తీసికొని తుఫాను సహాయ కార్యక్రమాలు ఎంట్రస్ట్ చేశారని వారి పార్టీ వారే తెల్పారు.

శ్రీ జి. రాజారాం; — అప్పుడు వారు మీ మోసంలోకి వచ్చారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:- ఎవరి మోసంలోకి వచ్చారో నాకు తెలియదు. ఎంక్వయిరి కమీషన్ పెట్టండి అని వారు పబ్లిక్‌గా డిమాండు చేసినప్పటికి కూడా.

శ్రీ సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):- పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఒక మంత్రి గారి మీద ఆరోపణలు చేస్తున్నప్పుడు ముందుగా మీ పర్మిషన్ తీసుకోవాలి.

Mr Deputy Speaker :—I don't think there is a direct allegation against anybody. He is reporting what is there in the Press. I will take c re of it If there is anything I will see it is expunged.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు:— ఎసంబ్లీ బయట చెబితే బాధ, ఇక్కడ చెబితే వీలు లేదంటూరు....

Mr. Deputy Speaker :—He is telling about a rule.

Sri Venkaiah Naidu: – I am not violating any rule. With your permission I am quoting.

"ఒక్కసారి రికార్డు వెరిఫై చేయండి. అధికారపక్షం నుండి విమర్శలు వస్తున్నాయి ఇరిగేషన్ డిపార్టుమెంటులో పనులకోసం డబ్బు వసూలు చేస్తున్నారన్న విషయం సత్యం. హోటల్స్‌లో కూర్చుని, కంట్రాక్టర్ల నుండి డబ్బు తీసికొంటే కంట్రాక్టర్లు లేని చెరువులు బాగుచేశామని, లేని కాల్వలు త్రవ్వామని డబ్బు డ్రా చేసుకొన్నారు. రాజుగారి కొత్త వస్త్రాల కథమాదిరిగా అది తయారైనది. ఇప్పటి కైనా ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫేజ్‌లలోని కార్యక్రమాలు చేపట్టి తుఫానులో దెబ్బ తిన్న ప్రజలకు ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయ ఉత్పత్తికోసం, సహకార రంగానికి ఇచ్చే డబ్బు 51 కోట్ల 81 లక్షల రూపాయలా? రాష్ట్ర జనాభాలో వ్యవసాయ కార్మికులు, వ్యవసాయం మీద ఆధారపడిన వారు 60 శాతం వుంటే వారిపై ఖర్చుపెట్టే ఎలాట్‌మెంట్ చూస్తే ఎంత తక్కువగా వున్నదో అర్థమౌతుంది. మంత్రుల బంగళాల రిపేరుకు 35 లక్షలు. రైతాంగం ఇబ్బందులు చూడటం కోసం 51 కోట్ల 81 లక్షలు....

శ్రీ జి. రాజారాం:- 51 కోట్లు కాక అనుబంధమైన విషయాలు అనేకం వున్నాయి

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అలాగా—ఇక, మైనర్ ఇరిగేషన్ స్కీములు వున్నాయి. మెట్ట ప్రాంతాలలో నాగార్జున సాగర్, పోచంపాడు, సోమశిల వంటి ప్రాజెక్టులు లేవు. అక్కడ వర్షాధారంలేని చెరువుల క్రింద వ్యవసాయం చేసుకోలేరనే విషయం అందరకూ తెలుసు. అటు రాయలసీమలో, యిటు తెలంగాణాలో, ప్రకాశం, నెల్లూరు మెట్ట తాలూకాలలో మైనర్ యిరిగేషను తప్పితే రెండవ సోర్స్‌లేదు. మంత్రిగారి శ్రీకాకుళం జిల్లాలో కూడా మైనరు ఇరిగేషన్ తప్ప మరొకటి లేదు.

ఈ బడ్జెటులో ఎంత ఎలాట్ చేశారు ? 74 లో కేంద్రర్సు పిలిచి ధనం లేకుండా ఆగిపోయిన టాంక్స్ they are just simply lying there. రివైజ్డు ఎస్టిమేట్సు వేయడానికి ఫలానా ఎస్.ఇ. వద్దనుండి సి ఇ.కి పోయినవని, సి.ఇ. నుండి ఎ.ఇ.కి పోయినవి అని ఎ.ఇ. నుండి సి ఇ.కి పోయినవని ఈ విధంగా తిరుగవలసిందే తప్ప జరిగింది ఏమీ లేదు. పేద ప్రజలకు బలహీన వర్గాల వారికి మెట్ట ప్రాంతాల ప్రజలకు నిజంగా గ్రామాల్లో సహాయం చేయాలనుకుంటే ఆర్థిక మంత్రిగారు యీ ప్రవర్తన మార్చుకోవాలి. ఇది మా విషయం కాదు. రాజకీయ సమస్య కాదు. యావత్తు జనానికి సంబంధించిన విషయం. అందుకని అవసరమైతే ప్లానింగు కమీషను వారితో మాట్లాడి మైనరు ఇరిగేషనుకు కేటాయింపులు చేయక పోతే—హెచ్చరిక చేస్తున్నాను—రాష్ట్రములోని మెట్ట ప్రాంతాల ప్రజల నుండి తిరుగుబాటు వస్తుంది, వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. గతసారి చెప్పారు. మైనరు ఇరిగేషనువల్ల 7640 ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయని లెక్కలు వున్నవా ? ఎన్ని ఎకరాలు మైనరు ఇరిగేషనువల్ల కొత్త ఆయకట్టులో చేరినవి ? అసలు కొత్తగా సాగులోకి వచ్చింది, నిల్ అని చెప్పడానికి వెనుకాడడం లేదు. ఈ బడ్జెటులో ఏమీ లేదు. వెనుకబడిన వర్గాలకు బలహీన వర్గాలకు సహాయపడుతామని చేయిగుర్తు చూపించారు. ఆ గుర్తు చూచినప్పుడు గుర్తుకువచ్చే విధంగా చేశారు. 11-30 p.m.

గృహ నిర్మాణ విషయం. ఇన్ని ఇండ్లు కట్టాము, అన్ని ఇండ్లు కట్టాము, పది లక్షలు 11 లక్షలు కట్టిస్తామని ఒకరు చెప్పారు. ఎక్కడ కట్టారు ? మా ఉదయగిరి తాలూకాలో జనార్ధనరెడ్డి నగర్ అని పెట్టారు. కాదు, చికమగలూర్ నగర్ అని పెట్టుమన్నారు, ఆ చికమగులూరు ఎక్కడ పోయిందో తెలియదు. జనార్ధనరెడ్డినగర్ అని వుండి సైటు మినహా యావత్తు డబ్బు ఉన్నప్పటికీ there is not even a hut. There is not a single house. బాధ్యతతో చెబుతున్నాను. మొన్న ముఖ్యమంత్రిగారు వస్తూవుంటే దారిలో చూశారు. నిర్మానుష్యంగా వుంది ఆ జనార్ధనరెడ్డినగర్. ఇలా జరుగుతూ వుంటే కొంత అయినా పౌరషం లేదా? ఈ శంఖుస్థాపనలు చేసుకొని పేపర్లలో వేసుకొని నగరాలను మార్చి ప్రజానీకాన్ని మోసంచేస్తూ వుంటే ఎట్లా ? ఎన్ని లక్షలు కట్టారో చెబితే అర్థం చేసుకుంటాము.

ఇక అభ్యుదయ పాఠశాలల సంగతి. అభ్యుదయం లేదు, పాఠం లేదు, శాల లేదు, పాకశాలలుగా తయారైనవి. రెఫరెన్సుకొరకు చెబుతాను. అభ్యుదయ పాఠశాలల్లో పాకశాలలకై కొన్ని లక్షలు కేటాయించారు, ఆ పాఠశాలలను పిల్లులెత్తుకుపోయాయి. ఎంత యింటరెస్టు పాకల మీద, వారికి యూనిఫారం అన్నారు, సెపరేట్ టీచర్సు అన్నారు, మంచి బిల్డింగు అన్నారు. ఏవేవో చూపించారు, బాబాల మంత్రాల్లాగా చూపించారు. కాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వుంది.

ఇక విద్యుచ్ఛక్తి విషయం. ఏవరు మినిస్టరుగారు లేరు, ఏది ఎవరి చేతిలో వుంటుందో తెలియడం లేదు. He has made a louder statement. 8 hours అన్ ఇంటరప్టెడ్‌గా సప్లయి చేస్తున్నారా ? ఎందుకు మోసం చేస్తున్నారు, ఎందుకు దగా చేస్తున్నారు ? ఇది రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం. 8గంటలు సప్లయిచేయడం లేదని రెవిన్యూ మినిస్టరుగారి వూరు అయిన వాకాడు లోనే విజ్ఞప్తులు వచ్చాయి. రెండు గంటల కంటే ఎక్కువ యివ్వడం లేదు. హరిజన గిరిజన వాడలకు కరంటు యిస్తామని బడ్జెటు వుపన్యాసములో చెప్పారు. ఒక దగ్గెర, ఫలానా హరిజన గిరిజన వాడలో 79-80 సంవత్సరములో యిచ్చామని చెప్పమనండి. మేము ఇంజనీర్లను అడిగితే ఒక మాట చెబుతున్నారు. The entire Electrical expansion programme in the State has come to a stand still. ఎందుకు ? కండక్టర్సు లేవు, పోల్స్ లేవు, వైరు లేదు. నా నియోజకవర్గములో 80 లక్షల క్లస్టరు స్కీమ్సు మంజూరు అయినా పని ఆగిపోయింది. ఎం. ఎల్. ఎ కు రెండు విలేజిలు యిచ్చిన వాటిలో కూడ చేయలేదు, ఎందుకు మెటీరియల్ షార్టేజి, ఎందుకు కండక్టర్సు షార్టేజి ఎందుకు పోల్స్ షార్టేజి ? రెండు గ్రామాలకు కరంటు యివ్వకపోగా 10000 గ్రామాలకు యిస్తామని, ఎక్స్‌పాండ్ చేస్తామని బడ్జెటులో వ్రాసి ప్రజలను ఎందుకు మోసం చేస్తారు ? మమ్ములను అమాయకులు చేస్తారు ? లెజిస్లేటర్సును ఎందుకు యిన్సల్ట్ చేస్తారు ? అని అడుగుతున్నాను. హరిజన గిరిజన వాడలకు మీరు యిచ్చిన ఎలక్ట్రిసిటి ఎక్కడ వుంది ? స్లోగన్ మాత్రం చెప్పారు. ప్రతి యింటికి బల్బు అని-కరంటు లేకుండా-కండక్టర్సు లేకుండా. ఎవరికి అర్థం కాలేదు ఉండే బుడ్డిలో కిరోసిన్ లేదు, యింకేమి బుడ్డి పెడతారు ? కుళాయి పెడతారా అని జనం గ్రామాల్లో అడుగుతున్నారు.

బస్సుల విషయం, వెంగళరెడ్డిగారు చెప్పారు-20 వేల కొత్త గ్రామాలకు కొత్తగా బస్సులు వేశామని. ఇంతకన్నా ఏమైనా దగా వుందా?ఏమిటీ ఆ గ్రామాలు మీ లెక్కలో 88 వేలు మా లెక్కలో 27 వేల గ్రామాలు రాష్ట్రంలో వుంటే కొత్తగా మీరు వేసిన 20 వేల గ్రామాల పేర్లు ఏమిటి అంటే ఆ యిన్ఫర్మేషను లేదు. హేమ్లెట్సుకు బస్సుల మొఖం చూపించారా ? పాత వాగ్దానాలు నిలబెట్టుకోవాలి. 20 వేల గ్రామాలకు వేశామంటే, నిజాయితీ వుంటే బయట పెట్టండి. నిజంగా బస్సు పోతుందా ? లేక అత్తగారింటికి అల్లుడు చుట్టం చూపుగా వెళ్లినట్లు మంత్రిగారు ఎక్కినప్పుడో శాసన సభ్యుడు ఎక్కినప్పుడో ఫోటో తీసినప్పుడో ఒకసారి వెడుతుందా ?

శ్రీ జి. రాజారాం :—(ఒక ఎక్స్‌ప్లెనేషను) నాయుడుగారు అలా తప్పు అర్థం చేసుకుంటే చాలా బాధాకరము. మేము అన్నది యిప్పటివరకు రాష్ట్రములో 20 వేల గ్రామాలకు బస్ సర్వీసు వుంది, పోయిన సంవత్సరం రెండు వేల గ్రామాలకు కవరు చేశామని. పోయిన సంవత్సరం 20 వేల గ్రామాలకు వేశామని అనలేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:- రాజారాంగారి స్పీచ్ నుండి నేను చెప్పడం లేదు. ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు యిచ్చిన సమాధానమును కోట్ చేశాను. It is correct, I have not gone through your speech as far as that is concerned.

కృష్ణా జలాల గురించి పాత గవర్నరుగారి అడ్రసు లోను, బడ్జెటు స్పీచ్ లోను చెప్పారు. రాయలసీమకు శాశ్వత కరువు నివారణకు నీళ్ళు యిస్తామని శాసనసభాముఖంగా ప్రకటించిన తరువాత What are the steps? What are the Plans you have prepared? ఈ రోజు వరకు ఒక అంగుళం తవ్వారా? బడ్జెటు ఎలాట్‌మెంటు వుందా? ఆ ప్రతిపాదన మీ ముందు వుంటే బడ్జెటులో ఎందుకు పెట్టలేదు? కారణం ఏమిటి?

శ్రీ జి. రాజారాం :-- దాని కొరకు వెంకయ్యనాయుడు గారి పార్టీ ప్రభుత్వములో వున్నప్పుడు క్లియరెన్సు యిచ్చి వుంటే అయ్యేది. అది కారణం.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :-- ఆనాడు జనతాపార్టీ ప్రభుత్వములో వున్నప్పుడు రాయలసీమకు కృష్ణా జలాలు యివ్వాలని నిర్ణయంతీసుకొని పథకాలు ఫైనలైజు చేయుమని చెప్పడం జరిగింది.

శ్రీ పి. సుబ్బయ్య :-- ఎవరికి ఎవరు కారణం అయినా నీళ్ళు రాలేదు. ఆ కారణం చెప్పండి.

శ్రీ యం వెంకయ్యనాయుడు :-- అది జరిగి పోయింది. మీ చేతికి ప్రభుత్వం వచ్చింది. దివ్యంగా వుంది. కిరోసిన్ లేదు, డీజిల్ లేదు, నీళ్లు లేవు, డీజల్, కిరోసిన్ అక్కరలేదు. రాయలసీమకు నీరు యిస్తారా? రాయలసీమలో అనేక ప్రాంతాలలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల మెట్ట ప్రాంతాలలో త్రాగడానికికూడ మంచినీళ్ళు లేక ప్రజలు బాధపడుతున్నారు. నా నియోజకవర్గములో మంచినీటి పథకానికి 74లో వెంగళరావుగారు శంఖుస్థాపన చేస్తే, అంతకుముందు పి. వి. నరసింహారావుగారు శంఖుస్థాపన చేస్తే, మొన్న రెవిన్యూ మినిష్టరు గారు ఉద్ఘాటిస్తే యీ రోజువరకు అతీగతీ లేదు. మూడుసార్లు కాల్ ఎటెన్షన్ నోటీసులిచ్చినా ఇంజనీర్ల చుట్టూ తిరిగినా అతీ గతీ లేదు. శాసనసభ్యుడిగా పట్టుదల వహించి చేస్తే యిలా వుంటే గ్రామాల్లో ఎట్లా వుంటుందో అర్థం చేసుకోవాలి. షెడ్యూల్డు కాస్ట్సు కమీషను ఒక రిపోర్టు యిచ్చింది. ఆంధ్రదేశములో, దేశవ్యాపితంగా 289 పర్సంటు బలహీనవర్గాల వారి మీద, హరిజనులమీద అత్యాచారాలు జరిగాయని ఆ కమీషను చెప్పింది. షెడ్యూల్డు కాస్ట్సు వారికొరకే పుట్టాం వారి ఓట్లతోనే అధికారములోకి వచ్చామని చెబుతారే What the Government are doing? Is it not shame on your part o have allowed the atrocities to go on? Legislature is no exception to this

దేవాలయాలలో ఎంట్రీ లేకుండా చేసినటువంటి ఘనత మీకు దక్కింది కాని మాకు దక్కలేదే? ఇక ప్రెస్ సెన్సార్‌షిప్ చాలా ముఖ్యమైనవిషయం. There is untold and unimposed censorship that is going on in this state. ఈనాడు ఈ రాష్ట్రంలో పత్రికలపైన, ఆల్ ఇండియా రేడియోపైన పూర్తిగా
11-40 a.m. సెన్సార్‌షిప్ విధించబడిన పరిస్థితులలో అవి పని చేస్తున్నాయి. మేము శాసన సభలో మాట్లాడినా, శాసనసభలో మేము ప్రభుత్వం యొక్క పొరపాట్లను ఎత్తి చూపించినప్పటికి ప్రెస్‌వారు ఒమిట్ చేస్తున్నారు. గత రెండు మాసాల నుంచి ట్రెండ్ మారిపోయింది, శ్రీమతి ఇందిరాగాంధిగారు గెలిచినప్పటినుంచి హైదరాబాద్‌లోని ఆల్ ఇండియా రేడియో బ్రాంచి ధోరణి పూర్తిగా మారిపోయిందని మనవిచేస్తున్నాను. మేము రాష్ట్ర ప్రభుత్వంయొక్క పొరపాట్లను విమర్శిస్తే వారు వాటిని ఒమిట్ చేస్తున్నారు. "ఈనాడు" పేపరుకు ఇచ్చేటటువంటి అడ్వర్‌టైజుమెంట్సును నిలుపు చేయడం కోసం ఒక బ్లాక్ జి. ఒను పాస్ చేసి మొత్తం అడ్వర్‌టైజుమెంట్సు అన్నీ ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు ద్వారా ఇవ్వాలని అన్నారు. ఇది రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం చేయడం ద్వారా ప్రెస్‌యొక్క గొంతునొక్కి వేసారు. వారి గొంతు నొక్కుతారు అనే భయంతో ప్రెస్ వ్యవహరిస్తున్నదని మనవిచేస్తున్నాను. లా అండ్ ఆర్డర్ విషయం గురించి చెప్పాలి. ఈనాడు బీహార్ రాష్ట్రంలో 14 మంది హరిజనులను సజీవదహనం చేస్తే మీరు సిగ్గుపడడం లేదా? శ్రీమతి ఇందిరాగాంధి క్రింద డైరెక్టుగా పరిపాలిస్తున్న బీహారు రాష్ట్రంలో 14 మంది హరిజనులను సజీవంగా దహనం చేస్తే మీరు సిగ్గుపడడం లేదా? ఆంధ్రప్రదేశ్‌లో 236% ఎట్రాసిటీస్ జరిగాయి, బీహారులో 14 మంది చనిపోయారు. ఇక అవినీతి గురించి చెపుతాను

"అదుగడని యందులేదని సందేహం వలదు, చక్రి సర్వోపగతుండు అవినీతిపరుండు ఆంధ్ర ప్రదేశ్‌లో ( shame.. shame.. from Opposition Benches ) చెన్నారెడ్డి పరిపాలనయందు ఎందెందు వెతికినా అందందే గలదు." పైన కావాలంటే పైన, క్రింద కావాలంటే క్రింద, ముందు కావాలంటే ముందు, వెనుక కావాలంటే వెనుక వుంది. ఎక్కడ కావాలంటే అక్కడే ఈ లంచ గొండితనం ఉంది. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్రంలో ఒక అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడి ఉంది. మంత్రుల పోర్టుఫోలియోలను ముఖ్యమంత్రి మార్చవచ్చు కాని పెద్దఎత్తున పోర్టుఫోలియోలను మారుస్తూ ఉంటే ఆ విషయాలు చెప్పవచ్చు కదా? The reasons must have been said by the Chief Minister in the House Here is one Chief Minister, who avoids the House! మీరు ఎన్ని కారణాలు అయినా చెప్పవచ్చు. మీ లెజిస్లేచర్ పార్టీలో పాల్గొనడానికి ఓపిక ఉన్న ముఖ్యమంత్రికి రాష్ట్ర శాసన సభకు రాకుండాపోవడానికి ఎందుకు ఓపిక లేకుండా పోయిందని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రజానీకం మిమ్ములను గమనిస్తున్నారు. ఒక ప్రక్క శాంతిభద్రతలు, కరువు, ఒక ప్రక్క కర్‌ఫ్యూలు, ఒక ప్రక్క లాఠీ ఛార్జీలు, ఒక ప్రక్క ఫైరింగులు, ఒక ప్రక్క హరిజనులపైన అత్యాచారాలు జరుగుతున్నాయి. రోజురోజుకు మానభంగాలు, గృహదహనాలు ఎక్కువైపోతూ ఉంటే, లంచగొండితనం పెరిగిపోతూ ఉంటే, అధికారపక్ష సభ్యులు

ప్రభుత్వ జి. ఓలు అమలు జరగడం లేదని చింపి పారవేస్తూ ఉంటే పీరు హైదరాబాదులో కూర్చుని పోర్టుఫోలియోలు మార్చుకుంటు, ఢిల్లీకి వెళ్ళి సంజయగాంధీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఉన్నారు. "who is supreme" అని కాంగ్రెస్ వారికి మొదటినుంచి ఒక జబ్బు ఉంది. అదేమిటంటే "who is top? .I am top" అని ఒకాయన "I am the top most" అని ఒకాయన and everbody, they are becoming topless. అది లేకుండా పోతున్నది మా శంకరం బాధ. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నైతికంగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదని మనవిచేస్తున్నాను ముఖ్యమంత్రిగారు సెక్రటేరియట్ సెక్రటేరియట్ ఏమిటంటే గేటు మార్పించారు. ఇక్కడ ఒక గేటు క్లోజ్ చేసారు. ఇక్కడ, అవుట్ గేట్ ఒక్కటే పెట్టి He has opened a gate here. The king can do no wrong. The king is above the Law. అన్నట్లు సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి గారు వెళ్లడం, రావడం ఒకటే గేటు అన్నట్లుగా పెట్టిన ఘనత ఆయనకే దక్కింది. ఈనాడు 9 రాష్ట్రాల శాసన సభలను రద్దు చేసారు మీరు. ఆ శాసనసభలను ఎందుకు రద్దు చేసారు? అక్కడ శాంతిభద్రతలకు భయంకరమైనదని, అక్కడ గవర్నమెంటు లేదని అనిపిస్తున్నదని, ఆ శాసనసభలను రద్దు చేసారని, ఆ విధంగా చేయుటకు రాష్ట్రపతికి అధికారం వుందని అంటున్నారు. ఈరోజు రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం అనేది లేదు ఈనాడు ప్రజలు కిరోసిన్ లేక, డీజిల్ లేక సిమెంట్ లేక చస్తూ ఉంటే మీరు ఇక్కడ సరదా పడుతున్నారు. ఇక్కడ శాంతి భద్రతలు లేవు మహిళలకు రక్షణ లేదు. రోజుకు ఒక మర్డరు మనం చూస్తున్నాము. ఈ పరిస్థితిలో ఈ Government has lost not only its moral as well as constitutional right to continue in the State. అందుచేత ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఈ చెన్నారెడ్డి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి అవసరమైతే ఈ శాసనసభను రద్దుచేసి అయినా సరే ప్రజలకు విముక్తి కల్పించాలని రాష్ట్రపతిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను Because we have failed to revoke to the people's expectation. We are passing Aati-Goonda Ordinances. దానికి మూంటీ చెన్నారెడ్డి హజార్డ్యుయస్ యాక్టివిటీస్ అని పేరు పెట్టారు. మెయిన్‌టెనెన్సు ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్టు అని ఇంతకు ముందు ఒకటి ఉంది. దానిదారిలో ఈవేళ యాంటి చెన్నారెడ్డి హజార్డ్యుయస్ యాక్టివిటీస్ అని ఒక గూండా యాక్టు తెచ్చారు. అందువల్ల ఇటువంటి ప్రభుత్వ కబంధహస్తాల నుండి ఈ రాష్ట్ర ప్రజలను రక్షించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి. వి శేషారెడ్డి:—అధ్యక్షా, ఫైనాన్సు మినిష్టరుగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు సభదృష్టికితీసుకురావాలనుకొంటున్నాను. ఏ పార్టీలో అయితే నాయకత్వం కీచులాటలో దినదినగండం నూరేళ్ళ ఆయుష్షుగా పార్టీని గందరగోళంగా చేసుకొని ఈనాడు ఎవరు ఏ దుర్గతిలో ఉన్నారో మనకందరికి తెలుసు. 2 1/2 సంవత్సరాల జనతా పరిపాలనలో

దేశానికి సంభవించినవిపత్తు మనకందరికి తెలుసు. వారు చేసిన పాపకర్మల ఫలితంగానే ఈనాడు దేశంలో కిరసనాయిలు కొరత ఉంది చక్కెర కొరత కావి, ఏర్పడినవని మనవి చేస్తున్నాను పీటన్నింటికి మూలకారణం జనతా పరిపాలనలో సంభవించిన దుష్పరిపాలనేనని దేశ ప్రజలందరికి తెలుసు. ముఖ్యంగా మొన్నటి పార్లమెంటు ఎన్నికలలో వెంకయ్యనాయుడు ఒక నినాదం చేసాడు శాసనసభ ఎన్నికలలో 10 వేల ఓట్ల మెజారిటీతో గెలిచినా శాసనసభ సభ్యత్వాన్ని ఘనంగా వదలతాను. నా మీద అభిమానం ఉంటే, నా పార్టీ మీద అభిమానం ఉంటే నా నియోజక వర్గంలో నా పార్టీ అభ్యర్థిని పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించమని వాపోయాడు. ఏ ప్రజలు అయితే శాసనసభకు 10 వేల ఓట మెజారిటీతో గెలిపించారో ఆ ప్రజలే 8 వేల ఓట్ల మెజారిటీతో పార్లమెంటు అభ్యర్థిని ఓడించి ఈ జనతా నాయకులకు బుద్ధి చెప్పారు అని మనవి చేస్తున్నాను

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—పాయింట్ ఆఫ్ ఆర్డరు. నేను ఎలా గెలవగలనో, నన్ను ప్రజలు ఎట్లాగ గెలిపించారో నాకు తెలుసు నెల్లూరు జిల్లాలో మహానాయకులు 10 మంది గాలిలో గెలిస్తే ఆ గాలికి వ్యతిరేకంగా నిలిచి నేను ఎట్లా గెలిచానో జనానికి తెలుసు. నా శక్తి, ఆయన శక్తి ప్రజలకు తెలుసు My point of order is that he is unnecessarily dragging my name in the controversy. He is attributing the statement which I have never mentioned and never made at any time at any meeting or in the House నేను శాసనసభలో సభ్యుడుగా ఉండి నేను చేయనటువంటి స్టేట్ మెంట్సును నాకు ఎట్రిబ్యూట్ చేయడం, అందులో సవాల్ చేసానని అనడం చాలా అసమంజసం. అట్లాగైతే నేనొకటి మనవి చేస్తాను ఆంధ్రప్రదేశ్ కు రెవిన్యూ మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి కావాలి, కాకపోతే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తానని శేషారెడ్డిగారు అన్నారని నేను చెబుతాను.

శ్రీ పి.వి. శేషారెడ్డి :— ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షాలవారికి బుద్ధి చెప్పిన సంగతి అందరికి తెలుసు. ప్రజాభిమానం కోల్పోయి కేవలం కల్పనా గాధలతో ఇక్కడ ఎన్ని కథలు చెప్పినా ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజలు ఇందిరాగాంధి నాయకత్వాన్ని బలపరిచారు. చెన్నారెడ్డిగారి అధ్వర్యంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసారో ప్రజలకు తెలుసు. పోయిన సంవత్సరం 2½ లక్షల గృహ నిర్మాణం చేయడం జరిగింది. అవి ప్రతి నియోజక వర్గంలో, కళ్లకు కనిపిస్తూ ఉంటే ఏమీ అభివృద్ధి జరుగలేదని చెప్పేవారికి ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. ఈ సంవత్సరం 3 లక్షల ఇళ్ల నిర్మాణం చేస్తామని బడ్జెటులో ఈ ప్రభుత్వం వాగ్దానం చేయడం తప్పా? పోయిన సంవత్సరం పేద ప్రజలకు 12 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ ఇస్తామని వాగ్దానం చేయడం తప్పా? పాస్ బుక్, ఇచ్చి శిస్తు రద్దు చేస్తామని చెప్పడం తప్పా? ఇటువంటివి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉంటే ఏమనుకోవాలి. ప్రతిపక్ష నాయకులకు కళ్లు కనిపించడం లేదా? వారు గ్రామాలకు వెళ్లి చూడడం లేదా అనిపిస్తున్నది. గతంలో జనతా పరిపాలనలో జరిగిన కొన్ని పాదృశ్యాలను మనవిచేస్తాను. గతంలో ఢిల్లీలో చోప్రా పిల్లలను హత్య చేయడం

బీహారులోని బెల్చిలో జరిగిన సంఘటన, నారాయణపూరులో జరిగిన సంఘటన. అదేరకంగా బీహారులో హరిజనులమీద జరిగిన అత్యాచారాలు చూసినప్పుడు జనతా పరిపాలనలో ఉన్న రాష్ట్రాలకన్నా ఈ రాష్ట్రంలో జరిగిన సంఘటనలు చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఈ రాష్ట్రంలో ఎన్నో వందల రెట్లు శాంతిభద్రతలు బాగున్నాయని అందరికి తెలుసు. శ్రీ చెన్నారెడ్డిగారు హైదరాబాద్ నగరంలో జరిగిన మత ఘర్షణలు ఏవిధంగా పరిష్కరించారో జనతా పరిపాలనలో ఏవిధంగా పరిష్కరించలేదో పోల్చిచూస్తే వారు ఈ దేశానికి తెచ్చిన అప్రతిష్ట, అశాంతి తెలుస్తుందని మనవిచేస్తున్నాను. మా జిల్లాకు సంబంధించినంత వరకు అనేక కార్యక్రమాలు చేసినా సోమశిల ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎలాట్‌మెంటు కొంచెము చేసారు. దాని సత్వర నిర్మాణానికి ఎక్కువ ఎలాట్‌మెంటు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా కనుపూరు కాలువకు తక్కువ నిధులు కేటాయించారు. ఇంకా ఎక్కువ కేటాయించాలని మనవిచేస్తున్నాను. మా నెల్లూరు టౌనులో ఉన్నటువంటి జరీ ఫ్యాక్టరీ 3 సంవత్సరాలనుంచి పని చేయడం లేదు అది సత్వరంగా పని చేసేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ 1½ సంవత్సరాలనుంచి నిర్మాణంలో ఉంది, పని సరిగా చేయడం లేదు. దాని విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. నిన్న శ్రీ శ్రీనివాసుల్‌రెడ్డిగారు మాట్లాడారు. ఆయన సీనియర్ శాసన సభ్యుడు, ఎంతో ఉదాత్తమైన ఉపన్యాసం ఇస్తాడని, ఆలోచనలు రేకెత్తించే కార్యక్రమాలు సూచిస్తాడని మేము ఆశించాము. కాని ఆ విధంగా సూచించలేదు. కాని మా జిల్లాకు సంబంధించినంతవరకు ఒక మంత్రిగారి మీద అనేక ఆరోపణలు చేసాడు. ఒక మంత్రి బొంబాయిలో 20 లక్షల రూపాయలతో జువలరీ తీసుకున్నాడనే ఆరోపణ చేయడం జరిగింది. ఇటువంటి ఆరోపణలను నిర్దిష్టంగా చేస్తే బాగుండేది. ఫలానా మంత్రి ఈ విధంగా తీసుకున్నాడని చెబితే అటు ప్రజలకు ఇటు శాసనసభకు తెలిసేది. ఒక మంత్రి అని గాలి వార్తగా ఆరోపణ చేయడం భావ్యం కాదు. ఫలానా మంత్రి అని చెబితే సి. బి. ఐ. చేత ఎంక్వయిరీ చేయించడానికి వీలుగా ఉంటుంది. ఫలానా మంత్రి జువలరీ తీసుకున్నాడని చెప్పి శ్రీనివాసుల్‌రెడ్డి రుజువు చేస్తే ఈ శాసనసభ్యత్వానికి నేను రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఆ విధంగా రుజువు చేయలేకపోతే శ్రీనివాసుల్‌రెడ్డి రాజీనామా చేయాలి. కాబట్టి ఆవిధంగా రుజువు చేస్తే బాగుంటుంది. శ్రీనివాసుల్‌రెడ్డి వాకాడలోని ఇంజనీరింగు కాలేజిమీద ఇంకొక ఆరోపణ చేసాడు. ఆ జిల్లాలో ఉండే ప్రజానీకం అంతా ఇంజనీరింగు కోర్సులు చదువుకొనడానికి బెంగుళూరు మొదలైన ప్రాంతాలకు వెళ్లవలసి ఉండేది. ఈనాడు అక్కడకు ఇంజనీరింగు కాలేజి రావడంవల్ల ముఖ్యంగా నెల్లూరు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. ఆ సందర్భంలో ఎన్నో అభూత కల్పనలతో 80 వేల రూపాయలు కాపిటేషను ఫీజు తీసుకుంటున్నారని ఆయన చెప్పడం జరిగింది. సీనియర్ శాసన సభ్యుడు, భాషా పరిణతిగలవాడు ఎన్నెన్నో కల్పనల గాధలు 11-50 a m
అల్లి చెప్పాడు. అబద్ధాలు కట్టుకథగా చెప్పాడు. వాకాడు సంస్థలవంటి పవిత్ర సంస్థలు నభూతో నభవిష్యతి అని ఒకప్పుడు ఆయనే ఆయన నోటితోనే

వాకాడు ఇన్‌స్టిట్యూషన్సు అనేది రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అంత పవిత్రమైన సంస్థలు లేవని సభూతో సభ విఖ్యాతి అన్న శ్రీనివాసులు రెడ్డి అటువంటి సంస్థల గురించి ఇక్కడ విమర్శ చేయడం అనేది ఏ విధంగా న్యాయమో ఎంత అన్యాయమో ఒకసారి ఆలోచించకోమని మనవి చేస్తున్నాను. అంతేకాదు 20 సంవత్సరాలుగా మా జిల్లాలో ఒక చంగిచ్ ఖాన్ వలె ఈ నల్లపరెడ్డివారి కుటుంబము దౌర్జన్యంగా పరిపాలించి కేవలం ఇప్పుడు ఒక ఓర్వలేని తనంతో మచ్చరంతో అసూయతో రాజ్యాలు పోగొట్టుకున్న రాజువలె ఆక్రోశించడం తప్పితే దీనిలో ఏ విధమైన న్యాయము లేదని ప్రజాస్వామ్యం ఇక్కడ మూడు పూవులు ఆరు కాయలుగా జనార్ధనరెడ్డిగారి నాయకత్వంలో జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతోందని మనవి చేసున్నాను. అదే విధంగా తుఫాను నిధుల విషయంలో మా జిల్లాలో ఎంతో సర్వతోముఖాభివృద్ధిగాంచి ఎన్నో పనులు చేయడం జరిగింది గాని నల్లపరెడ్డిగారి కుటుంబము వారు శ్రీనివాసులురెడ్డిగారే తమతనయునే కంట్రాక్టరుగా నియమించి శ్రీనివాసులు రెడ్డి స్వయంగా తమ చేతులతో ఫలానా కంట్రాక్టరుకి చేయవలసింది అని వ్రాసిన జవాబులు ఎన్నో దుష్టాంతంగా ఇక్కడ ఉన్నాయని చెప్పి ఆ విధమైన జాబులు కూడా మేము ఇక్కడ ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామని మనవి చేస్తున్నాను కేవలం సంకుచితంగా ప్రాంతీయంగా ఇటువంటి సీనియర్ సభ్యుడు తను కోటా, వాకాడుకే పరిమితం కావడం మంచిది కాదు. పూర్వం కోట రూరల్ బ్యాంకలో 6 లక్షల రూపాయలు బినామిగా ట్రాన్స్‌ఫర్ చేసి బినామిగా డబ్బు తీసుకొని అది తీసుకుపోయి నల్లపరెడ్డిగారు ఉన్నకోడలు అన్న పిక్చరు తీసి అక్కడ ఉన్న కోట ప్రాంత ప్రజానీకాన్ని అంతా అభాసు పాలు చేసి ఈ నాటికి కూడా డబ్బులు కట్టలేక అల్లో రామచంద్రా అని చెప్పి ఆ కోట ప్రజలు నల్లపరెడ్డివారి కుటుంబం తమకు చేసిన సంగతి మరిచిపోలేకుండా ఉన్నారు. అంతేకాక కోటలో ఉన్న జిల్లా పరిషత్తు హైస్కూలుకిగాని ఇనమడూరు హైస్కూలుకి గాని ధర్మకర్తలు డబ్బులు ఇస్తే ఆ డబ్బు అంతా దాచివేసి నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ఈ రోజుకి కూడా జిల్లా పరిషత్తు ధనంలో జమ చేయలేదు అన్న విషయాన్ని దుష్టాంతంగా రుజువు చేయడానికి సిద్ధముగా ఉన్నాము అంతేకాదు ముక్కు పచ్చలారని ముద్దు బిడ్డలు అన్నారు. అటువంటి ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలను ఈ సంకుచిత రాజకీయాలకు బలిచేసి ఆ వాకాడు సంస్థలను నాశనము చేయాలని అక్కడ ఉండే గిరిజనులు హరిజనులు బడుగువర్గాలకు అక్కడి భాగ్యవంతులకు తగవు పెట్టాలని కుల మత ద్వేషాలు రేకెత్తించి ఈ ముక్కుపచ్చలారని ముద్దు బిడ్డలను రైయిటింగులకు పంపించి ఆ పవిత్ర సంస్థలను నాశనము చేయాలనే ద్వేష భావముతో వారిని అంతా అడ్డముగా పెట్టి దాని ద్వారా రాజకీయాలు నడిపించుకోవాలనే సంకుచిత భావముతో నడుస్తున్నాడు ఒక పార్టీలో ఉండి ఆ పార్టీనే విమర్శించడం తల్లిపాలు త్రాగి ఆ తల్లి రొమ్ము గ్రుద్దినట్లు అది ఎంత న్యాయముగా ఉంటుందో ఆలోచించండి. పూజ్యులు శ్రీ పి. వి. నరసింహారావుగారు హి ఈజ్ ఫస్టు బారన్ చైల్డ్ ఆఫ్ ఇండిసిప్లిన్ అని చెప్పి చెప్పడం

అది పత్రిక ప్రకటన కూడా వచ్చింది. శ్రీ పి. వి. నరసింహారావుగారు శ్రీనివాసులు రెడ్డిని గురించి అట్లా చెప్పడం జరిగింది. ఈ విధంగా డిసిప్లిన్ అనేది లేకుండా అభూత కల్పనలతో సభలో అదే విధముగా మాట్లాడుతూ పోతే మంచిది కాదు. అటువంటి సభ్యుడిమీద చర్య తీసుకోవాలి. వీటి అన్నిటి మీద ఆ రూరల్ బ్యాంకు విషయంగాని జిల్లా పరిషత్తు నిధులు కాజేసిన విషయంగాని వీటి అన్నిటిని ఎంక్వయిరీ చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

श्री शिव लाल (कारवान) .—अध्यक्ष महोदय जी बजेट प्रस्तुत हुआ है उसके सम्बध में सदन के सदस्यों ने अपने अपने विचार रखे है । मै अपने नगर की समस्याओ को आप के द्वारा वित्त मत्री को प्रस्तुत कर रहा हुं और यह विशवास करता हु कि उस पर पूरा रूप से ध्यान दिया जायेगा । हैदराबाद नगर की चर्चाऐं हम असम्बीली मे करते हैं लेकिन वास्तव में इसका सम्बध हमारे देश और दूसरे प्राती से जुडा हुआ है । पानी, लायट शिक्षा ऐसी अनेक समस्याए उन्से जुडी हुही है । इस सम्बध में मै जिन समस्याओं को प्रस्तुत कर रहा हूं उनमें एक पानी की समस्या है । हैदराबाद को एक बडा नगर कहा जातॉ है लेकिन दुर्भाग्य की बात है कि यहा रहने वालों को पानी नही मिलता । हमारे नगर का जो हिस्सा पुराना शहर कहजाता है वहां अब भी बहुत से लोंगों को पानी नही मिलता ! वाटर वर्कस डिपार्टमेंट की जानकारी में यह बात लाने के बावजूद सिकदराबाते और हैदराबाद में पानी के न मिलने के कारण लोग घर बदल कर दूसरी जगह जा रहे है । पाटी गड्डा, कारवान, तारखँडे नगर जाफरगूडा, मलकपेठ और दूध बाहुली आदि स्थानों पर पानी नही मिल रहा है ।

पिछले अवसर पर बिजली के सम्बध में बाते कहीं गई थी । यह भी कहा गया था कि जिन गलियों मे लाईट नहीं है वहां पर डे लाईट स्कीम लागू किजएिगी । लेकिन कुछभी नहीं किया गया । डिपार्टमेंट की दृष्टि में इन बातें को लाने के बावजूद उन पर ध्यान नही दिया जाता । मालूम नहीं उनके काम करने का ढंग किस तरह का है । यह बात बिलकूल साफ हैकि लाईट के जो पोल लगाए जाते है उसके लिए मुनिसिपल कारपोरेशन को स्पेशल बजट दिया जाता है । इस पोल की कीमत पचास रुपये होती है । लेकिन में समझताहूं कि पचास प्रतिशत खम्बों कि लाईट नही जलति । लेकिन कारपोरेशन के बजेट में से तो पचास रुपये एलेकट्रिसिटी बोर्ड को देना पडता है । राजाराम साहब के पास से यह, विभाग निकल जाने के बाद सें हम यह विश्वास कर रहे थे कि वे इन समस्याओं पर ध्यान देंगे । लेकिन इसके विपरीत यह हुआ कि पावर शार्टेज के साथ पावर कट भी होगया । बहुत सी उद्योग भी इसके कारण सफर हो रही हैं में यह पूछना चाहता हूं कि माड्रन लाईटिंग के सेकँड फेज की स्कीम तैयार हुई या नहीं अगर तैयय्यार हुई तो क्या इसपर अमल हो सकेगा या नहीं ! अगर नहीं हो सकता है तो उसके कारण क्या है । मैं समझता हूं कि एलेकट्रिसिटी के काम को बेहतर बनाने के लिए एक साधन बनाया जाए और । जब कभी करेंट फेल

हो जाता है उसपर विशेष ध्यान दिया जाए । इस के लिए बमबई और महाराष्ट्र सिसटम एडाप्ट किया जाँये तो ठीक होगा । वहा पर वाएरलेस सिस्टम द्ववारा टेकनीकल स्टाफ को उतना ही काम दिया जाता है जितना वह करसकते है । उनके काम की रिर्पोट समय समय पर तैय्यार की जाती है । वही सिसटम यहां भी एडाप्ट किया जाए तो मैं सझता हू कि कई प्राब्लम हल हो सकते है । और जो घटनाए होती है उनमे कमी हो सकती है । मैं इस सुझाव को आपके द्वारा परस्तूत कर रहां हूं । साथ मै यह कहूंगा कि हम ने जनता को बहुत से नारे दिए है । विकर सेकशन भ्यकवर्ड सेकशन और सेदूलर्ड कासाट हरिजन और गिरिजन भाईयों की उन्नती के लिए, अर्थिक मामलों में कारोबार के मामलों में उद्योगों के मामलों मे उनकी सहायता की जाएगी और इसके लिए स्पेशल वजेट रखा जाएगा । लेकिन अर्बन देवलपमेंट आथारिटि की ओर से जी प्लान बनाए जाते है या सलम्स को हटाने के लिए जो स्कीम बनाई जाती है वह सब कागज पर ही रहती है । कार्य रुप मे तो कुछ भी नही होता । कितने मकान बनाए गये कहा बनाए आज तक किसी को भी नजर में नही आया । बजेट का अच्छी तरह से उपयोग किया जाराहा है यह नहीं इस पर ध्यान रखना चाहिए । जी नारा हम जनता को देते है जो नया मार्ग हम उनहे बताातते है उसको उसका कार्य रुप में लाना चाहिए, तब ही हम उस नारे को साकार कर सकते है । आज नगर में कई लोगों ने डाकुमेंट के बिना ही जमीनों के पट्टे अपने अपने नाम कर लिये है और जमीनों के मालीक वन बैठे है और खुले वाजार धँधे चलारहे हैं । Municipal Corporation किस प्रकार अपने Good Officer utilise करता है मालूम नहीं Collector office land ceiling काँ काम किस तरह करता है मालूम नही । खुले आम जमीनो का व्यापार चल रहा है । गैर मुतालेका लोग जमीनों के मालिक बन रहे हैं और घँदा चला रहे है । अगर कलेक्टर और मुनिसिपाल कारपोरेशन जिनके अधीन यह जमिनात हैं अपने अपने अधीकार से काम ले और इनकि रोक थाम करें तो HUDCO, HUDA और Housing Board के जो प्रोग्राम्स हैं वह १०० प्रतिशत सफल होंगे और हकदार लोगों को लाभ पहंच सकता है । यह कहा जाता है कि सारे देश की एकानमी वढाने के लिए उद्योगों को बढावा देना चाहिए । लोगों के उद्योग धंदों का बढावा देना चाहिये । लेकिन Industries Department के अधिकारी किस ढंग से काम कर रहे हैं पता नहीं । पिछले सालों से जो इंडस्ट्रीज चल रही थी उन में से पचास प्रतिशत का लाकअप ही चुका है । इसके कारण क्या हैं क्या रा मेटीरियल न मिलने के कारण वे बद्व हैं या Bank transaction इसका कारण हैं । क्यों यह सेट याक हो रहे हैं मालूम नहीं उद्योग विभाग के पास कोई एसा माध्यम हो जो इसकी खोज लगाए । सिटी में आज कल एक Self Employment Scheme चलाई जारही है । इसके अंतर्गत मेट्रिकुलैट और ग्रजेवेट लोगों को रोजगार से लगाया जारहा है । लेकिन जब हम एसे बेरोजुंगार लडकों के लेकर Industries Department कि मंजूरी के साथ वहां जाते हैं तो बेंक की और से पैसा नहीं दिया जाता । कभी कहा जाता है कि पैसा नहीं है कभी कहा जाता है कि उपर से Further orders आने का है । जब एसी कठनाइयों है तो Self Employment Scheme क्यूं रखी गई । इन लडकों का समय

दग्वाद किया जाता है। इस सम्वंध में मैं कहूं गा कि अधिकारी पूर्ण रुप से इस पर ध्यान दे। बजेट मे सेटविन कि योजनाओं के लिए गुजाइश रखी गई है वह वास्तव में ठीक है कि इस से पुराने शहर मे जो स्किल्ड और टैकनीकल बेरोजगार है उनके काम तो मिल सकता है। लेकिन इसमें कुछ कामियाँ है जिसके कारण पूरी तरह से लोगों को लाभ नही मिल रहा है। और जैसे समय गुजरता जारहा है उसकी महत्व कम होता जारहा है। इनटरव्यू कौन लेता है कैसे स्कीम चलाई जारही है यह सब बात प्रोग्राम से अलग होती जारही है। एडवाइजरी कमेटी बुलाने और उसकी सलाह लेनेकी कोशिश नही करते। इस कमेटी की सलाह लेकर किसी प्लान को अंतिम रुप नहीं देते। सेटविन मे भी एक तरह की मानापली चल रही है और सेटविन जिस प्रकार काम करना चाहिये नही कर रबी है।

हैदराबाद के असपतालों के सम्बन्ध मे यहां बहुत सी बातें कही गई नये नये असपतालों को भी बातें कही गई। लेकिन जो असपताल खोले गए है वहां की दशा यह है कि कहीं अपरेशन थेटर है तो सिविल सर्जन नहीं और सिविल सर्जन है तो दवाएं नहीं। जो मरीज है उनके कभी तो तकये गायब और कभी कंबल गायेब। मरीजो को समय पर खाना नही मिलता दवाएं नही मिलती।दवाखाने किस ढंग से काम कर रहे है उस पर हेल्थ मिनिस्टर साहब को ध्यान देना चाहिये। इस में पहले भी उसमानिया जनरल हास्पिटल के सम्बंध में दो चार बातें कही गई थी लेकिन उस मे कोई परीवर्तन नहीं लाया गया। एमरजेनसी वार्ड में जब भी केजुवालिटीज आते है उनपर पहले ध्यान देना चाहिऐ। लेकिन वहां एकस्पर्ट डाक्टर्स का प्रबन्ध नही। अच्छे अवजार भी नही रहते की अच्छा इलाज किया जासके।

**आर. टी. सी. जिस ढंग से काम** कर रही है उसके बारे मे यह कहूंगा कि बसेस पर हुजुम को रहता है। स्कूल को जानेवाले बच्चे और नौकरियों को जाने वाले क्रमचारी सब ही को तकलिफ होती है। ठीक प्रबन्ध नही किया जाता। सेटविन की बसेस चलाई जारही हैं लेकिन इसमें कहां तक कामयाबी हुई मालूम नही। किसी बस का फूटरेस्ट नहीं तो किसी का आइना नहीं। कहीं गाडी फैल हो जाती है तो कही कुछ और होता है। पहले बसेस को समय पर चलजने के लिए Punctuatity Boths कायेम किये गये थे। अब भी वैसी ही थ कायेम किये जाए तो येह तकलिफ दूर होसकती है। बसों की हालत खराब है। सामने तो बोर्ड रहता है लेकिन पिछले हिस्से में खाली डब्बा ही रहता है। बस डिपो से ही बसेस देर से निकलती हैं। जब वहां के लोगों से पूछा जाता हैं तो वह कहते हैं कि अभी आएगी लेकिन वहीं पर गाडी दो घंटे लेट हो जाती है। एसी छोटी छोटी बाते बडी समस्या बन जाती है।

पोलिस डिपार्टमेंट के बारे में काफी चर्चा यहां पर की गई है। मैं ला एंड आर्डर के बारे में बोलना नहीं चाहता। पेट्रोलिंग के लिये जो वाएरलेस कार दी गई हैं वह काफी नही है। पोलिस विभाग मे चार वाएरलेस कार्स है। इन में दो काम कर रही है। दूसरी जो गाडिया है वह भी अच्छी हालत मे नहीं है। हम असेम्बली से निकलते है तो देखते

हैं कि जब तक इन ग डियों को ढकेल न जाए रह चलती नहीं हैं । एसी दश में ल एंड आरडर के समय पोलिस किस तरह समय पर पहुंच सकती है । और किस तरह हालत पर काबू पासकींति है ।

शिक्षा के सम्बन्ध मैं में आपकी दृष्टि में दो चार बाते लाना चाहता हूं । शिक्षा के सम्बन्ध में जिलो के जो एम एल एज है उनका यह विचार है कि हैदराबाद में बडे बडे कालेजेस और महाविद्यालय है । यहां शिक्षा अच्छी मिल सकती है । लेकिन शहर में रहने वालों की बदकिस्मती यह है कि प्रारंभिक शिक्षा के लिये भी बडी कठिनाई का सामना करना पडता है । हमारे यहां जो प्रार्थमिक या दूसरे पाठशालाएं हैं वह पिछले तीस साल से उसी ढंग से चल रही हैं । न वहां फरनीचर है न तो इमारत है । और आबादी दूनी रात चौगनी तरक्की कर रही है । इसके बावजूद हम इसपर ध्यान नही दे रहे है । कहती तो झाड के नीचे ओर कहीं जमीन पर बिठाकर शिक्षा देना पड रहा है । नामपल्ली में दो कालेजेस है एक तो नामपल्ली जूनियर कालेज और दूसरा न्यू जूनयर कालेज । यह एकही प्रिंसपाल के अधीन चल रहे हैं । एक मारनिंग सेशन चलता है और एक इविनिंग सेशन चलता है । स्टाफ की संखया १४० है । जब एक ही प्रिंसिपाल ही के तईत दो कालेजेस चलते है तो समझ में नही आता कि वहां का एडमिनिस्ट्रेशन कैसा होगा । मैं समझता हूं कि अगर वहाँ दो प्रिंसिपाल रखे जाएं तो ठीक होगा । एक और समस्या मिशन स्कूल्स की है । हमारे कानून के अंतर्गत इन स्कूल्स में Scheduled Castes Backward Classes को प्रवेश के प्रायरटी मिलना चाहिये । लेकिन जितने भी मिशन स्कूल्स है वहा पर इस को ध्यान में सिलसिले में नहीं रखा जाता । यहां Scheduled Castes Backward Classes आदि जातियों को प्रवेश नहीं मिलता । इस पर ध्यान देना जरुरी है ।

हिन्दी के सम्बन्ध में मैं यह कहना चाहता हूं कि हम यह चाहने हैं कि हमारे राष्ट्र को सब लोग एक ही तमाम भाशाएं एक हों । हमारी जो राष्ट्र भाषाऊं हैं उनकी उन्नती के लिये त्रीसूत्री फारमोले को अपनाया गया । लेकिन इस फारमीले के बावजूंद आज तक इस पर अमल नहीं हुआ । और न ही हिन्दी को बढावा देने के लिये कोई संस्था स्थापित की गई । हिन्दी के जो बोलने वाले है उसके जो चाहने वाले हैं उनकी उमंगों की पूरा करने के लिये बजेट में कोई प्राविजन नहीं रखा गया । हिन्दी भाषा राष्ट्र भाषा है इसकी बढावा देने के लिय और इसके लिये संस्था कोयेम करने के लिये विशेष बजेट होना चाहिये । हैदराबाद शहर को दक्षिन में बडा महत्व है । इसको हिन्दुस्तान की द्ववार कहा जाता है । जब ऐसा है तो हिन्दी के प्रचार के लिये संस्था के लिये संस्था कोयम करना चाहिये ताकि हैदराबाद से लेकर कन्या कुमारी तक इस का अच्छी तरह प्रचार हो । हिन्दी की बढावा देने के लिये हिन्दी यूनिवर्सिटी स्थापित की जाए तो मैं समझता हूं कि केवल हिन्दी बोलने वाले ही नहीं बल्कि दूसरी भाषायें बोलने वालों को हिन्दी सीखने में सहूलत होगी । अगर ही तो यह एक सुविधा जनक कार्य होगा ।

एक और अहम बात जिसकी और मैं ध्यान दिलाना चाहता हूं वह इंडोमेंट के विषय में हैं। हमारे नगर हैदराबाद में कई मन्दिर और मस्जिदें ऐसी है जिनकी जमनों और जाए-दजदों को बाज अनसोशल एलिमेंट्स खुर्द कर रहे हैं। और अपने को उनका मालिक बनारहे है। और इस तरह उन जाएदादों को नीस्त व नाबूद कर रहे है। मैं मंत्री साहब से प्रार्थना करुंगा कि मसजिदों की जो जाएदादे है उनकी हिफाजत करें और उनकी अच्छा इन्तेजाम करें पब्लिक इसका लाभ उठासके। हाल यह है कि उन जाएजदों के मुतवल्ली जागिरदार बन बैठे है और उनकी जमीनात को पलाट बना कर बेच रहे हैं। उसी तरह मंदिरों महँत और मुतादारी मंदिरों की जाएदादों की नुखसान पहुंचाँरहे हैं। हाल ही में हमारे सामने यह बात आई है कि चन्द्रायन गुंटेटे में खबरस्तान की चार एकर जमीन पर इबराहीम नामी एक आदमी ने बकजा कर लिया है और इस जमीन के प्लाट बनारहे बेच रहा है और बाद मे इनका मालिक कोई जैद बकर बन जाएगा। इसलिए मैं चाहूंगाँ कि वक्फ बोर्ड और इस Endowment Department पर गोर करें। वहां अब भी तामीर चल रही है। वहांलोग इसके खिराफ कारईाश कर रहहे है इसके बावजूद उस पर कोई एक्षन नहीं लिया जाराहा है।

आपने जो समय मुझे दिया उसके लिये धन्यावाद देते हुए अपना भाषा समाप्त करता हूं।

(శ్రీ పి. గోవర్ధనరెడ్డిగారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)    12-20 p.m.

శ్రీ సి హెచ్. శ్యామలరావు:—అధ్యక్షా తమరు ప్రప్రథమంగా అధ్యక్ష స్థానాన్ని అలంకరించడం....

శ్రీ పి గోవర్ధనరెడ్డి:—లేదు, నిన్ననే అయిపోయి ది.

శ్రీ సి హెచ్. శ్యామలరావు:—తమ డ్రెస్ కూడా ఒక కుర్చీ కలర్ కు సరిపోయింది. ఈ రోజున మాకు చాలా ఆనందం కలిగించిన మీకు అభినందన చేయడానికి నేను నిలబడ్డాను.

(సభలో చప్పట్లు)

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—మాకు ఎప్పుడూ నవ్వుతూ వుండే అధ్యక్షులు కావాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా ఈ బడ్జెట్ మీద మాట్లాడాలంటే ఎలా అనిపిస్తుందంటే మేము 4, 5 రోజులు మాట్లాడిన తరువాత వీటన్నింటికీ కలిపి మంత్రిగారు 40 నిమిషాలు సమాధానం చెప్పడం అంటే బ్రాహ్మడు తద్దినం పెట్టినప్పుడో, లేకపోతే ఏదైనా చేసినప్పుడో ఆ ఇంట్లో కూర్చొని కాశిలో, గయలో, వారణాశిలో అని అన్ని ఇంట్లోనే ఉన్నట్లు ఎలా చెప్తాడో అలాగే ఈ సభలో చెప్పిన వాటికన్నింటికి కలిపి మంత్రిగారు ఒకే సమాధానం చెబుతారు.

అందువల్ల మాట్లాడికూడా ఉపయోగం లేదనిపిస్తుంది. అందువల్ల ఈ పద్ధతి మార్చి ఏ రోజు కారోజు సమాధానం చెప్పే పద్ధతి పెడితే బాగుంటుంది. ఇక పోతే గత సంవత్సరం తీవ్రమైన కరువువల్ల మన ఉత్పత్తి కూడా చాలా పడిపోయిందనే విషయం మాత్రం ఒక్క మాటలో చెప్పారు. కాని వాస్తవంగా ఆ ఉత్పత్తిని పెంచడానికి రైతుకు ఏ విధమైన సహాయం చేసారనేది చెప్పకుండా ఏదో జొన్నవంటివి వేయడానికి మేము ప్రయత్నం చేసినాము అని చెప్పారు. అధ్యక్షా తమకు తెలుసు, నల్లగొండ జిల్లాలో 70 వేల బావులు ఉన్నాయి. ఈ 70 వేల బావులకు పూడిక తీసుకొనడానికైనా కనీసం అప్పు క్రిందనైనా సహాయం చేసినట్లయితే వాళ్లు ఎకరమో, అర ఎకరమో చేసుకుంటారు. దాని వల్ల అదనంగా పంట వస్తుంది. తిరిగి ప్రభుత్వానికి డబ్బు వస్తుంది అని చెబితే ఈనాటికి కూడా సహాయం చేయలేదు. సహాయం చేయకపోగా ఈ కేంద్ర ప్రభుత్వ స్కీము క్రింద డి.పి ఎ.పి. క్రింది సెలక్ట్ చేసి ఫలానా, ఫలానా రైతులకు అప్పులిస్తారని చెబితే ఆ అప్పుల పేలిస్టు తీసుకుపోయి రైతులు బ్యాంకులచుట్టూ తిరుగుతున్నారు. భూమి తనఖాబ్యాంకుకు ఆయన వ్రాసినాడు మీరు పేదలకు అప్పులు ఇవ్వడానికి వీలులేదు అని. కమర్షియల్ బ్యాంకు వాళ్లుజనవరి వెళ్ళేదాకా ఇవ్వనన్నారు. ఈ జనవరి వెళ్ళినాకా అప్లికేషన్ పెడదామంటే ఈలోపల సీజన్ అయిపోయింది అసలు ఇప్పటికీ ఒక బావికికూడా అప్పుదొరికినటువంటి రైతులేడు. కరువు అంటే కాంట్రాక్టర్సుకు వచ్చింది, జిల్లాకు తలాకోటో. కోటిన్నరో కేటాయిస్తే ఆ పోసిన చెరువు మీదనే పోసి, ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు తెగనికట్టను తెగినట్టువ్రాసుకొని అసలు చెరువు కట్టమీద గడ్డి చెక్కి మరమ్మత్తు అని వ్రాసుకొని కాంట్రాక్టర్సు జేబులో వేసుకొనడానికి పనికివచ్చిందే తప్ప వాస్తవంగా రైతులకు కాని కూలీలకు గాని పని కలిగింది తక్కువ రైతులు ఎవరయితే కరువుతో ఇబ్బందిపడుతున్నారో వాళ్ళకు ఈనాటికీ కూడా సహాయం అందలేదు. పోనీ సహాయం అందకపోయినా ఈ ఉన్నదైనా సీమన్నా పడుస్తుందా అంటే ఎక్కడో అప్పు తెచ్చుకొని పెట్టిన పంట కూడా కాపాడబడకుండా ఈ కరెంటు ట్రబుల్ వచ్చి ఆ కాస్త ఉన్న బావుల క్రింద సగానికి ఎక్కువ ఎండిపోయింది. ఆ కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు. తెల్లవార్లూ, ప్రొద్దూకులూ కావలి కూర్చునే పరిస్థితి ఏర్పడింది, మరోవైపు డీజల్ దొరకక, డబ్బా చేతబట్టుకొని బంకుల దగ్గర రోజుల తరబడి కావలి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. రైతుల దీనావస్థ చూస్తుంటే అసలు ఈ వ్యవసాయం ఎందుకు చేస్తున్నాము, అందరిలాగే ఏదో దగుల్బాజి పని చేస్తేనే బాగా బ్రతికేటట్లు ఉంది. కష్టం చేయడం తప్పుగా ఉన్నట్లుంది అని రైతాంగము భావిస్తుంది. కష్టం చేయడం నేరమో ఏమో, ఈ కష్టం చేసేవాడు కూడు లేక అవస్థపడవలసి వస్తుంది. ఏదో ఒకటి అల్లాటప్పా పనులుచేసుకొనేవాడు ఈనాడు హాయిగా జీవిస్తున్నాడు. ఏదో పదిమంది నెత్తిన చేయిపెట్టడం మంచిదనే భావం రైతాంగంలో కూడా కలిగే స్థితిఉంది. కాని నిజంగా కష్టంచేసేవానికే

ఆ భావం కలిగిననాడు మనం ఎక్కడ ఉంటామో ఆలోచించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఈ వేళ చాలామంది సంతోషపడుతున్నారు. మాకు ఓట్లు వచ్చినాయి, మేము ఏ తప్పు చేసినా అన్నీ దానిక్రింద మాఫీ అవుతాయి. ఎందుకంటే నిన్నగాక మొన్న మా అమ్మ గెలిచిందీ అని సంతోషంగా చెబుతున్నారు. కాని నేను ఒకటి చెబుతున్నాను, అజ్ఞానం మీద ఆధారపడి మాత్రమే వచ్చినవి. అజ్ఞానం మీద అధారపడే బ్రతుకుతున్నారు. ఈ అజ్ఞానం గనుక విజ్ఞానంగా మారిందో మీ కొంప ఆరిపోతుంది. ఎందుకంటే మంచో చెడో కాని వాళ్ళు విశ్వాసం ఉంచి వేస్తున్నారు. ఆ వేసినదానిని నిలుపుకోలేకపోతే మాత్రం దీనివల్ల వచ్చే పరిణామం చాలా తీవ్రంగా ఉంటుంది. అది ఈరోజు కనిపిస్తుంది. భారత దేశంలో కాస్త విజ్ఞాన శాతం ఎక్కువ ఉన్నటువంటిచోట్ల మీరు విజయము పొందలేదు. ఈరోజు కూడా వచ్చిన ఓట్ల శాతంలో విజ్ఞానవంతుల ఓట్లు మీకు రాలేదు, అజ్ఞానవంతులవి వచ్చాయి. ఈ అజ్ఞానవంతులను కూడా మీరు గుర్తించుకోవాలని మీ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే మనం మభ్యపెడుతున్నాము. జనాన్నిమభ్యపెట్టడం ఎల్లప్పుడూ సాధ్యంకాదు. ఇంతవరకు ఏదో ఇస్తున్నాం అని చెబుతున్నాము, వస్తుందని చెబుతున్నాం. అప్పు ఇస్తామనిచెప్పి లిస్టు ఇస్తే అప్పుతీసుకోవాలని బ్యాంకులచుట్టూతిరిగితే బ్యాంకు అప్పు ఇవ్వదు, ఇదేమిటి అంటే ఎవరో సర్టిఫికేట్ ఇస్తే అప్పు ఇవ్వాలని ఏ శాస్త్రంలో లేదు, అందుచేత నా పద్ధతిలో వచ్చినవారికే ఇస్తానంటాడు ఆయన. అదే విధంగా బర్రెనో, గొర్రెనో ఇస్తామని అంటే ఆశతో తిరుగుతున్నారు, కాని ఆ సంతోషము మాత్రం దక్కడం లేదు. ఈ ఆశ కొన్నాళ్ళుంటుంది. ఒక్కసారి ఆశ పోయిందా ఆ తరువాత మిగిలేదీ ఏమిటో మీరే ఊహించుకోండి. నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఇది ఒక భాగం; ఇకపోతే రెండవది మంచినీళ్ళ సమస్య. ఈరోజు నల్లగొండ జిల్లాలో మంచినీళ్ళ సమస్య ఎంత తీవ్రంగా ఉందో మిగతా జిల్లాలలో కూడా అంత తీవ్రముగా ఉందని అనుకొంటున్నాను, నిన్న కాక మొన్న నమ్మకముతో వేసారు. ఈ మూఢత్వం ఎట్లా పోతుందో. ఈవేళ మంచినీళ్ళ కోసం కుండలు పట్టుకొని ఎట్లా పుంటున్నారో చూడండి. గ్రామాలలో మంచినీటి చేదబావులు ఎండిపోయాయి. ఒకటో, ఆరో బోరింగులు కొన్ని ఊళ్లలో ఉన్నాయి. బావుల విషయం కలెక్టరుగారిని అడగితే చెబుతున్నారు, నిరుటినుంచీ సమితి ఒక్కంటికి 20 చొప్పున మంజూరు చేసామని 20 లో ఎనిమిదో, తొమ్మిదో వేస్తారని. సమితికి ఉన్నవి 70 రెవెన్యూ విలేజెస్ వాటితోపాటు పల్లెలను కలిపితే 160, 170 అవుతాయి. ఈ 170 కి 20 వేస్తే ఎట్లా ? అందులో కూడా 60 ఫీట్లో, 70 ఫీట్లో వేసిన కొన్ని బోరింగులు ఎండిపోయినవి. కొన్ని పూడిపోయినవి. అసలు పూడిపోయినవాటికి తిరిగి శుభ్రం చేయాలని చెప్పి, ఇంకో బోరింగు కావాలని వ్రాసాము. వస్తుంది అన్నారు కాని అది మళ్లీ కరువుకే వస్తుందో, ఆ తరువాత వచ్చే కరువుకే వస్తుందో తెలియదు. మంచినీటి కొరకు జనము చాలా తీవ్రమైన అవస్థపడుతున్నారు. దీనిని మాత్రం ప్రభుత్వం చెవినపెట్టుకొనే పరిస్థితి కనపడడం లేదు. నల్లగొండజిల్లాలో మంచినీటి సమస్య తీవ్ర సమస్యగా

ముందుకువస్తుంది, రోజు అప్లికేషనులు పట్టుకొని కలెక్టరు చుట్టూ ఆర్. డి. ఓ చుట్టూ తిరుగుతున్నారు జనం. అయినా పట్టించుకొనే నాధుడు లేడు. అది నాది కాదు పొమ్మంటే నాది కాదనీ, డబ్బులు లేవు పొమ్మనే జవాబు వస్తుంది మరి మంచినీటికి బడ్జెటును కేటాయించినట్టు ఎక్కడా కనపడదం లేదు, అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంటే ఎవని దయవల్ల మనమంతా ఇక్కడ కూర్చున్నామో వారికే మంట పుట్టినవాడు పరిస్థితి తీవ్రంగా ఉంటుంది వారికి కోపం వస్తే అది నిలవదు అనేది మాత్రం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఇకపోతే లా అండ్ ఆర్డర్ విషయం ఇక చెప్పడానికి వీలులేదు. మొన్ననే మిర్యాలగుడాలో ఒక ఘటన జరిగింది. ఒక వ్యక్తిని దెబ్బలు కొట్టారు. దెబ్బలు కొట్టారని చెప్పడానికి ఇంకొకాయన దరఖాస్తు తీసుకొనిపోతే దరఖాస్తు తీసుకొనిపోయిన ఆయనను కూడా కొట్టి తోలారు ఆ సర్కిల్ ఇనస్పెక్టరు. ఇది జనవరి 23 వ తేదీన జరిగిన సంఘటన. ఇదేమిటని ఎస్. పి. కి, డి. ఐ. జీ. కి చెప్పినాకూడా ఈనాటికికూడా ఆ సర్కిల్ ఇనస్పెక్టరుమీద చర్య తీసుకోలేదు. అదే విధముగా వేంపాడలో మారం పాపిరెడ్డి అనే ఆయన ఇల్లు తగలబెట్టారు. తగలబెట్టారని ఆయన అప్లికేషను పెట్టుకుంటే ఈనాటికి కూడా విచారించిన నాధుడు లేడు. ఇక మొన్ననే ఈ సభ దృష్టికి తీసుకువచ్చాను. రంగారెడ్డి అనేటటువంటి మా కార్యకర్త ఆస్థి కొట్టంతో సహా, మొత్తము 20 వేల రూపాయల ఆస్థి తగులబెట్టినా కూడా పట్టించుకొన్న నాధుడు లేడు. పోలీసుస్టేషనుకు వెళ్ళి కొట్టారని చెప్పుకుందామంటే దెబ్బలు కొడతారు. అసలు ఆస్థి తగలబెడితే పట్టించుకోరు. ఈ పరిస్థితులలో లా అండ్ ఆర్డర్ ఎట్లా వుంటుంది?

శ్రీ బి. రామారావు :—అధ్యక్షా, కోరం లేదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి (క్రోరంబెల్) :— అధ్యక్షా, 80 మంది లేకపోతే

12-30 p.m. కోరం లేనట్టె. మొదలే చెప్పాను, ఈ బడ్జెట్ మీద ఎట్లా ఉంటుంద అంటే-చెప్పుకునేవారు చెప్పుకుంటూ ఉంటారు. వినే అవసరం లేనట్లు ఉన్నది. రోజు రోజుకు సమాధానంచెప్పేపద్ధతి అయినా ఉంటే బాగా ఉంటుంది. లేదా మొత్తం ప్రశ్నలు దినం పెట్టినా బాగా ఉండును. ఇది చాల యిబ్బందిగా తయారైంది.

ఒక్కొక్క బడిలో 50 నుంచి 80 మంది పిల్లలు ఒక్కొక్క పంతులుకు ఉన్నారు. చదువు చెప్పడం కాదు వారు చేసే అల్లరి కూడ ఆపలేరు. పంతుళ్ళ కొరకు గత సంవత్సరం వ్రాస్తే యిప్పటికి దిక్కు లేదు. బడుగువర్గాలు, బలహీనవర్గాలు అని చెపుతున్నాము. హరిజనవాడలకు ఒడి కావాలి పంతుళ్లు కావాలి అంటే పంతుళ్లు యిద్దామంటే పంచాయితి సమితులకు, జిల్లా పరిషత్ లకు టీచర్స్ ఎలాట్ మెంట్ రాలేదు మేము ఏమి చేస్తాము అని చెపుతున్నారు. పోయిన సంవత్సరం విద్యా మంత్రిగారికి, డైరక్టర్ గారికి కలెక్టరుగారికి వ్రాశారు. వ్రాసినది వ్రాసినట్లే ఉందె గాని సమాధానం లేదు. చెప్పుకొనే దిక్కు లేదు. ఎన్నడో పెట్టిన బడులు. నిజామ్ కాలంలో పెట్టినవి. మొదటి

రెండు ప్రణాళికలలో పెట్టినవి. ఇప్పటికి రిపేర్స్ లేవు. వానలు కరుస్తున్నాయి. నిజామ్ కాలంలో రెండు మూడు ఏళ్ళకు రిపేర్ చేస్తూ ఉండేవారు. ఆ చెరువుల పరిస్థితి అట్లాగే వున్నది. చెరువులు కూడ మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి లేదు. నిజామ్ కాలంలో సంవత్సరం విడిచి సంవత్సరం చెరువు రిపేర్ చేస్తూ ఉండేవారు ఇప్పుడు చెయ్యాని చెరువు జోలికి పోరు. చేసినట్లనే చేస్తు ఉండే పద్ధతి. కాంట్రాక్ట్స్ పద్ధతి తీసివేసి వేరే క్రొత్త పద్ధతి ప్రవేశపెడితే బాగా ఉంటుంది. పంతుళ్ళు కూడ నాయకులకు అనుకూలంగా ఉండే పద్ధతి నేర్చుకున్నారు. అనుకూలంగా ఉన్న తరువాత హాజరు లేకున్నా, బడికి పోకున్నా అట్లనే నడుస్తున్న పరిస్థితి గ్రామాలలో చూస్తున్నాం ఇలాంటి స్థితి గ్రామాలలో ఉన్నప్పుడు మనం ఏదో బడ్జెట్ ప్రవేశ పెట్టాము. ఈ బడ్జెట్ గత సంవత్సరం కంటె 100 కోట్లు పెరిగింది పోయిన సంవత్సరం రూ. 1250 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రూ. 1350 కోట్లు పెంచాము. అని లెక్క చూస్తే రూ. 1350 కోట్లలో మూడవ వంతు కూడ సక్రమంగా ఖర్చు కావడం లేదు. రెండు వంతులు మధ్య వర్తులు మాయం చేయడంతో వృథాగా పోతున్నది. వాస్తవానికి జనానికి అందడం లేదు. పేద ప్రజలకు ఉపయోగ పడె బడ్జెట్‌గా లేదు. సంవత్సరానికి వారి ఆదాయంలో రూ. 10 రూపాయలు ఎక్కువ వచ్చే మార్పులు తీసుకువచ్చే పద్ధతులు పెడితే ప్రయోజనంగాని లేకపోతే మనం ఎన్ని లెక్కలు చెప్పినా, ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా దీనివల్ల ఉపయోగం కలగదు అని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

श्री ज्ञान प्रकाशं (दरसी) :—श्रीमान वित्त मंत्री जी ने जो बजेट पेश किया है मैं उससे पूरी सहमती प्रकट करता हू और आपके द्वारा कुछ बातें कहना चाहता हूं। लोगों ने तरह तरह की बातें कह कर चैन्ना रेड्डी साहब की और श्रीमती इन्दीरा गाधी को गिराने की कोशिश की लेकिन दूनिया के इतिहास मे इसकी मिसाल नहीं मिलति कि ११ साल बाद भी उनकी पार्टी को कामयाबी मिली। उनकी यह कामयाबी बेमिसाल है। श्रीमति इन्दीरा गांधी इतनी मजबूत औरत हैं कि इसराईल की गोल्डामायर और इंग्लेंड की मारग्रेट थयाचर और श्रीलकां की श्रीमति बन्दरानायके भी उसका मुकाबेसा नहीं कर सकती। श्रीमति इन्दीरा गांधी उन सब से बहतर है। यह सारी दुनिया को मालूम ही गया। आप को मालुम है कि ६ राज्यों में से कांग्रेस का बिज उखाड दिया गया था तो श्री चेन्ना रेड्डी ही एक व्यक्ति थे जिन्होने प्रजातंत्र पध्दति अपना कर श्रीमति इन्दरा गांधी का साथ दिया। जब सूरज चमकता है तो रोशनी के साथ साथ कहीं कहीं अंधेरा भी होता है।

इस बजट के बारे में कह कहूंगा कि यह एक प्रास्पेकटिव बजेट तो है लेकिन इस में कुछ खामियां भी है जिनका दूर करना जरुरी है। इतने बडे देश में सोशलिजम बो फैलाना कोई आसान काम नहीं यह जादू तो नहीं कि एक दम सब काम होजाए। आहिसता आहिसता ही हम समाजवाद ला सके हैं।

मेरी कास्टिट्युवेंसी दर्सी में समझता हूं कि इसकी गरीबी और कटीनाइयों की मिसाल संसार में नही मिलती। वहां के लोग पानी को तरस रहे हैं। वहा मामूली काशत ही होती है। चावल गेहू जैसे केश क्राप की फसलें नहीं होती। आपने उस बूलाक के लिये १५ लाख रुपेये मंजूर किये हैं। लेकिन इसको किस तरह काम मे लाएंगे मालूम नही। वही हर गांव के लिए कम से कम एक रिंग फराहम किया जाए तो लोगों को पीने का पानी मिल-सकता है। इसके अलावा नागरजूना सागार राइट केनाल से चंद्रावरम के रेजरवाएर को बलंद करके लिफट इरिगेशन के द्ववारा पानी दियाजासकता है। वहां के पानी में फलोरीन कंटेंट होने के कारण लोग कई साल से परेशान हैं। इसके अलावा चन्द्रावरम पोरेपल्ली व्यंकटापूर के पिछडी जातियों को भी पीने का पानी मिलसकेगा। लिफट इरिगेशन के जरिये से इसका इन्तेजाम हो सकता है। मिन्स्टिर साहब करते है के एडाप्टेड विलेजेस की की तमाम सहूलते दी जायेंगी। खाद लोंस देंगे। पाठशालाऐं बनाई जाऐंगे। एक एक मेंम्बर को तीन तीन ग्राम दिये गए थे। दो साह पहले १९७९ में यह गांव एडाप्ट किए गऐ थे। लेकिन हमारे इन ग्रामों मे कुछ भी काम नही होसका। न तो बिजली के पोल्स लगाये गये न तो पाठशालायें बनाई गई। मैं ने जो गांव दिये थे उनको जी. ओ. से निकाल दिया गया। क्यू निकाला गया मालुम नहीं। कोरू चेडू के गाव की हालत यह है कि वहां के कारीगरों को लोने तक नही दिया गया। एक साल होने के बावजूद माराजिनल फंड में से भी एक पैसा नही अया गया। एसा अनन्याय करना अच्छा नही। मैं बडे अदब से मिन्सट्र साहब से कहूंगा कि जो गांव १९७८ में एडाप्ट किये गये थे उनमे में पाठशालाएं दिये जाये। बिजली दी जाए। जो ओ इन गांवों को निकाल देने के के लिये कौन जिम्मे-दार हैं मालूम नहीं मैं मंत्री महोदय से बडे आदब से कहूंगा कि उन्होंने आकर उदघाटन भी किया दावतें भी दी गई लेकिन कुछ भी नही कियागया।

ला उंड आर्डर के सम्बन्ध से में यह कहूंगा कि हामरे राज्य में वैसी खराब हालत नहीं है जैसी कि बिहार मध्य प्रदेश और उत्तर प्रदेश में है। आप देख रहे है कि काबुल आदी में क्या हालत है। फिर भी हमारे यहां की हालत को ठीक करना जरूरी है। हमारे पास के गांव गोडी वाडू में वेनूगोपल स्वाँमी के एक मंदिर में कृष्ण देव राय के जमाने की तीन एतिहासिक मूर्तियां थीं। वह मूर्तियां चोरी हो गई उसमें कई किलों सोना था। लेकिन पोलिस वालों ने एक बोगस चोर को लाया और एक ही पेशी में उसका तसफीया हो गया। कुछ थोडा सा पिघला हूँ सोना लाकर अदारत में पेश करदिया गया और बाकी सोना गायेब कर दिया गया। मैं चाहता हूं कि सी.आई.बी. से इसकी तहकीकात की जाए और मालूम किया जाये कौन चौर हैं और कितना माल चोरी हुआ। Low Income group Housing के लिये जो काम १३.६ लाख रूपये रखे गए है वह काफी नहीं हैं। हरीजन गिरिजन और पिछडी जातियों के मकानात के लिये बजेट बढाना चाहिये और जो कम घोषित किये जाते है उनको अमल मे लाना चाहिए। मकान बनाने के सिलसिले में बी.डी. ओ. जानिब से पहले पचास रुपे के चावल दिये जाते हैं। फ:रउनसे मिट्टी डालने के लिये कहा जाता है। फिर पचास रुपे के चावल दिये जाते है! फिर दो सौ रुपे दिये जाते हैं। इतसनह जो रुपे दिये जाते हैं वह अलग अलग करके दिये जाते हैं।

Civil Rights Protection Committee के तहत पांच Mobile Courts रखे गए हैं। जितनेभी गरीबलोगों के जमीन के मामले होतेहैं उनका तसफिया वहांहोता है। लेनि एफ आई. आर. लाज करने के लिय पोलीस मोबाईल कोर्ट में न जाकर अदालत जाते हैं। जमीनों के जितने भी मामले है वे सब Civil Rights Protection Committee के पास जाना चाहिए की तरफ से मार्जनल मनी मे से हर गांव को १३०० रुपये कुवे खोदने के लिये दिये जाते हैं। लेकिन मेरी कांस्टीटुवैसी में बीस गांव के लिये एक कुवों खोदने के लिये रखम दी गई है। कम से कम दस १२ फीट खोदने के लिये १५०० रु. सबसीडी दी जाती है। लेकिन उसकी आदमी नहीं मिलते। मशीनरी समय पर नही मिलती। इन लोगों को बैंक से ग्यारेंठीं देना चाहयि ताकि वे अपने समय पर काम पूरा कर सके। पैसा देते समय बैंक जमानत चाहती है। जमानपनही देसकते कारण वह परेशान होजाते है। इस लिये मेरा कहना यह है कि बैंक और एद्योग विभाग और किसानों का को आर्डीपेशन अच्छी तरह होनाँ चाहयि। दूसरे यह की किसानों की सहूलत के लिये मोबाईल बेंक्स भी कायम करना चाहिये ताके लोगों को समय पर पैसा मिलसके धनयवाद।

శ్రీ పి శ్రీరామమూర్తి (అమదాలవలస) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు తమ ఉపన్యాసంలోని రెండవ పేజిలో పంపిణీ విధానం గురించి చెప్పారు. దేశమంతటా ధరలు ఎలాగ పెరిగాయో, మన రాష్ట్రంలోనూ అలాగే ధరలు పెరిగాయి అన్నారు, కిరసనాయిలు, డీసెలు, పంచదార వంటి నిత్య అవసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడం, వాటికి తగు పంపిణీ విధానం ఏర్పాటు చేయడం కేంద్ర ప్రభుత్వం తాలూకు బాధ్యత అనే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాలతో బాటు మన రాష్ట్రంలోను ధరలు పెరిగాయి అని సూచించారు. కేంద్రంలో మొన్నటివరకు ఒకస్థిరమైన ప్రభుత్వం లేనందున అస్తవ్యస్త పరిస్థితులు ఉన్నందున ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అనుకుంటే ఇప్పటివరకు తగ్గే పరిస్థితి లేనందున ప్రజలలో నిరాశ కలుగుతున్నది. దేశంలోని పేద ప్రజలు ఇందిరా గాంధీ నాయకత్వంలో ఉంటే తమకు సకల సదుపాయాలు ఉంటాయనే భావంతో అధిక సంఖ్యాకులు తమ వోటు వేసి గెలిపించారు. ఇప్పుడు కేంద్రంలో కూడా మన ప్రభుత్వమే ఉండడం వల్ల ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్‌లో మన ప్రభుత్వం తీసుకోవలసిన చర్య చాలా ఉందని మనవి చేస్తున్నాను. 22183 చవక దుకాణాలు ఈ నాడు రాష్ట్రంలో ఉన్నట్లు ఈ ఉపన్యాసంలో చెప్పారు. గత సారి ప్రశ్నల సమయంలో కూడా ఇదే అంకెను ఇచ్చారు. జిల్లాలలో ఎక్కడ ఎన్ని దుకాణాలు ఉన్నది మంత్రి గారికి కూడా తెలియదు అనుకుంటాను. మేము అడిగితే రెండు వేల జనాభా ఉన్న ప్రతిచోట చవక దుకాణాలు ఏర్పాటు చేసి నిత్య అవసర వస్తువులు సరఫరా చేస్తున్నామని చెప్పారు. రెండు వేల జనాభా ఉన్న గ్రామాలు ఎన్ని ఉన్నాయి, అటువంటి అన్ని గ్రామాలలో సప్లయి చేయగలుగుతున్నారా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఒక కేజి పంచదార కోసమో ఒక లీటరు కిరసనాయిలు కోసమో ఐదు మైళ్లు వెళ్లి తెచ్చుకొమ్మని అంటే ఎవరు వెళ్లగలరు? ఇదంతా రివెన్యూ సిబ్బంది పట్టణాలలోనే అమ్ముకుంటున్నారు తప్ప గ్రామాలలో 12-40 p.m.

చవక దుకాణాలు అనేది బూటకం అని చెప్పవలసి ఉంది. ఆత్మ సాక్షిగా చెప్పాలంటే ఏ ఉద్దేశంతో వాటిని పెట్టారో ఆ ఉద్దేశం నెరవేరడం లేదు. చవక దుకాణాలు గురించి నిన్నటి వరకు కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉంది. అది చేతకాని ప్రభుత్వం, మాకు ఓట్లు వేస్తే సరైన చర్య తీసుకుంటామంటూ నిన్నటి వరకు దొంగ ఏత్తులు వేశాము. ఇప్పుడు కూడా అదే మాట చెప్పాలంటే సాధ్యపడదు. ప్రతి శాసన సభ్యుడు ఆలోచించుకోవలసిన అవసరం వచ్చిందని మనవి చేస్తున్నాను. పంపిణీ విధానం సక్రమంగా ఇంప్లిమెంట్ చేసి ప్రతి గ్రామంలోను చవక దుకాణాలు ఏర్పాటు చేస్తేనే కాని సాధ్యం కాదని మనవిచేస్తు
12-50 p.m. న్నాను. తమ ఉపన్యాసంలోని పదవ పేజీలో ఇరిగేషనుగురించి మంత్రిగారు సెలవిచ్చారు. రానున్న సంవత్సరంలో 136 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించారు. ఇందులో మూడింట రెండువంతులు నాగార్జునసాగర్, శ్రీరామసాగర్, గోదావరి బరాజ్ ప్రాజెక్టులలో మిగిలిపోయిన పనులకు ఖర్చవుతుంది. 1980-81 లో నాగార్జునసాగర్‌కి 45 కోట్ల రూపాయలు, శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు 35 కోట్ల రూపాయలు, గోదావరి బరాజ్‌కి 3 కోట్ల 50 లక్షల రూపాయలు, ఇతర భారీ, మధ్యతరహా సేద్యపు నీటి ప్రాజెక్టులకు 43 కోట్ల 15 లక్షల రూపాయలు వరద నివారణ, మురుగునీటి పారుదల కార్యక్రమాలకి 4 కోట్ల 85 లక్షల రూపాయలు కేటాయించడము జరిగింది. వీటిలో ఎక్కడా శ్రీకాకుళం జిల్లా గురించి కాని వంశధార ప్రాజెక్టు గురించి కాని లేదు. పూర్తిగా మరచిపోయారని నా ఉద్దేశం. 100 కోట్ల ఖర్చుతో ప్రారంభించిన నాగార్జునసాగర్ మన అశ్రద్ధ వల్ల 300 కోట్లు ఖర్చు చేసినప్పటికి పూర్తిచేయలేకపోయాము. 100 కోట్లు ఖర్చు అయే వంశధార ప్రాజెక్టుకు ఈనాటికి 22 కోట్లు ఖర్చు చేసి మిగతా దానికి ప్లానింగు కమిషను అప్రువల్‌కు పంపామని ఒక స్టేటుమెంటు, వేరే అప్రువల్ అవసరము లేదు. రెండు దశలు కలిపి చేయవచ్చునని మరొకమాట చెప్పారు. ఇందుకు ఆరవ ప్రణాళికలో 10 కోట్లు కేటాయిస్తున్నాము అన్నారు. 80 కోట్లు ఖర్చు చేయవలసిన ప్రాజెక్టుకు ఆరవ ప్రణాళికలో 10 కోట్లు పెడితే ఎన్నాళ్ళకు ఈ ప్రాజెక్టును పూర్తిచేయగలుగుతాము? ఇది చాలా గడ్డు సమస్య. విజయనగరం జిల్లా వచ్చినప్పుడు శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లాగా ఉంటుంది, అది ఎన్నో రకాలుగా అభివృద్ధి అవుతుందని సంతోషించాము. మా పరిస్థితి ఎట్లా అయిందంటే--నాన్న పెళ్ళి అవుతున్నదని కుర్రవాడు సంబరపడుతుంటే తర్వాత సవతి తల్లి వచ్చి వీపు వాయించిన పరిస్థితి. ఒక్క పరిశ్రమ లేదు. ఒక్క ప్రాజెక్టులేదు. ఇవేవీ లేకపోగా 1969 లో మాదిరిగా నక్సలైట్లు మరల తమ కార్యక్రమాలు చేపట్టి మా జిల్లా ప్రాముఖ్యత తెచ్చి భారతదేశములో చరిత్ర సృష్టించడానికి ఉపయోగపడుతున్నదే కాని ప్రభుత్వము చేసే కార్యక్రమాలు శూన్యమని మనవి చేస్తున్నాను. వంశధార ప్రాజెక్టు ఈ రకంగా నిర్లక్ష్యము చేయడము చాలా కష్టము కలిగించే పరిస్థితి. మిగతా ప్రాజెక్టులతో పాటు వంశధార ప్రాజెక్టుకు ఎక్కువనిధులు

కేటాయించి సత్వరంగా పూర్తి అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ గురించి ఈ సంవత్సరం 2398 మె.వాట్సుకు ఇంక్రీజు చేసుకోగలుగుతామని చెప్పారు.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

గ్రామీణ విద్యుద్దీకరణ పథకాల క్రింద 1650 గ్రామాలకు 48 వేల పంపు సెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడము లక్ష్యంగా ఈ ఉపన్యాసంలో చెప్పారు. దురదృష్టవశాత్తు వర్షాలు లేక హైడ్రో-ఎలక్ట్రిక్ స్టేషన్లు పనిచేయలేకపోవడము, థర్మల్ స్టేషన్లు కొన్ని పనిచేయకపోవడము వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆర్థికమంత్రిగారు కేంద్రములోని ప్రధానమంత్రిగారికి స్నేహితులు. వారు అధికారములో ఉన్నా లేకపోయినా ఇందిరాగాంధీగారికి చెన్నారెడ్డిగారి నాయకత్వములో ఉన్న మన ప్రభుత్వము అన్నివిధాలుగా సహకారము ఇచ్చింది. ఎందుకు కేంద్రం నుంచి సహాయము పొందలేకపోతున్నాము? మనము రాజకీయంగా దుర్బలులమా? మనకు ఒక్క సెంట్రల్ ప్రాజెక్టు అయినా ఉందేమో చూపించండి. ఏ రకంగా మనము తక్కువ? వెంకటరావుగారు చెప్పినట్లు, ఆంధ్రప్రదేశ్ ఒక ప్రాజెక్టు. వెనుకబడిన రాష్ట్రంగా ఆర్థికంగా ముందుకు రాలేకపోతున్న రాష్ట్రంగా పవర్ ప్రాజెక్టులకు కాని ఇరిగేషన్ ప్రాజెక్టులకు కాని నిధులు ఎందుకు తెచ్చుకోలేకపోతున్నాం? మూడు సంవత్సరాలపాటు జనతా ప్రభుత్వము వచ్చింది కాని మిగతా కాలమంతా కేంద్రములోనూ రాష్ట్రంలోను ఒకేపార్టీ పరిపాలన చేసింది. నిధుల కొరత అనే నినాదమే తప్ప మనలో మనం తన్నుకు చావడం తప్ప కేంద్రం నుంచి వచ్చింది శూన్యమంటే చాలా శోచనీయమైన విషయం. ఇందిరాగాంధీగారు మన రాష్ట్రం నుంచి గెలిచి కేంద్రములో ప్రభుత్వము స్థాపించారు. కొన్ని కార్యక్రమాలయినా మనము నిధులను కేంద్రం నుంచి సాధించకపోతే ఎట్లా? ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ సిస్టం చాలా అన్యాయంగా ఉంది. రైతులపంప్ సెట్స్‌కు 8గంటలు కరెంటుఇస్తున్నాము అన్నారు రెండు గంటలు కూడా కంటిన్యుయస్‌గా ఇవ్వడము లేదు. ఎప్పుడో అర్ధరాత్రి రెండుగంటల నుండి తెల్లవారేప్పుడు ఐదు గంటల వరకు ఇస్తే ఏ రైతు వెళ్ళి ఉపయోగించుకోగలుగుతాడు? పరిశ్రమల గురించి 13వ పేజీలో 5200 కోట్ల రూపాయల పెట్టుబడి గల 200 పారిశ్రామిక విభాగాలకు అనుమతి పత్రాలు లభించాయని చెప్పారు. ఇంతవరకు వచ్చిన లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌లో ఎన్ని కాన్సిల్ అయినాయి, ఎన్ని ప్రారంభించుకోగలిగాము అన్నది చూడాలి. అనుమతి పత్రాలు వస్తేనే సరిపోదు. గతసారి చక్కెర ఫ్యాక్టరీలకు 11-12 లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ వస్తే ఆరు మాత్రమే స్థాపించుకోగలిగాము. లెటర్ ఆఫ్ ఇంటెంట్ రావడమే కష్టము. వచ్చిన తరువాత యుటిలైజు చేసుకోలేనప్పుడు ప్రయోజనము ఏమిటి? అనుమతి పత్రాలు వచ్చాయి కనుక పారిశ్రామిక రంగములో ముందుకు పోతున్నాము అనే స్లోగన్ మంచిది కాదు. మా జిల్లాలో టెక్స్‌టైల్ పరిశ్రమకు ఒకటి, జ్యూట్ పరిశ్రమకు ఒకటి, పేపరుమిల్లుకు ఒకటి లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చారు. చక్కెర ఫ్యాక్టరీకి కూడా కావాలని అడిగితే క్రొత్త లైసెన్సులు ఇచ్చేటప్పుడు అవసరమైతే మీకూ ఇస్తాము అన్నారు.

పేపరు పరిశ్రమకు సంబంధించి ఈరోజున మంత్రిగారు టేబిలుపై పెట్టిన స్టేటుమెంటు చూస్తే 7 లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌లో శ్రీకాకుళం జిల్లా లేదు. దారిలో పోయిందో, పొరపాటున పేరు మారిపోయిందో, ఒకవేళ ప్రక్కన ఉన్న విజయ
1-00 p.m. నగరానికి పోయిందేమో అనుకుంటే విజయనగరం పేరు కూడా కనపడడం లేదు. మనము ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవలసిన అవసరము ఉంది.

గత సంవత్సరం 100 హాస్టళ్లు ప్రారంభం చేస్తామని ఆర్థికమంత్రిగారు చెప్పారు. సంవత్సరం అయిపోయింది. ఈ వాగ్దానాన్ని పూర్తి చేయగలిగారా? దానికి కేటాయించిన డబ్బు ఏమైనది? వీకర్ సెక్షన్స్ ఎడ్యుకేషనుకు అదనపు సౌకర్యాలను కలుగచేస్తామని చెప్పారు. ఎంతవరకు నమ్మదగిన విషయం యిది? 100 హాస్టళ్లకు అలాట్ చేసిన ఎటు డైవర్టు అయినది? ఏ గ్రామాలలో పెట్టినా యిబ్బంది లేదు యిక్కడ చేశామనేది చూపించాలి. కాని చూపించలేదు, అందువల్ల బలహీనవర్గాలవారి హాస్టళ్లు అనుకొన్న ప్రకారం ప్రారంభమును చేయాలని మనవిచేస్తున్నాను. ట్రాన్స్‌పోర్టు. గ్రామానికి బస్ అన్నారు. చాల సంతోషము, మా శ్రీకాకుళం జిల్లాలో జాతీయం చేయలేదు. కొన్ని రూట్లను ప్రైవేటు ఆపరేటర్లకు యిచ్చారు. విలేజి లింక్ రూట్స్ అనే పేరుతో రూ. 150 అలిజుకు యిచ్చారు. కాని ఆ విలేజెస్‌కి వెళ్లరు. అక్కడున్న అర్బన్ ఏరియావరకు మాత్రమే వెళ్లి అక్కడనుంచి వెనుకకు తిరిగి వచ్చేస్తారు. విలేజి లింక్ రూట్స్ అని పేరుమాత్రమే. ఆర్.టి.ఓ.కి రిపోర్టు యిస్తే విచారణ చేయరు కలెక్టరుకు రిపోర్టు యిస్తే అక్నాలెడ్జ్ కూడ చేయరు. వారి నుంచి జవాబు కూడ రాదు. సీతంపేట ఏజన్సీ ప్రాంతం, అక్కడ పాలకొండమీదుగ ఒక బస్ వేశారు. అక్కడ ఆర్.టి.సి. బ్రాంచీలు లేవు. ఆయిల్‌కి పార్వతీపురం, శ్రీకాకుళం పోవాలి. శ్రీకాకుళంవరకు ఎక్స్‌టెన్షన్ యిస్తే ఈ రూటులో పోయి ఆయిల్ వేసుకువస్తామంటే ప్రైవేటు ఆపరేటర్లు ఎఫెక్టు అవుతారు. ఈ టైములో అలా చేయము అని వారి రిక్వెస్టుకి రిజెక్టు చేశారు. బస్ ఆయిల్ కోసము 80 మైళ్లు వెడుతున్నది. ఇలాంటి పరిస్థితులలో ఆర్.టి.సి.కి ఎందుకు నష్టము రాదు? ఆర్.టి.సి. తప్పు అనడం లేదు. ఈ రకమైన పద్ధతిలో రన్ చేయడంవల్ల నష్టము వస్తున్నది. వీటిని రెక్టిఫై చేయాలి. విద్యాశాఖ, అభ్యుదయ పాఠశాలలగురించి చాలమంది చెప్పారు. జిల్లాకు లక్ష రూపాయలు ఇచ్చారు. ప్రతి సమితిలో అభ్యుదయ పాఠశాల పెట్టారు. లక్ష రూపాయలు అంటే పాఠశాలకు 2 వేలు కూడ కేటాయింపు జరగలేదు, అది ఏదో క్రొత్తగా వుంది, యోగాసనాలు అవి నేర్పుతారట అని చాలమంది పిల్లలు వస్తున్నారు. ఈ స్కూళ్లలో చేర్చుకొంటున్నారు పిల్లలను. చాలినంత స్టాఫ్ లేదు అకామొడేషన్ లేదు. అభ్యుదయ పాఠశాలలు ఏ ఆశయముతో పెట్టారో దానిని నెరవేర్చడానికి ప్రభుత్వం ముందంజ వేయాలని మనవిచేస్తున్నాను. స్కూల్ బిల్డింగ్స్ రిపేరుకు మాత్రం గ్రాంటు ఇస్తున్నారు. స్కూల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్‌కి యివ్వకపోయేటప్పటికి రిపేర్సు గ్రాంటు లాప్స్ అయి రిఫండ్ అవుతున్నది. అందువల్ల స్కూల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్‌కోసము గ్రాంట్సు యివ్వాలని మనవిచేస్తున్నాను. హౌసింగ్

ప్రోగ్రాము. గతసారి చెప్పాము. మా శ్రీకాకుళం జిల్లాలో ఈ ప్రోగ్రామ్ క్రింద యిళ్ళు కట్టడం జరుగుతున్నది కాని చిన్న రైతులు చాలమంది ఎఫెక్టు అవుతున్నారు. మొన్న ముఖ్యమంత్రిగారు ఏదో ఒక సందర్భములో చెప్పారు. సన్నకారు రైతులు ఎఫెక్టు అయినపుడు యింకొక చోట లాండ్ అక్వైర్ చేసి యిచ్చే దాన్నిగురించి ఆలోచిస్తామని అన్నారు. ఆ రకమైన డైరెక్షన్ ప్రభుత్వం యివ్వడం మంచిది. ఒక చిన్న రైతును 1 ఎకరం 7 సెంట్లను తీసుకుని బయటకు గెంటివేశారు. ఆయన ఎట్లా జీవిస్తాడు? అటువంటి చిన్న రైతులకు కూడ మరొకచోట భూమి యివ్వాలని కోరుతున్నాను కన్‌స్ట్రక్షన్ ఆఫ్ హౌసెస్‌లో చాల మోసము వుంది. చాలసార్లు పాయింట్ ఔట్ చేశాము. బి.సి. కమిటీ గాని, యస్ సి. కమిటీ గాని, యస్.టి. కమిటీ కాని ఇతర హౌస్ కమిటీలు గాని రాష్ట్రమంతా తిరిగి చూడవలసివుంది. అసలు ఎన్ని ఇళ్ళు కట్టారు? ఎంతమంది ఆక్యుపై చేశారు? వాస్తవముగా యిళ్ళు వున్నాయా లేక కాగితాలపై యిళ్ళు వున్నాయా అనేది పరిశీలన చేయవలసిన అవసరం వుంది. ఈ విషయం జీరోఅవర్‌లో అడుగుతాను అంటే కాల్ అటెన్షన్ నోటీసు యివ్వండి అడ్మిట్ చేస్తాను అన్నారు. రాజాం తాలూకా గురవాం గ్రామములో 1979-80 లో నిర్మాణము పూర్తి అయిన ఇళ్ల ప్రారంభోత్సవానికి మా జిల్లా కలెక్టర్ ఖాన్‌గారు వెళ్లారు. 29 యిళ్ళు. హరిజనులువచ్చి ఇలాంటి సన్నని పెదురు యిచ్చారు. అవి విరిగిపోయి మా మీద పడతాయి అనే భయముగా వుంది, మా చేత పని చేయించుకొని సక్రమముగా బియ్యము, డబ్బు యివ్వలేదు, ఈ రోజు ఓటిసు ఓపెన్ చేసి వెళ్లిన తరువాత మమ్ములను చూసేవారు లేరు" అని చెప్పేటప్పటికి ఇటువంటి సమాధానము చెబుతారా అని కలెక్టరు ఆ యిళ్ళను పీకించేశారు. ఈ పని చేసి 5 మాసాలైనది. తాలూకా ఆఫీసులో కుప్పలు పెట్టారు. మీరు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వుండండి, ఇదే మీకు శిక్ష అనేటట్లు చేశారు. ప్రభుత్వం సదుద్దేశ్యముతో చేస్తున్నది. ఏననుు ఏమి చేసినా జిల్లాలో సామాన్య ప్రజానీకానికి ఏ విధంగా అందుతున్నది పరిశీలన చేస్తున్నారా? ప్రజలు మాకు కూడ ఓట్లు యిచ్చి యిక్కడకు పంపించారు. మేము చెప్పినది నమ్మకము లేకపోతే జిల్లాలకు మంత్రులు ఎంక్వయిరికి వచ్చి విచారణ చేయాలని పట్టించుకోకపోతే ఏ యంత్రాంగము పనికివస్తుంది? కరప్షన్, కరప్షన్ అని ప్రతిపక్షాలు గోల పెడుతున్నాయి. మన పేరు మీద అంతా అధికారులు చేస్తూవున్నా మన పరువు ప్రతిష్టలు దెబ్బ తింటున్నాయి. ఈ ఆరోపణ ఎవరు చేశారు, నిరూపణ చేయండి అని విచారణకు పోయి అడిగితే ఎవరు దొంగ అనేది తేలుతుంది, కాని ఆ పని మనము చేయలేకపోతున్నాము. ప్రతిపక్ష సభ్యులు వెంకయ్యనాయుడుగారు, శోభనాద్రీశ్వరరావుగారు మాట్లాడుతూ కరప్షన్, మంత్రులు గురించి చెప్పారు. కరప్షన్ ఎక్కడ వున్నది పరిశీలన చేసి రెక్టిఫై చేయకపోతే తప్పు అంతా మనదే అని ఒప్పుకోవలసిన బాధ్యత మనపైన వుంటుంది. ఈ అపవాదును పోగొట్టవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వుందని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. ఆదెయ్య (పాయకరావుపేట) :— 25 వ తేదీన ప్రారంభించిన నా ఉపన్యాసమును ఆరోజున ఆపివేయడము జరిగింది. మరల ఈ రోజున మాట్లాడడానికి మీరు అనుమతి యిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెల్పుతున్నాను. మిత్రులు శ్రీ రామమూర్తిగారు చెప్పిన ఒక విషయము ప్రస్తావించి తరువాత నా ఉపన్యాసము కొనసాగిస్తాను. జిల్లా కలెక్టరు దానంగారు హరిజనుల యిళ్లు పీకివేశారు. సరిగా చర్య తీసుకొనటము లేదు అని అన్నారు. అసలు హరిజనులకు ఇచ్చిన ఇళ్ళు ఏ విధంగా వున్నాయి? దానికి ఎంత కేటాయించాము, అది సరిపోతున్నదా లేదా అనేది చూడాలి. 2, 3 లక్షలు కేటాయించి 24 గంటలలో కట్టాలని ఆదేశము యిస్తే ఏ పరిస్థితులలో అధికారులు యిళ్లు కడతారు అనేది మంత్రిగారు అర్థము చేసుకోవాలి. యస్. సి. లెజిస్లేటర్ల కమిటీ రాష్ట్రమంతా పర్యటన చేయడము జరిగినది.

1-10 p.m. ఈ రాష్ట్రంలో కట్టిన 3 లక్షల ఇండ్లు నివాస యోగ్యంగా లేవు. హరిజన గిరిజన బలహీన వర్గాలవారి అభివృద్ధి కోసం పాటుపడతాం అని ఎన్నికలలో వాగ్దానం చేశాము కాబట్టి ఏదో కార్యక్రమం చేపట్టాలి కనుక ఏదో ఇళ్ళు కట్టిస్తే సరిపోతుందనుకొన్నారు. అలాంటి ఉద్దేశంతో వారిని శాశ్వతంగా పూరి గుడిసెలలో వుంచటం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఒక్క ఇంటిలో కూడ హరిజనులు వుండటం లేదు. ఈ 33 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో నిజంగా హరిజన, గిరిజన వెనుకబడిన ప్రజానీకానికి జరిగిన మేలు ఏమిటి అని అడుగుతున్నాను. ఇది ఒక పార్టీకి సంబంధించిన సమస్య కాదు. ఏ పార్టీ అధికారంలో వున్నా పేదవారికి చేసిన వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. గతంలో చేసిన వాగ్దానాలను దృష్టిలో పెట్టుకోకుండా ఆర్థిక మంత్రి గారు ఈ బడ్జెటును ప్రవేశపెట్టారు. వారు తమ ఉపన్యాసంలో మా ప్రభుత్వ నిర్మాణ కారకులు అయిన హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల, బలహీన వర్గాల అభివృద్ధి కోసం, ఈ రాష్ట్రంలో సమగ్రమైన అభివృద్ధి సాధించటానికి అందుకు అనుకూలమైన బడ్జెటును ప్రవేశపెడుతున్నామని వారు చెప్పారు. అందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కాని ఈ బడ్జెటులో వారికి కేటాయించిన మొత్తం 11 కోట్ల రూపాయలు. మొత్తం 24 జిల్లాలకు 11 కోట్ల రూపాయలు కేటాయించారు. మన రాష్ట్ర జనాభాలో 14 పర్సెంటు హరిజనులు, 5 పర్సెంటు గిరిజనులు, బలహీన వర్గాలవారు వుంటే వారి అభివృద్ధి కోసం కేటాయించింది ; 11 కోట్లు అంటే వారిని నిర్లక్ష్యం చేయటం కాదా అని అడుగుతున్నాను. విశాఖపట్టణం జిల్లాలో ఇండ్ల స్థలాల గురించి అడిగితే కలెక్టరు, తహసీల్దారు డబ్బు లేదని అంటున్నారు. నేను; కలెక్టర్ల మీద చార్జి పెట్టటం కాదు కాని ఆంధ్రప్రదేశ్ లోని కలెక్టర్లు ప్రభుత్వానికి అనుకూలంగా చేస్తున్నారా లేదా అనేది దర్యాప్తు చేయించాలని కోరుతున్నాను. ప్రజా ప్రతినిధులంటే వారికి గౌరవం లేదు. తహసీల్దార్లు లెక్కచేయటం లేదు. బి.డి.ఓ. లు లెక్కచేయటం లేదు. ఆఖరుకు పంచాయితి బోర్డు ప్రెసిడెంటును కూడా లెక్కచేయటం లేదు. ఇది సీరియస్ గా ఆలోచించాలని కోరుతున్నాను. మన ఆలోచనలో మార్పు రావాలి.

మనం చేసిన వాగ్దానాలను అమలు చేసే రీతిలో వుండాలి. మన రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది చేనేత పారిశ్రామికులు వున్నారు. అలాగే గీత పారిశ్రామికులు మత్స్య పారిశ్రామికులు వున్నారు. వారి గురించి ఈ ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ? గిరిజనుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. అనాదిగా వారు అడవులలో ఆకులు, దుంపలు తింటూ గడుపుతున్నారు. వారు శాశ్వతంగా అలాగే వుండాలని మన ఉద్దేశ్యమా ? గిరిజన కార్పొరేషన్ పెట్టారు. దానికి 80 లక్షలు నష్టం వచ్చింది. ఏమి చర్య తీసికొన్నారు ? గిరిజనులు పండించినవి మార్కెటుకు పంపించే అవకాశం లేనప్పుడు ఈ కార్పొరేషన్ ఎందుకని అడుగుతున్నాను. పేపర్లలో, రేడియోలో, హరిజనుల, గిరిజనుల సంక్షేమం గురించిన వార్తలే. విశాఖపట్టణం, ప్రకాశం జిల్లాలలో, అటు సర్కారు జిల్లాలలో, ఇటు తెలంగాణా జిల్లాలలో ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు ? అన్నిటిని సమభావంతో చూడాలి. కాని ఒక జిల్లాకు ఎక్కువ, మరో జిల్లాకు తక్కువ కేటాయిస్తూ డిస్పారిటి చూపితే ఈ ప్రజలు సహించరని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ, కాకినాడ నాగార్జున ఫెర్టిలైజర్స్. కె. డి. పేటలోని ఎల్యూమినియము ఫ్యాక్టరీలలో స్థానికులకే ఉద్యోగం ఇవ్వాలి కాని బర్మా నుండి బెంగాల్ నుండో, కటక్ నుండో వచ్చినవారికి ఇవ్వకూడదు. ఓల్డు ఏజ్ పెన్షన్ పెట్టారు. కాని అవి ఒక్కరికి కూడా ఇవ్వటం లేదు. ఓట్లు ముసలివారు కూడా వేస్తున్నారు. వారి దామాషాలో వారికి బడ్జెటులో కేటాయింపు జరగలేదు. మా ప్రాంతంలోని నక్కపల్లి తాలూకా సమితి అయింది. ఆ సమితిలో 11 లక్షల రూపాయల పనులు చేయాలని ఆర్డరు ఇచ్చారు. రోడ్లు పోశారు, ముఖ్యమంత్రిగారు కూడా వచ్చి చూశారు. కంట్రాక్టర్లకు 2 లక్షల రూపాయలు ఇచ్చి సర్దుకోమంటున్నారు. ఆఫీసుకు వెడితే బి.డి.ఓ. దొరకడు, కంట్రాక్టర్లు తిరగలేక అవస్థ పడుతున్నారు. ఆకాశంలో ఎగరాలని, అమృతం తాగాలని ఎవరూ కోరటం లేదు. ఎంతవరకు చేయగలరో అంతవరకే వాగ్దానాలు చేయండి. రూపాయి ఇస్తామని చెప్పి ఒక్క పైసా చేతిలో పెట్టటం న్యాయం కాదు. మా ప్రాంతంలో తాండవ ప్రాజెక్టు వుంది. రాజకీయ కారణాలు ఏమైనా ఆయకట్టుదార్లకు నీరు సప్లయి కావటం లేదు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మంత్రులను పట్టుకొని నీరు తెచ్చుకొంటున్నాము. అలాగాక పర్మెనెంట్ సిద్ధాంతంగా పెట్టుకొని కనీసం 250 క్యూసెక్కుల నీరు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతి గ్రామానికి బస్ అన్నారు. నా ఏరియాలో 8, 9 గ్రామాలలో రూట్సు శాంక్షన్ అయ్యాయి. కాని యింకా బస్సులు రాలేదు. ఎందుకు ఈ మోసం ఎందుకు ఈ దగా అని అడుగుతున్నాను. బస్ వేయండని మిమ్మల్ని ఎవరడిగారు ? ఇందిరాగాంధి వున్నంత కాలం ఓట్లు వేస్తారు. నన్ను మిమ్మల్ని చూసి ప్రజలు ఓట్లు వేయటం లేదు. ఇందిరాగాంధీని చూసి వేస్తున్నారు, ఆమె వున్నంత కాలం వేస్తారు. ఆమె పేరు చెప్పి మోసం చేయకూడదు. ఒక ప్రక్క హరిజనుల గురించి మాట్లాడుతున్నారు. కాని ఆ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వటంలేదు. ప్యాకెట్ మనీ ఇవ్వటం లేదు. అది పరిశీలించాలి. తాలూకా ఎసైన్‌మెంట్ కమిటీలు వేశారు. తాలూకాలోని సర్‌ప్లస్ భూములు కాని,

బంజరు భూములు కాని, ప్రభుత్వం ఇవ్వదలచుకొన్న భూములు కాని ఈ కమిటి
-20 p.m. పర్యవేక్షణ చేసి లాటరీ ద్వారా ఇవ్వమని కమిటీలు వేశారు. It is not yet implemented in the taluk areas. Why it is not implemented? ఎవరైనా అడిగారా? రెవిన్యూ మినిస్టగారుగాని ముఖ్యమంత్రిగారుగాని సంబంధిత మినిస్టరుగారుగాని పట్టించుకున్నారా యీవిషయాన్ని, అదిమంచిది కాదు. చాలా ముఖ్యమైన విషయం శ్రీరామమూర్తి గారు చెప్పారు. ప్రతిగ్రామంలో ఫేర్ ప్రైస్ షాప్స్ పెట్టారు. వాటిలో బియ్యంలేవు. పంచదార లేదు, ఉప్పులేదు, చింతపండు లేదు, కరివేపాకు లేదు. లారీలకు లారీలు పంచదార వస్తుంది పంచుతాము అని కబుర్లు చెబుతున్నారు. రూ. 2-85 చొప్పున యిచ్చివేస్తామని పదవుల్లో వుండడానికి చెబితే సరిపోదు. ప్రజలు క్షమించరు. ఇంతకు ముందు ప్రభుత్వాలు అయిపోయాయి. నియంతలు అయిపోయారు. ప్రజలకు చేయగలిగిందే చేస్తామని చెప్పాలి అసలు బజార్లో పంచదార దొరుకుతున్నదా? అధ్యక్షా, తమరు కాఫీ త్రాగుతారో టీ త్రాగుతారో తెలియదు, మేము కాఫీ త్రాగేవారము, మాకు చాల యిబ్బందిగా వుంది. అందుకని మంత్రిగారు కేబినెటులో నిర్ణయం చేసి మార్కెటులోనికి వెంటనే పంచదారను రిలీజ్ చేస్తే తప్ప గ్రామాల్లో అప్ రోర్ స్తుంది. ఏమి ఎం. ఎల్. ఎ. వయ్యా ఇందిరాగాంధిగారి నాయకత్వం కావాలని మీకు ఓట్లు వేసి గెలపిస్తే కేవలం పంచదార యిప్పించని మీ ప్రభుత్వం ఏమిటయ్యా అంటే సమాధానం చెప్పాలో, ఏడ్వాలో, చావాలో అర్థం కావడం లేదు. కమిటీ విధానం? ఇంత ఘోరం ఎప్పుడూ లేదు. నెల్లూరు పంచదార కే. జి. పది రూపాయలు. ఇంకొక విషయం హైదరాబాదు సిటీలో గాని విజయవాడ సిటీలో గాని విశాఖపట్నం సిటీలో గాని ఎంప్లాయిస్ క్వార్టర్సు లేక బాధపడుతున్నారు. టైము ప్రకారం డ్యూటీలోకి రావాలి వారికి కావలసిన క్వార్టర్సు కట్టించాలి. ప్రభుత్వమే కట్టి లోను బేసిస్ మీద ఇచ్చేదానికి పథకం రూపొందించాలి. క్వార్టర్సు లేక సమయానికి వుద్యోగానికి రాకపోతే మెమోలు యిస్యూ చేయడం సస్పెండ్ చేయడం జరుగుతున్నది. అందుకని స్టేటుఎంప్లాయిస్ కు క్వార్టర్సు నిర్మించాలని కోరుతున్నాను.

ఇక చెరుకు పండించే రైతుకు 90 రూపాయలు రేటు యిస్తున్నారు. పంచదార పది రూపాయల వరకు పోయింది. అందుకని చెరుకు పండించే రైతుకు క్వింటాలుకు రూ. 150 రూపాయలు వుంటే తప్ప న్యాయం కాదని మనవిచేస్తున్నాను. చాలా విషయాలు చెప్పడం జరిగింది. ఉద్యోగస్తుల విషయం ఆలోచన చేయండి. మన ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు వాగ్దానాలు చేసిన మేరకు సరైన పద్ధతిలో చేసి తీరితేనే ప్రజలు క్షమిస్తారు, లేకపోతే క్షమించరని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు చాల గంభీరమైన మాటలతో అతివాద పదజాలముతో బడ్జెటును ప్రవేశపెట్టారు. కాని యీ అతి వాద పదజాలము చాలా కాలమునుండి వస్తున్నదే. ఇప్పుడు కూడా ఇందులో చేర్చారు. 20 సూత్రాల ఆర్థిక పథకాని కనుగుణంగా యీ బడ్జెటు రూపొం

దించబడిందని స్పష్టం చేశారు. ఎప్పుడు చూచినా 20 సూత్రాల గురించి చల్లిస్తున్నారు. కాని వాటిలో ప్రధానమైనది భూసంస్కరణ. భూసంస్కరణల క్రింద పంచింది యీనాడు రెండు లక్షలు మాత్రమే. కాని వచ్చేది యింకా పది లక్షల ఎకరాల భూమి వుంది. పది లక్షలలో సుమారు 7 లక్షలకు సంబంధించి కోర్టులో కేసులు వున్నవి. అది ఎంతవరకు వస్తుందో రాదో. భూసంస్కరణల చట్టాన్ని బుట్టదాఖలు చేసినట్లు అర్థం అవుతున్నది. గత సమావేశములో రెవిన్యూ మినిష్టరుగారు చెప్పారు-చట్టములో లోపాలున్నందున కోర్టులో కేసులున్నవి, ఆ లోపాలను తొలగించడానికి సమగ్రమైనటువంటి విప్లవాత్మకమైనటువంటి సవరణను వచ్చే సమావేశములో తీసుకువచ్చి భూసంస్కరణల చట్టాన్ని అమలు జరుపుతామన్నారు. యిప్పుడు సమావేశం జరుగుతున్నది, ఆ సవరణల గురించి ప్రస్తావన లేదు. భూసంస్కరణల ప్రస్తావన నామమాత్రంగా మిగిలిపోయింది. ఆ చట్టం కాగితాలమీదనే వుందని స్పష్టంగా అర్థం అవుతున్నది, భూసంస్కరణల చట్టం అమలు జరగకపోవడానికి కారణం ఏమిటి, సవరణలు ఈ సమావేశములో తీసుకురాకపోవడానికి కారణం ఏమిటి అనేది ఆలోచించాలి. ఈనాడు భూస్వామ్య శక్తుల ప్రభావం కాంగ్రెస్ (ఐ) లో ఎక్కువగా వుంది. ఎవరయితే కోర్టులకు వెళ్ళి భూసంస్కరణలకు వ్యతిరేకంగా స్టేలు తెచ్చారో వారంతరు-పెద్దభూస్వాములు-కాంగ్రెసు (ఐ) పేరుతో ఇందిరాగాంధీ పేరుతో కాంగ్రెస్‌లో చలామణి అవుతున్నారు. ఇట్లా చలామణి అయ్యేవారిని కాపాడుకోవాలి, కాబట్టి భూసంస్కరణల చట్టానికి సవరణ తీసుకురాకూడదు. వారికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహాయం చేయాలనే వుద్దేశముతో యీ ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను. 20 సూత్రాల కార్యక్రమం అంటున్నారు; ఆ కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా మీరు అమలు జరిపితే మీ వెంట ఎంత మంది వుంటారో తెలుస్తుంది. పెద్దవారు ఎవరు కూడ వుండరు. పేద రైతులు బలహీనవర్గాలవారు వుంటారు, 20 సూత్రాల నినాదం బాగానే వుంది, గ్రామసీమలలోకి వెళ్ళిచూస్తే తెలుస్తుంది, ఎమర్జన్సీ ప్రకటించిన తరువాత 20సూత్రాల కార్యక్రమం ప్రకటించిన తరువాత ఎవరయితే మీరు ఇందిరా గాంధిని సపోర్టుచేస్తున్నారు, 20 సూత్రాల కార్యక్రమాన్ని సపోర్టు చేస్తున్నారని మా కమ్యూనిస్టు పార్టీపయిన దాడిచేశారో ఆ అభివృద్ధి నిరోధక శక్తులే యీనాడు గ్రామాల్లో కాంగ్రెస్(ఐ)వెనుకాల వున్నవని మనవిచేస్తున్నాను. అందుకని ఆనాడే చెప్పాను భూసంస్కరణల చట్టములో ఎన్నో లోపాలున్నవని, భూస్వాములు ఎన్నో భూములను అన్యాక్రాంతం చేశారు. కొడుకుల పేరిట, బిడ్డల పేరిట వేరే గ్రామాల్లో వున్నవారి పేరిట బినామీ ట్రాన్స్‌ఫర్సు చేసుకున్నారు. ఆఖరుకు కుక్కల పేరుతో, భార్యలు లేకున్నా భార్యల పేరుతో, కొడుకులు పుట్టకున్నా కొడుకుల పేరుతో అన్యాక్రాంతంచేసిన వుదంతాలు మీ దృష్టికి తెస్తాను, అన్నారం భూస్వామి యిక్కడికి 20, 30 కిలో మీటర్ల దూరములో వున్నాడు. జరిగింది ఏమిటి ? 500 ఎకరాల భూమి ఎవరెవరి పేరనో వ్రాశాడు. ఎక్కడ చూచినా ఆసాముల పేర్లు లేవు. 50 (బి) క్రింద 500 ఎకరాల పట్టా చేసు

కున్నాడు. కలక్టరుగారికి మినిస్టరుగారికి వ్రాస్తే యిప్పటికి ఏమీ సమాధానంగాని చర్య గాని లేదు. వేర్లు ఎక్కడ వున్నవో తెలుసుకునే పరిస్థితి లేదు. ఈనాడు అన్నారం జమీందార్లు శాంతి ధర్మారెడ్డి, శాంతి దామోదర రెడ్డి కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. వారు లక్ష్మీపురంలో వేయి ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేసుకున్నారు. అడిగేవారు లేరు. ఆ భూమి ప్రభుత్వానికి వస్తుందనే ఆశ. ఈనాడు అన్యాక్రాంతం చేసేవారిని పట్టుకునేవారు లేరు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు:- శల్ రెడ్డిగారు, రేపు మీరు మళ్ళీ మాట్లాడండి.

## ANNOUNCEMENTS

1. re: Joining the Congress (I) Party by Sri A.Vasudeva Rao, MLA.

Mr. Deputy Speaker:— I am to announce to the House that I have received a letter from Sri A. Vasudeva Rao M.L.A., informing that he has joined Congress(I) Legislature Party.

I have also received a letter from the Leader of the Congress (I) Legislature Party informing that Sri A. Vasudeva Rao has been admitted into Congress(I) Legislature Party,

2. re: Sri K.V. Keshavulu, MLA -Joining Congress (U) Party from Congress (I)

Mr. Deputy Speaker:—I am to announce to the House that I have received a letter from Shri K,V.Keshavulu, M,L.A., informing that he has resigned from Congress(I) Party and joined in Congress(U) Party.

1-33 p.m. Now the House stands adjourned to meet again to-morrow at 10-00 A.M.

(The House then adjourned to meet again at 10-00 A.M. on Thursday the 28th February, 1980)